అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 11-4-2024

సంపుటి : 10 సంచిక : 101 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

ఓటును మించిన ఆయుధం లేదు

ఒక వ్యక్తికి ఒక చోటే ఓటు ఉండాలి



- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- ఉత్సాహంగా సాగిన 2కె రన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటును మించిన ఆయుధం లేదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఉపయోగించు కోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల ...13లో


చార్ సౌ పార్ కలే

ఎలక్టోరల్ బాండ్లతో ప్రజల్లో ఇప్పటికే మోడీకి నెగెటివ్ మార్క్

- దేశంలో నిరుద్యోగం.. ఆకలి సూచీ..పోషకాహార లోపం
- పలు సూచీల్లో భారత్ వెనకంజే
- బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తప్పదు : విశ్లేషకులు, నిపుణుల అంచనా

అవినీతి విషయంలో తనకు ఇంకా తగినంత క్రెడిట్ ఉన్నదనీ, ప్రజల మనోగతాన్ని మార్చగలననుకుంటున్న మోడీ.. తమ(ఆయన, బీజేపీ) గురించి ఎక్కువగా ఊహించు కుంటున్నారనీ, ఎన్నికల బాండ్ల వంటి అనేక అంశాలు రాబోయే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు, విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. 'చార్ సౌ పార్' నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్న మోడీ అతి విశ్వాసానికి తోడు.. ఆయనకు భజన చేసే ప్రధాన స్రవంతి మీడియా, సోషల్ మీడియాలు ప్రజల్లో అబద్ధపు వార్తలతో ఒక ఊహాజనిత ప్రపంచాన్ని సృష్టిస్తున్నాయని అంటున్నారు.


న్యూఢిల్లీ : తాను ఏది చేసినా దేశ ప్రజలు విశ్వసిస్తారనే భ్రమలో ప్రధాని మోడీ ఉన్నారనీ, అయితే.. దేశ ప్రజల ఆలోచన మాత్రం భిన్నంగా ఉన్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మోడీపై దేశ ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారనీ, ఈ సారి వారు మార్పును కోరుకుంటున్నారని చెప్తున్నారు. ఇప్పటికే దేశంలో ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ) పథకం కేంద్రంలోని అధికార బీజేపీకి ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ సమాచార బహిర్గతం మోడీ సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని నిపుణులు అంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం అని కొందరు రాజకీయ నాయకులు ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని అభివర్ణిస్తున్న విషయం విదితమే. బాండ్ల ద్వారా కాషాయపార్టీకి వివిధ సంస్థలు, కంపెనీల (ఇందులో చాలా వరకు కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటున్నవి కూడా ఉన్నాయి) ద్వారా రూ.6 వేల కోట్లకు పైగా సమకూరాయి. ఇది దేశంలోని ఏ ఇతర రాజకీయ పార్టీకి సమకూరిన దాని కంటే అధికం కావటం గమనార్హం. ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని తీసుకొచ్చిన మోడీ సర్కారు.. దానిలో గోప్యతను పాటించింది. అయితే, పలు సంస్థలు, కంపెనీలను దర్యాప్తు సంస్థల ద్వారా బెదిరించి, నిధులను పొందే ఉద్దేశంతోనే మోడీ సర్కారు అలా చేసి ఉండొచ్చని కొందరు విశ్లేషకులు అంటున్నారు. అయితే, సర్వోన్నత న్యాయస్థానం రంగప్రవేశంతో మోడీ సర్కారు ప్రయత్నాలు ఫలించలేదనీ, చివరకు ఆ పార్టీ అసలు బాగోతం ఎస్బీఐ సమాచార వెల్లడితో బయటపడిందని చెప్తున్నారు.



400కు పైగా సీట్లను గెలవాలనుకుంటున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు అది సాధ్యమయ్యే పనే కాదని సాక్షాత్తూ ఆ పార్టీకి అనుకూలంగా వార్తలను ప్రసారం చేసే మీడియా సంస్థలూ చెప్తున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. అయితే, రాబోయే రోజుల్లో బాండ్స్ స్కీమ్‌కి సంబంధించి మరిన్ని కఠిన విషయాలు బహిర్గతమవుతాయని అంచనా వేస్తున్నారు.

వారంట్ లేకుండా విదేశీ నిధులను స్వీకరించినందుకు ప్రభుత్వం కొన్ని ఎన్జీవోలను రద్దు చేసిందనీ, అలాంటి చర్యలు బాధ్యత గల రాజకీయ పార్టీపై ఎందుకు ఉండకూడదని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అధికార పార్టీగా బీజేపీ నైతిక విలువలు 13లో...

3లో...



పతంజలి క్షమాపణకు

సుప్రీం నో

మా ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘించారు

- తదుపరి చర్యకు సిద్ధంగా ఉండండి : తేలిగ్గా తీసుకుంటున్నారంటూ రాందేవ్‌పై ఆగ్రహం

నేడే ఈద్-ఉల్-ఫితర్

- ముస్లింలకు సీఎం,గవర్నర్ రంజాన్ శుభాకాంక్షలు
- మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : సీఎం రేవంత్ రెడ్డి



13లో...

కలిసి పనిచేద్దాం.. గెలిచి చూపిద్దాం

ఉమ్మడి నల్లగొండకు ప్రియాంక గాంధీ



భువనగిరి ప్రచార వ్యూహంలో సీఎం రేవంత్‌రెడ్డి

- వచ్చే నెలలో మిర్యాలగూడ, చౌటుప్పల్‌లో సభలు
- ప్రచారానికి నాతోపాటు కోమటిరెడ్డి బ్రదర్స్
- జనగామలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ పక్కా
- ఈ నెల 21న చామల నామినేషన్ దాఖలు
- భువనగిరి ప్రచార వ్యూహంపై సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే నెల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రానున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆ సందర్భంగా ఒకే రోజు మిర్యాలగూడ, చౌటుప్పల్ పట్టణాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నేతలను ఆదేశించారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈనెల 21న నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఆ కార్యక్రమానికి తాను కూడా వస్తాననీ, తనతోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ...13లో

నేడు ఢిల్లీకి రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్నారు. 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో 14 సీట్లకు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం... మరో మూడు సీట్లను పెండింగ్‌లో ఉంచింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ అభ్యర్థులపై అధిష్టానంతో సీఎం చర్చించనున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం ఉదయం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసానికి సీఎం వెళ్లనున్నారు. అక్కడి నుంచి నేరుగా రేవంత్ ఢిల్లీకి బయలుదేరనున్నారు.

ప్రధాని తాపీ మేస్త్రీ - ముఖ్యమంత్రి గుంపు మేస్త్రీ

పదేండ్లలో తెలంగాణకు ఏం చేసిందో బీజేపీ చెప్పాలి



మాట్లాడుతున్న కేటీఆర్

- రాముడి పేరుతో రాజకీయం చేసే బీజేపీని తరిమేద్దాం..
- హామీలను అమలు చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతాం : కేటీఆర్

వివరాలు 6లో



తుంగతుర్తి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చెరుపల్లి

మతతత్వ బీజేపీని ఓడించాలి

ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు జహంగీర్‌ను గెలిపించండి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేట్‌పరం చేస్తూ, ప్రజలపై భారాలు మోపుతూ, దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తున్న బీజేపీని దేశవ్యాప్తంగా చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న మతతత్వ బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ్‌ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థలు ఉంటేనే దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అమ్ముతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం ఉండాలంటే దేశంలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్రం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా ధరలు విపరీతంగా పెరిగి నిత్యావసర సరుకులను సామాన్య ప్రజలు కొనలేని దుస్థితి ఏర్పడిందన్నారు. మరోపక్క ప్రశ్నించే వారిపై, ఎదిరించే వారిపై, హక్కులను అడిగేవారిపై నిర్బంధాలు.. తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. బీజేపీని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతికహక్కు, విలువలు లేవన్నారు. ఉమ్మడి నల్లగొండ...13లో

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా

గైని నివేదిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే లాస్యనందిత సోదరి, సాయన్న కూతురు గైని నివేదితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. ఆమె అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్యులతో చర్చించిన తర్వాత ఈ మేరకు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే.

కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

26న పరిశీలిస్తాం :రౌస్ ఎవెన్యూ కోర్టు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో అరెస్టై తీహార్ జైళ్లో ఉన్న తనను సీబీఐ విచారించడాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను రౌస్ ఎవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఈనెల 26న ఈ పిటిషన్‌పై విచారణ చేపడతామని ...6లో

రాత్రి కాపలాదారులుగా ఉపాధ్యాయులు..



విద్యార్థులను పూర్తిగా పర్యవేక్షించాలి వంతుల వారీగా నైట్‌డ్యూటీల కేటాయింపు

- టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఉత్తర్వులు
- ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్)లో ఉపాధ్యాయులకు రాత్రి బస విధులు (నైట్ స్టే డ్యూటీ) కేటాయించింది. అంటే వారు రాత్రిపూట విద్యార్థులకు కాపలాదారులుగా పనిచేయాల్సి ఉంటుంది. రాత్రంతా విద్యార్థుల కదలికలను పూర్తిగా పర్యవేక్షించాలి. రెగ్యులర్ ఉపాధ్యాయులకు రాత్రి బస విధులను కేటాయించారు. ఆయా విధులు నిర్వర్తించే ఉపాధ్యాయుల సంఖ్యను రెండు నుంచి నాలుగుకు పెంచారు. ఒకవేళ సరిపోయినంత మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు అందుబాటులో లేకుంటే పార్ట్‌టైం సిబ్బంది సేవలను వినియోగించుకోవాలి. సెలవు దినాల్లోనూ రాత్రిపూట విద్యార్థులను పర్యవేక్షించాలి. ఉపాధ్యాయుల రాత్రి విధుల కేటాయింపులను సంబంధించిన ప్రక్రియను సంబంధిత విద్యాసంస్థ ప్రిన్సిపాల్ వ్యక్తిగతంగా పర్యవేక్షించాలి. ఇందుకోసం ప్రిన్సిపాల్ తప్పనిసరిగా ఆ విద్యాసంస్థలోనే బస చేయాలి. అక్కడ అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలలంటూ టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి కె సీతాలక్ష్మి బుధవారం ఉత్తర్వులను విడుదల చేశారు. జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా కోఆర్డినేటర్లతో ప్రిన్సిపాళ్లు ఈ అంశంపై సంప్రదించాలని ఉత్తర్వుల్లో సూచించారు. క్లిష్టమైన సమయంలో జిల్ల శిశు సంరక్షణ అధికారి సేవలను వినియోగించుకోవాలనీ, విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. రీజినల్ కోఆర్డినేటర్లు వారి పరిధిలోని విద్యాసంస్థలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ముగిసే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు జారీ చేయడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

రాత్రి కాపలాదారుల స్థాయికి దిగజార్చకండి : టీఎస్‌యూటీఎఫ్

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు నైట్‌డ్యూటీలు వేయడం కాదనీ, పిల్లలపై మానసిక ఒత్తిడి తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలతో అప్రమత్తమైన టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి సీతా లక్ష్మి రాత్రి విధుల ఉపాధ్యాయుల సంఖ్యను రెండు నుండి నాలుగుకు పెంచుతూ ఉత్తర్వులిచ్చారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, సోషల్ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయుల విభాగం అధ్యక్షులు డి ఎల్లయ్య, ప్రధాన ...13లో

రాధాకిషన్‌రావుకు

రిమాండ్ పొడిగింపు



జైలుకు తరలింపు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడు, నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఏడ్రోజుల పోలీసు కస్టడీ బుధవారంతో ముగిసింది. దీంతో పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు రాధాకిషన్‌రావును నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. ఈ మేరకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఆయనను పంజాగుట్ట స్పెషల్ టీం పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఈ ఏడు రోజుల రాధాకిషన్‌రావు విచారణలో ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి వెల్లడైన కీలక అంశాలను క్రోడీకరించిన దర్యాప్తు అధికారులు.. వాటి ఆధారంగా మరికొందరు ఎస్ఐబీకి చెందిన పోలీసు అధికారులను విచారించటానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. మరోవైపు ప్రభాకర్‌రావును విచారించటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే ఆయనను అమెరికా నుంచి తీసుకురావటానికి మార్గం సుగమమవుతుందో అనే కోణంలో న్యాయ నిపుణులతో స్పెషల్ టీం అధికారులు చర్చిస్తున్నట్టు తెలిసింది. రాధాకిషన్‌రావు వెల్లడించిన అంశాలపై తగిన ఆధారాలను కూడా అధికారులు సేకరిస్తున్నట్టు సమాచారం. ఫోన్‌ట్యాపింగ్‌తో పాటు రాధాకిషన్‌ద్వారా వేధింపులకు గురై.. డబ్బులను పోగొట్టుకున్న బాధితుల నుంచి కూడా స్పెషల్ టీం అధికారులు ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అలాగే, మరో నలుగురు కానిస్టేబుళ్ల విచారణ కూడా కొనసాగుతున్నట్టు తెలిసింది.


కలెక్టర్లకు తాగునీటి నిధులు

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష



వివరాలు 6లో



సుప్రీంకు కేజ్రీవాల్

- ఈడీ అరెస్టుపై హైకోర్టు తీర్పుతో ఈ నిర్ణయం
- సోమవారం విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఈడీ అరెస్టుపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం కేసులో ...13లో

రాంజీగోండు స్ఫూర్తితో పోరాడుదాం

- బండారు రవికుమార్, జాన్ వెస్లీ



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాంజీగోండు స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలపై పోరాడుదామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాంజీగోండు 164వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నంగా ఆదివాసీల పోరాటాలు జరిగాయని తెలిపారు. రాంజీ గోండు, సంతాల్, అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో కోయ ప్రజల తిరుగుబాటు, రంప పితూరి, బిర్సా ముండా, వర్లీ ఆదివాసీల పోరాటం ఇలా వందల తిరుగుబాట్లు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించాయని అన్నారు. జల్, జంగల్, జమీన్ హమారా అనే నినాదం ఇంకా నెరవేరలేదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ఆదివాసీల పట్ల బ్రిటిష్ పాలకుల్లాగా వ్యవహరిస్తోందని తెలిపారు. స్వాతంత్య్రోద్యమ కాలంలో ప్రజలు హిందూ, ముస్లీం అనే బేధం లేకుండా ఐక్యంగా బ్రిటీష్ వలసవాద పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. అసలు గోండుల తిరుగుబాటుకు, రజాకార్లకు ఎలాంటి సంబంధం లేదనీ, చరిత్రను వక్రీకరించి 1850 దశకంలో జరిగిన సంఘటనలను 1940 దశకంలో జరిగినట్టు సంఘటనలుగా చిత్రీకరించటం ద్వారా బీజేపీ ఒక విష ప్రచారాన్ని ముందుకు తెస్తోందని విమర్శించారు. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టకపోతే ప్రజల చరిత్ర, ప్రజలది కాకుండా పోయే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరామ్ నాయక్, చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, పైళ్ళ ఆశయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు జగదీష్, నాయకులు రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసేవరకు
సమన్లు జారీ చేయొద్దు

ఎల్‌డీఎఫ్ అభ్యర్థి ఇజాక్ కేసులో ఈడీకి కేరళ హైకోర్టు ఆదేశాలు



తిరువనంతపురం : పతనంతిట్ట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎల్‌డీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేరళ మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇజాక్‌ను ఫెమా ఉల్లంఘనల కేసులో ప్రశ్నించేందుకు లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేవరకు పిలవవద్దని కేరళ హైకోర్టు మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కోరింది. కెఐఐఎఫ్‌బి జారీ చేసిన మసాలా బాండ్ విషయంలో విదేశీ మారక ద్రవ్య నిర్వహణా చట్టం (ఫెమా) నిబంధనలను ఉల్లంఘించారన్న కేసు ఆయనపై నమోదైంది. ఇజాక్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు వచ్చిన సందర్భంగా జస్టిస్ టి.ఆర్.రవి మాట్లాడుతూ, పిటిషనర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున, ఇవి ముగిసేవరకు ప్రశ్నించేందుకు ఆయనకు సమన్లు జారీ చేసి సమస్యలు సృష్టించవద్దని చెప్పారు. ఇడి అందచేసిన ఫైళ్ళను కోర్టు పరిశీలించిన అనంతరం న్యాయమూర్తి రవి ఈ వ్యాఖ్యలు చేశారు. మసాలా బాండ్ ద్వారా అందిన నిధుల లావాదేవీల్లో కొన్నింటికి ఇజాక్ వివరణ ఇవ్వాల్సిన అవసరం వుందని కోర్టు పేర్కొంది. అయితే ఈ దశలో ఆ లావాదేవీల ఆదేశాలు వెల్లడించడం సరికాదని వ్యాఖ్యానించింది. ఈ వివరాలను దర్యాప్తును ఎదుర్కొంటున్న వ్యక్తికి అందచేయాల్సి వుంటుందని పేర్కొంది. ఈ లావాదేవీలపై దర్యాప్తు నిర్వహించాలంటే ఎన్నికలు ముగిసిన తర్వాత చేపట్టాలని కోర్టు స్పష్టం చేసింది. ఈడీ ద్వారా వివరణ పొందాల్సిన తీరు తర్వాత దశలో పరిగణించబడుతుందని పేర్కొంది. ఇజాక్‌కు ఎప్పుడు వీలుంటే ఆ తేదీల్లోనే తమ ముందు హాజరు కావాల్సిందిగా కోరామని ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇటువంటి ఆదేశాలను కోర్టు జారీ చేసినట్లైతే ఈడీ ముందుకు హాజరు కానక్కరలేదన్న తన వాదనను వదులుకోవాల్సిందిగా కోర్టు ఆయనపై ఒత్తిడి తెస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. దీనిపై మే 22న తదుపరి విచారణకు కోర్టు వాయిదా వేసింది.

కెఐఐఎఫ్‌బి వైస్ ఛైర్మన్‌గా, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా తన పదవీ కాలంలో మసాలా బాండ్ ద్వారా అందిన నిధుల వినియోగంపై మౌఖిక సాక్ష్యమివ్వడానికి ఇడి ముందుకు హాజరు కావాల్సిందిగా తనకు సమన్లు జారీ చేశారని ఇజాక్ పేర్కొన్నారు. కానీ తాజా సమన్ల వెనుక గల ఏకైక ఉద్దేశం తన ఎన్నికల ప్రచారానికి అడ్డం కొట్టడమేనని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో
బీజేపీ అభ్యర్థి విపరీత చర్య

కోల్‌కతా: లోక్‌సభ ఎన్నికలు నేపథ్యంలో వేళ అభ్యర్థులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. అయితే పశ్చిమ బెంగాల్‌లోని ఒక బీజేపీ అభ్యర్థి విపరీత చర్యకు పాల్పడ్డాడు. ప్రచార సమయంలో ఒక యువతి బుగ్గపై బీజేపీ అభ్యర్థి ముద్దు పెట్టడం తీవ్ర వివాదాస్పదమైంది. బెంగాల్‌లోని ఉత్తర మాల్దా లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ నుంచి ఖగేన్ ముర్మూ పోటీ చేస్తున్నారు. ఇటీవల శ్రీహిపుర్ గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్లారు. అక్కడ ఆయన ఓ యువతి చెంపపై ముద్దు పెట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముర్మూపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. 'మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించే ఎంపీలు.. బెంగాలీ మహిళలపై అసభ్యకర పాటలు రాసే నేతలు.. ఇలా బీజేపీలో మహిళా వ్యతిరేక నాయకులకు కొదవలేదు. నారీమణులకు 'మోడీ పరివార్' ఇస్తున్న గౌరవం ఇది. టిఎంసి విమర్శలు గుప్పించింది.

బీఆర్‌ఎస్ లో బీసీలకు పెద్దపీట

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో 12 జనరల్ ఎంపీ స్థానాలుంటే అందులో 6 స్థానాలను కేటాయించి బీఆర్ఎస్ బీసీలకు పెద్ద పీట వేసిందని ఆ పార్టీ బీసీ నాయకులు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్వీ, బీసీ నాయకుల సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్ తదితర నాయకులు మాట్లాడారు. బీసీ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం విద్యార్థులు కష్టపడాలని పిలుపునిచ్చారు.

మొదటి నుంచీ కాంగ్రెస్ వైపే ఎంఐఎం : బీజేపీ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

అవకాశవాదంలో భాగంగా బీఆర్ఎస్‌వైపు ఎంఐఎం ఉందే తప్ప మొదటి నుంచీ కాంగ్రెస్ వైపే ఆ పార్టీ ఉందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా ఎంఐఎంని పెంచిపోషించింది కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా ఆ పార్టీ ఎదగడానికి సహకరించాయన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అనీ, బీఆర్ఎస్‌కు సీటీమ్ ఎంఐఎం అని రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరమన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం కలిసే పనిచేస్తున్నాయని విమర్శించారు. సెక్యులరిజం పదాన్ని మోడీ పదాన్ని మోడీ సర్కారు నిక్కచ్చిగా అమలు చేస్తోందన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ మాట్లాడుతూ..కాళేశ్వరం కుంగిపోయింది, మిషన్ భగీరథ అవినీతిమయం అయిందని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి పంటలకు, ప్రజలకు నీళ్లందించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు తీసుకోలేదని రాష్ట్ర సర్కార్‌ను ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి పోయారనీ, ఇప్పుడు బీఆర్ఎస్‌లో గెలిచినోళ్లు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనీ, క్విడ్‌ప్రోకో అంటే ఇదేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లోని అవినీతి నాయకులకు ఆర్ అండ్ బీ టాక్స్ వసూలు చేసి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. విలేకర్ల సమావేశంలో అధికార ప్రతినిధి వెంకటరెడ్డి, నాయకులు మల్లేశ్ పాల్గొన్నారు.

ఉల్లంఘిస్తే చర్యలు

- ఆస్పత్రులకు టీఎస్ఎంసీ వార్నింగ్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

నిబంధనలు ఉల్లంఘించే ఆస్పత్రులపై చర్యలు తప్పవని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) హెచ్చరించింది. ఈ మేరకు టీఎస్ఎంసీ చైర్మెన్ డాక్టర్ కె.మహేశ్ కుమార్ బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో టీఎస్ఎంసీ చేపట్టిన తనిఖీల్లో పలు లోపాలు బయట పడినట్టు తెలిపారు. చాలా ఆస్పత్రులు టీఎస్ఎంసీ డాక్టర్లకు కేటాయించిన రిజిస్ట్రేషన్ నెంబర్లను వారి పేర్ల పక్కన ప్రదర్శించడం లేదనీ, కొన్ని ఆస్పత్రులు ఫార్మా డీ డిగ్రీ చదివిన వారిని డ్యూటీ మెడికల్ ఆఫీసర్లుగా నియమిస్తున్నాయని విమర్శించారు. మరి కొన్ని ఆస్పత్రులు ఆయుష్ డాక్టర్లను డీఎంఓలుగా ఉపయోగించుకుంటున్నాయని తెలిపారు. ఇంకొన్ని ఆస్పత్రులు టీఎస్ఎంసీ వద్ద రిజిస్ట్రేషన్ లేకుండా కన్సల్టెంట్లుగా పని చేయించుకుంటున్నాయని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, నర్సింగ్ హెూంలు, క్లినిక్‌లు, ప్రయివేటు ఆస్పత్రులు ఎంబీబీఎస్ అర్హత కలిగిన వారిని మాత్రమే డీఎంఓలుగా నియమించుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి కన్సల్టెంట్ టీఎస్ఎంసీ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఆస్పత్రులు డాక్టర్లను నియమించుకునే ముందు టీఎస్ఎంసీ వెబ్‌సైట్‌లో సదరు డాక్టర్‌కు సంబంధించిన వివరాల కోసం చూసుకోవాలని సూచించారు.



కీలకంగా మారుతున్న ప్రియాంక

- ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆమె పాత్ర
- యూపీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ప్రచారాలు
- ఇటీవల కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై జైపూర్‌లో ప్రసంగం
- మోడీ, బీజేపీపై పదునైన విమర్శలు
- కాంగ్రెస్ నాయకులు, రాజకీయ విశ్లేషకుల అంచనాలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్‌లో ప్రియాంక గాంధీ వాద్రా పాత్ర క్రమక్రమంగా పెరుగుతున్నది. పార్టీలో ఆమె మరింత కీలకంగా మారుతున్నారు. కొన్నేండ్లుగా తన రాజకీయ కార్యకలాపాలను యూపీ వరకే పరిమితం చేసిన తర్వాత.. చివరకు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆమె పాత్రను పార్టీలో విస్తరించారు. గత నెల 31న న్యూఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో జరిగిన ప్రతిపక్ష 'ఇండియా' కూటమి మొదటి ర్యాలీలో, ఆమె కూటమి డిమాండ్ల చార్టర్‌ను చదవటమే కాకుండా మోడీ ప్రభుత్వంపై దాడికి రామాయణాన్ని ప్రయోగించారు. మోడీ, బీజేపీలపై పదునైన విమర్శలను సంధిస్తూ, వారిని ఇరుకున పెడుతున్నారని రాజకీయ విశ్లేషకులు, కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ప్రియాంకపై కాంగ్రెస్ నాయకులు మంచి అంచనాలే పెట్టుకుంటున్నారు.

శనివారం జైపూర్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై నిర్వహించిన ర్యాలీకి ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఆమె న్యాయపత్ర (మ్యానిఫెస్టో)ను చదవటమే కాకుండా.. మోడీ, బీజేపీపై దాడి చేస్తూ ప్రసంగం చేసింది. పార్టీలో ఆమె పాత్ర మరింతగా పెరిగిందనటానికి ఇదే సంకేతమనీ, ఇక్కడి నుంచి ప్రియాంక గాంధీ వాద్రా కాంగ్రెస్ జాతీయ ప్రచారంలో ముఖ్యమైన భాగంగా మారారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. "ఆమె ప్రధాన కార్యదర్శిగా పదవీకాలం చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నది. రెండేండ్ల క్రితం యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ నాయకుల్లో మనోబలాన్ని నింపారు" అని చెప్తున్నారు. "నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరుకున్నది. పదేండ్లుగా మోడీ ప్రభుత్వాన్ని చూశారు. మీరు బీజేపీ సర్కారును చూశారు. నిరుద్యోగాన్ని తొలగించటానికి ఆయన (మోడీ) పెద్ద వాగ్దానాలు చేశాడు. పెద్ద ప్రకటనలు చేశాడు. కానీ అతను ఒక్కటి కూడా నెరవేర్చలేదు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ సమక్షంలో జైపూర్‌లో జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రియాంక గాంధీ అన్నారు. మోడీపై విరుచుకు పడిన ఆమె.. తన ప్రసంగంలో మరింత పరిణితిని సాధించారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ప్రియాంక మునుపెన్నడూ లేని విధంగా పార్టీకి మరింత విస్తృతంగా ప్రచారం చేయటానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకుడొకరు చెప్పారు. "ఆమె రాజకీయాల్లోకి వచ్చిన ప్రారంభ సంవత్సరాల్లో, ఆమె కుటుంబ లోక్‌సభ స్థానాలైన అమేథీ, రాయ్‌బరేలీ, యూపీలోని కొన్ని ఇతర ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. రాహుల్‌గాంధీకి తోడ్పాటునందించింది. కొంతకాలం పాటు, ఆమె పార్టీకి ఒక ముఖ్యమైన శక్తి కేంద్రంగా, సంక్షోభ నిర్వాహకురాలిగా కూడా ఉద్భవించింది" అని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. యూపీలో ఐదుసార్లు ఎంపీగా గెలిచిన పప్పు యాదవ్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకురావటంలో ఆమె పాత్ర కూడా ఉన్నదని ఈ విషయం తెలిసిన నాయకుడొకరు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, సచిన్ పైలట్ వంటి ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు ఆమె ప్రధాన సమూహంలో భాగంగా విస్తృతంగా పరిగణించబడ్డారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. హిందూత్వ రాజకీయాలు చేసే బీజేపీకి.. అదేదారిలో వారికి సమాధానాలిస్తూ కఠినమైన ప్రశ్నలను సంధిస్తున్నారనీ, ఇటీవలి సమావేశాలలో ఆమె చేసిన ప్రసంగాలే ఇందుకు నిదర్శనమని వారు చెప్తున్నారు.

పతంజలి క్షమాపణకు సుప్రీం 'నో'

యోగా బాబాపై ఆగ్రహం

న్యూఢిల్లీ : పతంజలి సంస్థకు బుధవారం సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణల 'బేషరతు క్షమాపణ'ను న్యాయస్థానం తోసిపుచ్చింది. పతంజలి ఉత్పత్తులకు సంబంధించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇచ్చినందుకు సుప్రీంకోర్టు గతంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై అలాంటి ప్రకటనలు ఇవ్వబోమని హామీ ఇచ్చిన పతంజలి సంస్థ, దానిని బేఖాతరు చేసి వాటిని కొనసాగించింది. దీంతో మండిపడిన న్యాయస్థానం రాందేవ్, బాలకృష్ణలను తన ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. ఆ మేరకు వీరిద్దరూ ఇప్పటికే కోర్టుకు హాజరై వివరణ ఇచ్చారు. తాజాగా బేషరతుగా క్షమాపణ చెబుతూ అఫిడవిట్లు సమర్పించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇవ్వవద్దని గతంలో తాను ఆదేశించినప్పటికీ పతంజలి సంస్థ వాటిని కావాలనే, ఉద్దేశపూర్వకంగానే పదేపదే ఉల్లంఘించిందని జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన సుప్రీం బెంచ్ తెలిపింది.

అంధులం కాదు

అంతకుముందు పతంజలి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ ప్రజలు తమ జీవితంలో పొరబాట్లు చేస్తుంటారని వ్యాఖ్యానించారు. దీనిపై న్యాయమూర్తులు జోక్యం చేసుకుంటూ ఆయనను మందలించారు. ఇలాంటి కేసుల్లో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందని చెప్పారు. 'మేము అంధులం కాదు. ఈ కేసులో ఉదారంగా వ్యవహరించాలని కోరుకోవడం లేదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు.



వైఫల్యం నుంచి తప్పించుకోలేకనే...

పతంజలి-దాని ఎండీ ఆచార్య బాలకృష్ణ, బాబా రాందేవ్ సమర్పించిన రెండు అఫిడవిట్లను విచారణ సమయంలో రోహత్గీ చదివి వినిపించారు. వీటిపై కూడా న్యాయస్థానం స్పందించింది. 'క్షమాపణ కాగితం పైనే ఉంది. వారు తమ వైఫల్యం నుంచి తప్పించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. అందుకే విధిలేక అఫిడవిట్లు సమర్పించారు. వాటిని అంగీకరించడానికి నిరాకరిస్తున్నాము. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన ఉల్లంఘనేనని భావిస్తున్నాం. అఫిడవిట్ల తిరస్కరణతో తదుపరి చర్యకు సిద్ధంగా ఉండండి' అని అన్నారు.

రాందేవ్‌పై ఆగ్రహం

వ్యక్తిగత హాజరు నుంచి మినహాయించాలంటూ బాబా రాందేవ్ అభ్యర్థించడంపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విదేశాలకు వెళ్లాలని అనుకుంటున్నానని తెలిపిన రాందేవ్, అఫిడవిట్‌లో పాత తేదీతో ఉన్న టిక్కెట్‌ను ఫైల్ చేశారు. 'ఇది కోర్టు ధిక్కరణ కేసు. వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు కోరినప్పుడు నా వద్ద విదేశాలకు వెళ్లేందుకు టిక్కెట్ ఉన్నదని చెప్పారు. ఇప్పుడేమో లేదని చెబుతారా? ఈ ప్రక్రియను మీరు తేలిగ్గా తీసుకుంటున్నారు' అని బెంచ్ హెచ్చరించింది.

ముందే మీడియాకు పంపుతారా?

క్షమాపణ అఫిడవిట్‌ను కోర్టుకు అందజేయడానికి బదులుగా దానికి ముందుగానే మీడియాకు బహిర్గతం చేయడంపై కూడా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ముందుగా వారు ఆ అఫిడవిట్‌ను మంగళవారం రాత్రి 7.30 గంటలకు మీడియాకు పంపారు. దానిని మాకు అప్‌లోడ్ చేయలేదు. వారికి ప్రచారంపై ఆసక్తి ఉన్న విషయం స్పష్టమైంది' అని జస్టిస్ కోహ్లి అన్నారు.

ఉత్తరాఖండ్ పైనా అక్షింతలు

పతంజలి ఉత్పత్తులకు లైసెన్సు మంజూరు చేసిన ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని కూడా న్యాయస్థానం తప్పుపట్టింది. అందుకు కారకులైన ముగ్గురు డ్రగ్ లైసెన్సింగ్ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించింది. 'పతంజలి సంస్థ మీకు ఇచ్చిన స్టేట్‌మెంటును ఉల్లంఘిస్తుంటే ఏం చేస్తున్నారు? కూర్చొని గోళ్లు గిల్లుకుంటున్నారా? మిమ్మల్ని వేలెత్తి చూపే వరకూ వేచి ఉంటారా?' అని జస్టిస్ కోహ్లి ప్రశ్నించారు. అధికారులను కూడా వదిలిపెట్టబోమని ఉత్తరాఖండ్ లైసెన్సింగ్ సంస్థ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ధృవ్ మెహతాను ఉద్దేశించి జస్టిస్ అమానుల్లా హెచ్చరించారు. దీనిని తాము తేలిగ్గా తీసుకోబోమని స్పష్టం చేశారు. అధికారులు పతంజలితో కుమ్మక్కైనట్లు కన్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసిన సుప్రీంకోర్టు, ఆ రోజు విచారణకు హాజరు కావాలని రాందేవ్, బాలకృష్ణలను ఆదేశించింది.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచండి

- ఈ నెల నుంచే కార్యాచరణ ప్రారంభించాలి : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం (2024-25)లో విద్యార్థుల నమోదును పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశానికి బుధవారం ఆయన లేఖ రాశారు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ తరగతులు ఉన్నట్టు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలివ్వాలని సూచించారు. ఈనెల నుంచే విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహిస్తూనే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్లు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయా బడుల ఆవాసాల్లో ఈ విద్యాసంవత్సరంలో యూకేజీ చదువుతున్న విద్యార్థుల జాబితాను, ఉన్నత పాఠశాలలు ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల జాబితాను తయారు చేసుకోవాలని తెలిపారు. ఈనెల నుంచే విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి తమ పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరంలో చేర్చాలంటూ అడగాలని సూచించారు. జూన్ మొదటివారంలో మరోసారి ఇండ్లకు వెళ్లి పాఠశాలల్లో చేర్చాలంటూ కోరాలన్నారు. అడ్మిషన్ ఫారం ఇండ్ల వద్దనే భర్తీ చేసుకుని తల్లిదండ్రుల సంతకం తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభించిన జూన్ 12న ఆ విద్యార్థులు పాఠశాలకు రాకుంటే 13 నుంచి మూడోసారి వారి ఇండ్ల వద్దకు వెళ్లాలని కోరారు. ఈ పద్ధతిలో ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం చేస్తే మంచి ఫలితం ఉంటుందని సూచించారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మొదలుకుని కిందిస్థాయిలో విద్యాశాఖాధికారులందరూ ఏదో ఒక జిల్లా/మండల/పాఠశాల పరిధిలో పాల్గొనాలని తెలిపారు. అప్పుడే అది ఉత్సాహపూరిత వాతావరణంలో ఆ కార్యక్రమం ఫలితాన్నిస్తుందని పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి అవసరమైన కరపత్రాలను సమగ్రశిక్ష ద్వారా ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 50లోపు విద్యార్థులున్న బడులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. వాటిలో తరగతికి 20 మంది విద్యార్థులేకుంటే అభ్యసనా కార్యక్రమం ఫలవంతంగా ఉండబోదని వివరించారు. ఈనెల నుంచే విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగు ఉత్తర్వులివ్వాలని కోరారు.



ఈసీ అనుమతితో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

ఎన్నికల కమిషన్ (ఈసీ) అనుమతితో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రారంభించాలంచాలంటూ బుర్రా వెంకటేశానికి నర్సిరెడ్డి లేఖ రాశారు. వాటిపై హైకోర్టు స్టే తొలగించిందని గుర్తు చేశారు. వచ్చేనెలలోపు బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని కోరారు. తిరిగి షెడ్యూల్‌ను కొనసాగించాలంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ షెడ్యూల్ ఎన్నికలకు ముందే ప్రారంభించినందున వల్ల తిరిగి షెడ్యూల్ ప్రారంభించేందుకు ఎన్నికల కోడ్ అడ్డు కాదని తెలిపారు. కోడ్ ఉంటే ఈసీ అనుమతి తీసుకోవాలని సూచించారు. వచ్చేనెలలోపు బదిలీలు, పదోన్నతులు పూర్తి చేస్తే వచ్చే విద్యాసంవత్సరం సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన రిలీవింగ్‌లు, జాయినింగ్‌లు జూన్ నాలుగు తర్వాత అనుమతించొచ్చని కోరారు.



అధికారంలోకి రాగానే కుల గణన

- అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం : ఎస్పీ చీఫ్

లక్నో : రానున్న లోక్‌సభ ఎన్నికలకు సమాజ్‌వాదీ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఆ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ బుధవారం విడుదల చేశారు. 2025 నాటికి కుల గణన చేపడతామని, అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అఖిలేశ్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం కుల గణన చేపడతామని చెప్పారు.

2025 నాటికి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేసి సాయుధ దళాలకు రెగ్యులర్ రిటైర్మెంట్‌ను వర్తింపచేస్తామని అఖిలేశ్ యాదవ్ తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, మీడియా స్వేచ్ఛా హక్కు, సామాజిక న్యాయ హక్కు, దేశ అభివద్ధికి కీలకమని విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచామని అఖిలేశ్ తెలిపారు. కుల గణన లేకుండా సమ్మిళిత వృద్ధి సాధ్యం కాదని, దేశ అభివృద్ధికి కుల గణన దిక్సూచీ వంటిదని ఆయన పేర్కొన్నారు.

టెట్ దరఖాస్తు గడువు 20 వరకు పొడిగింపు

- నేటినుంచి దరఖాస్తుల సవరణకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ గడువును ఈనెల 20 వరకు పాఠశాల విద్యాశాఖ పొడిగించింది. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం టెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు బుధవారంతో ముగియగా... అభ్యర్థులు, పలు ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి మేరకు దరఖాస్తు గడువును పొడిగించారు. గతేడాది ఆగస్టు ఒకటిన టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అదేనెల 16 వరకు దరఖాస్తులను స్వీకరించారు. అభ్యర్థులు, పలు విద్యార్థి, యువజన సంఘాలు దరఖాస్తు గడువును పొడిగించాలంటూ ధర్నాలు చేసినా, వినతిపత్రాలను సమర్పించినా విద్యాశాఖ అధికారులు స్పందించలేదు. ఈసారి మాత్రం టెట్ దరఖాస్తు గడువును పొడిగించడం గమనార్హం. గురువారం వాటి సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని కన్వీనర్ తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 20 వరకు కొనసాగుతుందని వివరించారు. టెట్ పేపర్-1కు 85,625 మంది, పేపర్-2కు 1,47,618 మంది కలిపి 2,33,243 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. బుధవారం ఒక్కరోజే పేపర్-1కు 7,929 మంది, పేపర్-2కు 16,966 మంది కలిపి మొత్తం 24,895 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. వచ్చేనెల 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

అబద్ధాలతో చరిత్ర మారదు

- బీజేపీపై రాహుల్ మండిపాటు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ముస్లింలీగ్ ముద్ర కన్పిస్తోందంటూ బీజేపీ నేతలు...ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే చేస్తున్న ఆరోపణను కాంగ్రెస్ తిప్పికొట్టింది. దేశాన్ని విభజించాలని కోరుకుంటున్న శక్తులతో ఎవరు చేతులు కలిపారో చరిత్ర చూస్తూనే ఉన్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయ వేదికల నుండి అబద్ధాలను వ్యాప్తి చేసినంత మాత్రాన చరిత్ర మారదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో బుధవారం ఓ పోస్ట్ పెట్టారు. రాబోనే సార్వత్రిక ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరాటమని రాహుల్ చెప్పారు. దేశాన్ని ఎల్లప్పుడూ సమైక్యంగా ఉంచిన కాంగ్రెస్ ఒక వైపు, ప్రజలను విడగొట్టేందుకు నిరంతరం ప్రయత్నించిన వారు మరో వైపు నిలిచారని తెలిపారు. 'క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటీష్ వారి వైపు నిలబడింది ఎవరు? దేశంలోని కారాగారాలు కాంగ్రెస్ నాయకులతో నిండిపోయినప్పుడు దేశాన్ని విభజించిన శక్తులతో కలిసి రాష్ట్రాలలో ప్రభుత్వాలను నడిపింది ఎవరు?' అని ప్రశ్నించారు.

మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేసింది. మోడీ ప్రసంగాలలో ఆర్‌ఎస్‌ఎస్ కంపు కొడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 180 సీట్లకు మించి రావని మోడీ భయపడుతున్నారని, అందుకే 'హిందూ-ముస్లిం' స్క్రిప్టును వల్లెవేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. 1940వ దశకం ప్రారంభంలో బెంగాల్‌లో ముస్లింలీగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సంకీర్ణ ప్రభుత్వంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు, అప్పటి హిందూ మహాసభ అధ్యక్షుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ భాగస్వామిగా ఉన్నారని గుర్తుచేసింది.

గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల దరఖాస్తు గడువు 15 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల దరఖాస్తు గడువును ఈనెల 15 వరకు పొడిగించామని తెలంగాణ మహాత్మా జోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 28న రాతపరీక్ష జరుగుతుందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పరీక్షకు వారం రోజుల ముందు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

బీసీ గురుకుల జూనియర్ కాలేజీల ప్రవేశ పరీక్ష చివరి తేది 15 వరకు పొడిగింపు

తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈనెల 15 వరకు పొడిగించామని ఆ సంస్థ కార్యదర్శి బి సైదులు వెల్లడించారు. ఈనెల 28న రాతపరీక్షను నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 261 జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్ కోర్సులతోపాటు ఒకేషనల్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరీక్షకు వారం రోజుల ముందు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

చల్లబడ్డ వాతావరణం

- వచ్చే ఐద్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం
- 25కుపైగా జిల్లాల్లో 40 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మూడు రోజుల కిందటి వరకు భగభగ మండిపోయిన భానుడు కాస్త విరామమిచ్చాడు. ఆగ్నేయ రాజస్థాన్‌లో కేంద్రీకృతమైన ఉపరితల ద్రోణి మధ్య మహారాష్ట్ర, దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్నాటక వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ఫలితంగా రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముంది. ఒకటెండ్రు చోట్ల వడగండ్లు పడే సూచనలు కూడా ఉన్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్ జిల్లాలున్నాయి. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లోనూ వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా గాలులువీచే అవకాశముంది. వాతావరణం చల్లబడటంతో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గాయి. 25కుపైగా జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల లోపే నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామపట్నంలో అత్యధికంగా 41.2 డిగ్రీలు, మాడ్గులపల్లి(నల్లగొండ) 41.1 డిగ్రీలు, కన్నాయిపల్లి(వనపర్తి)41.1 డిగ్రీలు, మేడారం (ములుగు)41.0 డిగ్రీలు, కొత్తపల్లిగోరి(జయశంకర్ భూపాలపల్లి) 41.0 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో బుధవారం తేలికపాటి వర్షం కురిసింది.

ఇక అంతా ఏఐ ప్రభావమే...!

- విస్తృతంగా వినియోగిస్తున్న రాజకీయ పార్టీలు
- ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల విన్యాసాలు
- ప్రచారంలోకి ఫేక్ వీడియోలు, కథనాలు
- లాభాలే కాదు... అనర్థాలూ ఉన్నాయన్న నిపుణులు

న్యూఢిల్లీ : 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో సెల్ఫీలు, హోలోగ్రాములకు ప్రాధాన్యత లభించింది. 2019 నాటికి ప్రచారంలో డిజిటల్ మీడియా వినియోగం అధికమైంది. ఇప్పుడు మనం తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం చూపబోతున్న సార్వత్రిక ఎన్నికల ముంగిట ఉన్నాము. పరిశోధనలకు, స్క్రిప్టు ప్రసంగాలకు ఈ పరిజ్ఞానాన్నే ఎక్కువగా వినియోగిస్తున్నారు. స్క్రిప్టు ప్రసంగాలను రూపొందించే వారిని రాజకీయ పార్టీలు నియమించుకుంటున్నాయి. ఓ బృందం ఆరు గంటల్లో చేసే పనిని ఛాట్‌జీపీటీ కేవలం పది నిమిషాల్లో చేసేస్తోందని కొల్‌కతాకు చెందిన అడ్వర్‌టైజ్‌మెంట్ కంపెనీ 'స్టాండర్డ్ పబ్లిసిటీ' యజమాని కల్యాణేశ్వర్ సర్కార్ చెప్పారు.

గ్రామీణ ప్రజల కోసం ఓ రాజకీయ పార్టీ ప్రసంగాన్ని రూపొందించాలని అనుకున్నదనుకోండి. దానిపై ముందుగానే ఛాట్‌జీపీటీ కసరత్తు చేస్తుంది. ప్రసంగించాల్సిన ప్రదేశం చరిత్ర ఏమిటి, అక్కడ ఎలాంటి ప్రజలు నివసిస్తారు, వారి నాయకులు ఎవరు, వారి సంస్కృతీ సంప్రదాయాలు ఎలా ఉంటాయి, మతపరమైన నమ్మకాల మాటేమిటి, వారిని వేధిస్తున్న ప్రధాన సమస్య ఏమిటి వంటి సమాచారాన్ని మొత్తం ఛాట్‌జీపీటీ సేకరిస్తుంది. ఎన్నికల ప్రచారంలో కృత్రిమ మేధను ఉపయోగించకపోతే అభ్యర్థులు ఏదో షరా మామూలు సాదాసీదా ప్రసంగాలను తయారు చేసుకుంటారు. అన్ని చోట్లా దానినే వల్లె వేస్తుంటారు. ఇప్పుడు దేశంలోని మారుమూల ప్రాంతంలో కూడా ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. కాబట్టి ఎక్కడికక్కడ ప్రసంగాలను మారుస్తూ ఓటర్లను ఆకట్టుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ఛాట్‌జీపీటీ ఎంతగానో ఉపకరిస్తుంది.





తటస్థులే లక్ష్యంగా...

2022 ముందు వరకూ ఏఐని ఎవరూ ఊహించలేదు. ఇప్పుడు అంతా ఆ పరిజ్ఞానం మయమే. ఓటర్లలో రెండు రకాల వారు ఉంటారు. ఎవరికి ఓటు వేయాలో ముందుగానే నిర్ణయించుకునే వారు ఒకరైతే నిర్ణయానికి రాలేకపోతున్న వారు మరొకరు. ఈ రెండో రకం ఓటర్లను ఏఐ లక్ష్యంగా చేసుకుంటుంది. వారి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పోస్టులను, లైకులు, కామెంట్లను పరిశీలిస్తుంది. ఆ తర్వాత వారిని ప్రభావితం చేసే ప్రయత్నం ప్రారంభిస్తుంది. అంతేకాదు...సమాచారాన్ని ఏఐ మదింపు చేస్తుంది. విజేతలెవరో జోస్యం చెబుతుంది. సామాజిక మాధ్యమాలలో కనిపించే ఒపీనియన్ పోల్స్‌లో ప్రవేశించి, ఫలితాన్ని తారుమారు చేస్తుంది కూడా.

ఫేక్ వీడియోలు కూడా...


అయితే ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే ఏఐ సాయంతో రూపొందించిన ఫేక్ వీడియోలు కూడా మనకు కన్పిస్తుంటాయి. ఉదాహరణకు కుమారుడు స్టాలిన్ నాయకత్వాన్ని కరుణానిధి ప్రశంసించడం, ప్రధాని నరేంద్ర మోడీ గుజరాతీ నృత్యం చేస్తూ పాట పాడడం వంటివి ఫేక్ వీడియోలే. తప్పుడు సమాచారాన్ని ప్రచారాస్త్రంగా వాడుకోవడంపై ఐ-పాక్‌కు చెందిన ప్రతీక్ జైన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐని మత కోణంలో కూడా ఉపయోగించుకుంటున్నారని నిపుణులు అంటున్నారు. సందేశ్‌ఖాలీ వీడియోలను కూడా మార్ఫింగ్ చేశారని, వాస్తవాలను వక్రీకరించేందుకు సైతం ఏఐని ఉపయోగించుకోవచ్చునని తెలిపారు.

అడ్డుకోవడం కష్టమే

140 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో ఫేక్ వార్తలు, కథనాలు నిప్పు కంటే వేగంగా వ్యాప్తి చెందుతాయి. వాటిని అడ్డుకోవడం అసంభవం. అలాంటివి తప్పనిసరిగా ఎన్నికలపై ప్రభావం చూపుతాయి. ఏఐతో ప్రమాదం ఉన్న దేశాల జాబితాలో భారత్ మొదటి స్థానంలో ఉన్నదని ప్రపంచ ఆర్థిక వేదిక రూపొందించిన గ్లోబల్ రిస్క్ నివేదిక తెలిపింది. రాబోయే రెండు సంవత్సరాలలో దుష్ప్రచార వ్యాప్తి పెరిగిపోతుందని హెచ్చరించింది. ఎన్నిక జరగడానికి 24 గంటల ముందు ఏదైనా నియోజకవర్గంలో ఓ తప్పుడు వీడియో ప్రచారంలోకి వస్తే దానిని కనిపెట్టడం కష్టమని, అది కచ్చితంగా ఓటింగ్‌పై ప్రభావం చూపుతుందని నిపుణులు తెలిపారు.

సంపాదకీయం

ఉగాది.. రంజాన్...



రాష్ట్రంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా ముగిశాయి. ఒక్కరోజు తేడాతో గురువారం రంజాన్ పర్వదినం వచ్చింది. గతంలో కొన్నిసార్లు వినాయక చవితి, రంజాన్ ఒకే సమయంలో వచ్చిన దాఖలాలున్నాయి. గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీక అయిన హైదరాబాద్ నగరంలో ఈ రెండు పండుగల సమయాల్లోనే కాదు.. ప్రతీ సందర్భంలోనూ హిందూ ముస్లిం భాయి భాయి అనే సందేశం వినిపిస్తూ ఉంటుంది. మత సామరస్యం ఎల్లెడలా పరిఢవిస్తూ ఉంటుంది. గణేశ్ మండపాల తయారీలో అత్యధిక సంఖ్యలో పాలుపంచుకునేది ముస్లిం సోదరులే.

> **రానున్న ప్రమాదాన్ని మాత్రం మనం తక్కువ అంచనా వేస్తే అది తప్పులో కాలేసినట్టే. స్వయంకృతాపరాధాలు, అహంభావాలతో అతలాకుతలమై అధికారాన్ని పోగొట్టుకున్న 'గులాబీ' స్థానంలో ఇప్పుడు 'కమలం పువ్వు' వచ్చి చేరుతోందనే వార్తలు లౌకికవాదులను, అభ్యుదయ శక్తులను, మేధావులను, సామాజికవేత్తలను కలవర పెడుతోంది. ఇటీవలరాష్ట్ర రాజధాని నగరంలో నిర్వహించిన పలు సదస్సులు, సమావేశాలు, చర్చాగోష్టుల్లో వక్తలు ఇదే విషయాన్ని చెప్పి, ముంచుకొస్తున్న ముప్పు గురించి హెచ్చరించారు.**

ఇలా ఒక తల్లిబిడ్డల్లా కలిసి మెలిసి ఉండే ప్రజలకు ఇప్పుడు అసలు సిసలు సవాల్ ఎదురుకాబోతోంది. అదే లోక్‌సభ ఎన్నికల ప్రహసనం.

అందరూ ప్రశాంతంగా నిద్రపోతున్న వేళ... గుంట నక్కలూ, గుడ్ల గూబలూ ఆ ప్రశాంతతను భగ్నం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంటాయి. ఇప్పుడు తెలంగాణలో పరమత సహనం, సోదరతత్వం, పరస్పర గౌరవంతో కూడిన ప్రశాంతతను భగ్నం చేసేందుకు అలాంటి ప్రయత్నమే జరుగుతోంది. మొన్నటిదాకా గుడి... ఇప్పుడు '....డీ' పేరిట ఒక అతి పెద్ద అల (వేవ్) రాబోతోందంటూ కొన్ని ప్రతీత శక్తులు ప్రచారం చేసుకుంటున్నాయి. అలాంటి వేవ్ కాని వేవ్, ఇంకా చెప్పాలంటే బలవంతంగా సృష్టించిన వేవ్ వచ్చిన ఉత్తరాదిలో గత పదేండ్ల నుంచి ఏం జరిగిందో మనకందరికీ తెలిసిందే. దళితులు, మైనారిటీలు, మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, 'హత్రాస్' ఘటనలతో ఆయా రాష్ట్రాలు అతలాకుతలమైన దృష్టాంతాలు అనేకం. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తాం.. మనువాదాన్నే అమలు చేస్తామనే కాషాయదళ విన్యాసాలతో దేశం భీతిల్లుతోంది.

కమలాధీశులు అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్ల కాలంలో దేశంలో జరిగిన ఆర్థిక విధ్వంసం అంతా ఇంతా కాదు. కరోనా కరాళ నృత్యాలు చేసిన వేళ... ప్రజలను కర్కశంగా గాలికొదిలేసి, కార్పొరేట్లకు ఎర్రతివాచీ పరిచి, లక్షలాది కోట్ల రూపాయల రాయితీలిచ్చిన ఉదంతాలను మనం మరిచిపోరాదు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి నడ్డి విరిచాయి. ఈ భారాలకు తెలంగాణ ప్రజలు సైతం అతీతులు కారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలంటూ ఊదరగొట్టి... గద్దెనెక్కిన 'పరివార' ప్రముఖులు, ఆ తర్వాత దాని ఊసే మరిచారు. ఈ కోటాలో తెలంగాణకు ఒక్కటంటే ఒక్క ఉద్యోగమూ రాలేదు. రాష్ట్ర విభజన చట్టంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ తదితరాలు ఎప్పుడో గాలికి కొట్టుకుపోయాయి. వీటన్నింటినీ పక్కనబెట్టి మిత్రోన్... 'అచ్చేదిన్' అంటూ 'విశ్వగురు' చెప్పే మాటలకు, చెవిలో పెట్టే 'కమలం పూల'కు తెలంగాణ ప్రజానీకం పడిపోతారనుకుంటే అది తెలివి తక్కువతనమే అవుతుంది.

అయితే రానున్న ప్రమాదాన్ని మాత్రం మనం తక్కువ అంచనా వేస్తే అది తప్పులో కాలేసినట్టే. స్వయం కృతాపరాధాలు, అహంభావాలతో అతలాకుతలమై అధికారాన్ని పోగొట్టుకున్న 'గులాబీ' స్థానంలో ఇప్పుడు 'కమలం పువ్వు' వచ్చి చేరుతోందనే వార్తలు లౌకికవాదులను, అభ్యుదయ శక్తులను, మేధావులను, సామాజికవేత్తలను కలవర పెడుతోంది. ఇటీవల రాష్ట్ర రాజధాని నగరంలో నిర్వహించిన పలు సదస్సులు, సమావేశాలు, చర్చాగోష్టుల్లో వక్తలు ఇదే విషయాన్ని చెప్పి, ముంచుకొస్తున్న ముప్పు గురించి హెచ్చరించారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్థితిగతులు, ప్రజల జీవనప్రమాణాల గురించి కాకుండా మతాన్ని అడ్డం పెట్టుకుని ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం కాషాయ పార్టీ ప్రధాన పని. గతంలో పలు సందర్భాల్లో సమాధులు, శవాలు, శివలింగాలనే మాటలను విన్నాం. వాటిని వాడటం ద్వారా ఆ పార్టీ ఎన్నికల్లో లబ్ధి పొందిన వైనాన్ని మనం చూశాం. మళ్లీ అలాంటి హెచ్చరికలే ఇప్పుడు వినబడుతున్నాయి. తెలంగాణలోని దక్షిణాదిన ఇలాంటి పప్పులుడక్కపోయినా, ఉత్తరాదిన మాత్రం ఆ ప్రమాదం లేకపోలేదు. అందుకే ఉగాది, రంజాన్‌లను సుహృద్భావ వాతావరణంలో జరుపుకుంటున్న మనం... అదే స్ఫూర్తితో ఇప్పుడు కమలం కుట్రలను తిప్పికొట్టాలి. జాగరూకతతో ఓటేయటం ద్వారా తెలంగాణలో దానికి స్థానం లేకుండా చేయాలి. అదే ఇప్పుడు మన ముందున్న అసలు సిసలు కర్తవ్యం.

ఆనాడే హెచ్చరించిన పూలే




ఎస్.వినయకుమార్
9989718311

గత ఆదివారం బీహార్‌లో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం చేస్తూ ఇండియా కూటమి సనాతనానికి వ్యతిరేకమని, తాము సనాతన ధర్మాన్ని పాటించే వారమని సెలవిచ్చారు. సనాతనమంటే శాశ్వతమని అర్థం. అనాదిగా వస్తుందని వ్యవహారిక అర్థం. మోడీ నిజంగానే సనాతన ధర్మాన్ని పాటించే వాడయితే ఢిల్లీ నుంచి మోడీ బీహార్‌కు పుష్పక విమానమెక్కి రావాలి. సనాతనం పేర ప్రజలను మోసపుచ్చడాన్నే సంస్కృతీకరణ అని మహాత్మా జ్యోతిరావు పూలే చెప్పారు. 150 ఏండ్ల క్రితమే హెచ్చరించారు. సంస్కృతీ కరణ లేదా బ్రాహ్మణీకరణ అనే పదాలను ఆయన వాడారు. బ్రాహ్మణీకరణ అంటే బ్రాహ్మణ కులాన్ని ద్వేషిస్తున్నట్టుగా భావించే అవకాశముంది కనుక మనం సంస్కృతీకరణ అన్నమాటనే ఉపయోగిద్దాం. వైదికమతంలోని చాతుర్వర్ణ వ్యవస్థలో బహుళ సంఖ్యాకులైన శూద్రులను, అతి శూద్రులను అన్ని హక్కులకు, అవకాశాలకు దూరం చేసింది. చదువుకు, సొంత ఆస్తికి మాత్రమే కాదు చేసిన కష్టానికి ప్రతిఫలం అడిగే హక్కు కూడా శూద్రునికి ఇవ్వలేదు. ఈ భూమండలంలోని అన్ని ఆస్తులకు బ్రాహ్మణుడే యజమాని అని మనుస్మృతి చెపుతుంది. కనుక ఏ వస్తువునైనా, ఎవరి కష్టానైనా తీసుకొనే అధికారం బ్రాహ్మణుడికి ఉంటుంది. చాతుర్వర్ణాల్లోని మిగతా మూడు వర్ణాలకు సేవ చేయడానికే శూద్రున్ని బ్రహ్మ సృష్టించాడు కనుక అతను ఆకలితో చావకుండా ఉండేందుకు అవసరమైన డబ్బునే కూలి కింద ఇవ్వాలి. మనుస్మృతి ఈ విషయం కూడా దాపరికం లేకుండా చెప్పింది.

నిజానికి మన దగ్గర శూద్రుల దేవుళ్లు లేరు. ఇండ్లలోకి వైదిక దేవుళ్లు చాలా ఆలస్యంగానే ప్రవేశించారు. ఆ పరిణామం కూడా సంస్కృతీకరణ ఉచ్చులో పడిపోవడమే. తమ కష్టంతో సంపదను సృష్టించే శూద్రులు ఈరోజు గొప్ప చదువులు చదవవచ్చు. పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయవచ్చు. పెద్ద పెద్ద పదవులను సమర్థతో నిర్వహించవచ్చు. అయినప్పటికీ వారి సామాజిక స్పృహ శిశుప్రాయంలోనే ఉంది. పురాణాల్లో, మనుస్మృతిలో తన స్థానం ఏమిటో గమనించలేని స్థితిలో శూద్రులు ఉండిపోవడానికి కారణం కూడా సంస్కృతీకరణపై వారికి పెరిగిన మోజే. తమకు ఆ శాస్త్రాలు నష్టాన్ని గమనించలేనంత స్థితిలోకి జారిపోవడమే దానికి కారణం. ఇదే విషయాన్ని వివరిస్తూ పూలే హెచ్చరిక చేశారు. బీజేపీ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం కూడా అదే. శూద్రుల ఇండ్లల్లో కర్మకాండ, పుట్టుక, చావులకు బ్రాహ్మణులను పిలిచేవారు కాదు. ఇప్పుడు ఆస్థితి కొంతవరకు మారింది. ఆ సందర్భాల్లో బ్రాహ్మణులను పిలిపించుకొంటే తమ సామాజిక హోదా పెరుగుతుందన్న భ్రమలో పడతారు. అంటే సంస్కృతీకరణ ఉచ్చులో పడటమే గదా?

> **తమ కష్టంతో సంపదను సృష్టించే శూద్రులు ఈరోజు గొప్ప చదువులు చదవవచ్చు. పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయవచ్చు. పెద్ద పెద్ద పదవులను సమర్థతో నిర్వహించవచ్చు. అయినప్పటికీ వారి సామాజిక స్పృహ శిశుప్రాయంలోనే ఉంది. పురాణాల్లో, మనుస్మృతిలో తన స్థానం ఏమిటో గమనించలేని స్థితిలో శూద్రులు ఉండిపోవడానికి కారణం కూడా సంస్కృతీకరణపై వారికి పెరిగిన మోజే. తమకు ఆ శాస్త్రాలు నష్టాన్ని గమనించలేనంత స్థితిలోకి జారిపోవడమే దానికి కారణం. ఇదే విషయాన్ని వివరిస్తూ పూలే హెచ్చరిక చేశారు. బీజేపీ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం కూడా అదే.**

ప్రముఖ ఉర్దూ, హిందీ రచయిత మున్షీ ప్రేంచంద్ స్త్రీ స్వాతంత్ర్యంపై ఎంతటి మహత్తర రచనలు చేశారో, రైతులపై కూడా అంతటి రచనలు చేశారు. రైతును ఎన్ని విధాలుగా దోచుకుంటారో చూపెట్టారు. అలాంటి గొప్ప నవల "గోదాన్" రైతును భూస్వామితో పాటు, గ్రామ పెద్దలు ఆచారాలు, సాంప్రదాయాలు రకరకాలుగా దోచుకొంటాయి. మరణశయ్యకు చేరుతాడు. రైతు నోట్లో గంగా జలం పోయమని రైతు భార్య బ్రహ్మణుడిని అర్థిస్తుంది. ఇంట్లో మిగిలి ఉన్న రూపాయి బిళ్లను తెచ్చి ఇదే మేమిచ్చే గోదానంగా భావించమని ప్రాధేయ పడుతుంది. బ్రాహ్మణుడు మంత్రాలు చదువుతూ గంగాజలం పోసి రైతును నేరుగా స్వర్గం వెళ్లే సౌకర్యం కల్పిస్తాడు. రైతు భార్య దిక్కులేనిది అవుతుంది. కమ్యూనిస్టు నాయకుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్, బెంగాలీ రచయిత శరత్ చంద్రతో పోల్చుతూ ప్రేంచంద్ గొప్ప రచయిత అని చెప్తారు. ఎందుకంటే శరత్‌లో కన్పించని వర్గ దృక్పథం ప్రేంచంద్‌లో ఉందంటాడు. రైతు కుటుంబం నుంచి వచ్చిన పూలే కూడా రైతు సమస్యలను, వాటికి పరిష్కారాలపై అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రైతుల స్థితిగతులపై షేత్కారాంచ అసుడ్ (సేద్యగాని చెర్నాకోల) పుస్తకం రాశారు. రైతు గురించి తపన పడిన సంఘ సంస్కర్త మనకు ఆ కాలంలో మరొకరు కన్పించరు.



ఆధునిక భారతంలోని సామాజిక సంస్కరణోద్యమాల్లో మొదట కనిపించేది బ్రహ్మ సమాజం. 1828లో బ్రహ్మ సమాజాన్ని స్థాపించారు. ఇది ప్రధానంగా బ్రాహ్మణుల్లోని దురాచారాలపై పోరాడింది. అనంతరం 1873లో జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ నెలకొల్పారు. సత్యశోధక్‌తో శూద్రులను అతి శూద్రులను చైతన్య పరచాలనే లక్ష్యంతో ఏర్పడిందది. ఆ కృషితో పురోగామి బ్రాహ్మణులు కూడా ఉన్నారు. ఈ సమాజ్ స్థాపించే ఆయనలో దేవుడి అస్తిత్వం పట్ల పూర్తి నమ్మకం లేదు. అందుకే తను నెలకొల్పిన సంస్థకు సత్య శోధక్ సమాజ్ అని పేరు పెట్టారు. ఆయన చేసిన రచనల్లో చాలా ప్రసిద్ధి పొందిన రచన గులాంగిరి. ఆ పుస్తకం ముగింపులో ఆయన దేవుడి అస్తిత్వంపై సందేహం వ్యక్తం చేశారు. అయితే ఆయన ప్రత్యేకతే ఏమిటంటే ఆ సందేహం నివృత్తిపై సమయం వెచ్చించలేదు. తన సమయాన్నంతా ఆయన శూద్రులు అతి శూద్రుల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పోరాడారు. భావజాల రంగంలోనే కాదు. బ్రాహ్మణ స్త్రీలు కూడా ఆయన దృష్టిలో శూద్రులే. బహుముఖ ప్రత్యక్ష పోరాటాలు చేశారు.

తెలుగు నేలలో గొప్ప సంస్కరణ ఉద్యమాన్ని నడిపిన కందుకూరి వీరేశలింగం 1905లో హితకారిణి సమాజం స్థాపించారు. ఆ సమాజ స్థాపనకు ముందునుండే నమ్మకాలపై పోరాడారు. వితంతు వివాహాలను ఒక ఉద్యమంగా జరిపారు. అయితే వీటి కోసం ఆయన శాస్త్ర ప్రమాణాలను వెతికారు. వితంతు వివాహన్ని ఏ శాస్త్రం నిషేధించిందో చెప్పాలని సవాలు చేశారు. కానీ పూలే దృక్పథం వేరు. ఆయన వేదాలు, పురాణాలు, మనుస్మృతి వంటి శాస్త్రాలన్నింటినీ తోసిపుచ్చారు. అవన్నీ బ్రాహ్మణులు తమ ఆధిపత్యం కోసం రాసుకున్నవేనన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకించే ఆయనకు బ్రాహ్మణుల పట్ల ద్వేషం లేదు. వితంతు వివాహాలపై నిషేధం, వారికి జుట్టు గొరికించడం వంటివి కేవలం బ్రాహ్మణ స్త్రీలకు సంబంధించినవి. శూద్రుల్లో ఆ ఆచారాలు ఎక్కడైనా అవి కనబడితే అది సంస్కృతీకరణ ప్రభావమే. కాగా వితంతువు లకు జుట్టు గొరగబోమంటూ క్షురకుల చేత సమ్మె చేయించిన చరిత్ర మనకు పూలే ఉద్యమంలో మాత్రమే కనిపిస్తుంది. వీరేశలింగం కంటే 40 ఏండ్ల ముందు పుట్టిన వాడు పూలే. కనుక ఆధునిక చరిత్రలో వితంతు వివాహాలకు ఆద్యుడుగా పూలేనే చెప్పుకోవాలి.

పూలే పూణే మున్సిపాలిటీకి కొంతకాలం ప్రభుత్వం నియమించిన చైర్మన్. అప్పటికి ఎన్నికలు అనేవి మనదేశంలో లేవు. బ్రిటిష్ పాలకులు ఇంపీరియల్, లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అలాగే ప్రావెన్సియల్ కౌన్సిళ్లకు మొదటిసారి 1920లో పరిమిత ఓటర్లతో ఎన్నికలు జరిపారు. పెద్ద పెద్ద ఆస్తిపరులు, ఉన్నత విద్యావంతులు వగైరాలు మాత్రమే ఓటర్లు. పేరుకు లెజిస్లేటివ్ బాడీలే అయినా వాటి హోదా రచ్చబండలకు మించలేదు ఆనాడు.

పూణే మున్సిపాలిటీలో శూద్రులను, అతిశూద్రులను కూడా సభ్యులుగా బ్రిటిష్ ప్రభుత్వం నియమించేది. మిలటరీ నేపథ్యం వల్ల అతిశూద్రుల్లో కొద్దిపాటి డొక్క శుద్ధి ఉండేది. శూద్రులు వేలిముద్రకే పరిమితం. చదువుకుంటే తప్ప శూద్రులకు సాధికారత రాదని పూలే భావించారు. మహిళలు బానిసలకు బానిసలన్న విషయం ఆయన అర్థం చేసుకున్నారు. కనుకే తన మొట్టమొదటి పాఠశాలను అతిశూద్ర బాలికల కోసం ఆరంభించారు.

దయానంద సరస్వతి 1875లో ఆర్య సమాజం స్థాపించారు. పూలే వల్ల వర్ణాశ్రమ ధర్మానికి కలగనున్న ప్రమాదాన్ని ఆయన సరిగ్గానే గ్రహించారు. కులం లేదు అంటూనే వర్ణాశ్రమ ధర్మాన్ని సురక్షితంగా కొనసాగించే ప్రయత్నం చేశారు. ఈ నాలుగు వర్ణాల్లో బ్రాహ్మణ వర్ణానిది అగ్రస్థానం అంటూ మనుస్మృతి చేసిన సూత్రీకరణ పై ఆయన యుద్ధం ప్రకటించలేదు.

గుణకర్మల చేత ఎవరైనా బ్రాహ్మణుడు కావచ్చని అతుకు బొతుకు లేని సిద్ధాంతం చెప్పారు. తద్వారా బ్రాహ్మణాధికృతను కాపాడారు. దళితులు ఇతర వెనుకబడిన కులాలవారు కూడా ఒక దశలో ఆర్య సమాజం వైపు ఆకర్షితులయ్యారు. ఆర్య సమాజం కులరహిత సమాజం కోసం పోరాడుతుందని భావించారు. మహాత్మా గాంధీ కూడా కులంతో నిమిత్తం లేని హిందూమతం కావాలన్నాడు తప్ప కుల వ్యవస్థను సంరక్షించే శాస్త్రాలను ఖండించలేదు. గుడుల్లో బ్రాహ్మణేతరులను అర్చకులుగా నియమించాలన్న డిమాండ్ వచ్చినప్పుడు గాంధీజీ కల్పించా లని చెప్పలేదుగా అని కొందరన్నారు. ఆయన దేవాలయాల్లో హరిజనుల ప్రవేశం డిమాండ్ చేశారు తప్ప బ్రాహ్మణేతరులను అర్చకులుగా నియమించాలని చెప్పలేదని అన్నారు.

దండల పెండ్లిళ్లకు కూడా పూలే ఆద్యుడిగా కనిపిస్తాడు. తన దత్తత కుమారుడు డాక్టర్ యశ్వంత్‌కు దండల పెండ్లి చేశారు. శూద్రులు, అతిశూద్రుల తమ ఇండ్లలో జరిగే శుభ అశుభ కార్యాలకు, బ్రాహ్మణ పురోహితులను రప్పించడమెందుకు? అర్థంగాని సంస్కృత మంత్రాలెందుకు? అని ప్రశ్నించేవారు. వైదికమతంలోని ఆచారాలు, సాంప్రదాయాలు కష్టజీవులైన శూద్రులను దోచుకోవడానికే నని పూలే ధృడ అభిప్రాయం. ఏప్రిల్ 11న పూలే జయంతి ఈ దశలో సనాతనధర్మ సిద్ధాంతంపేరుతో కష్టజీవులను ఏమార్చే రాజకీయాలను ఓడించి, దూరం పెట్టడమే పూలేకు సరైన నివాళి అవుతుంది. మహాత్మా పూలే హెచ్చరికను ఇప్పుడైనా అర్థం చేసుకొందాం.

(నేడు మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి)

> **దళితులు ఇతర వెనుకబడిన కులాలవారు కూడా ఒక దశలో ఆర్య సమాజం వైపు ఆకర్షితులయ్యారు. ఆర్య సమాజం కులరహిత సమాజం కోసం పోరాడుతుందని భావించారు. మహాత్మా గాంధీ కూడా కులంతో నిమిత్తం లేని హిందూమతం కావాలన్నాడు తప్ప కుల వ్యవస్థను సంరక్షించే శాస్త్రాలను ఖండించలేదు. గుడుల్లో బ్రాహ్మణేతరులను అర్చకులుగా నియమించాలన్న డిమాండ్ వచ్చినప్పుడు గాంధీజీ కల్పించాలని చెప్పలేదుగా అని కొందరన్నారు. ఆయన దేవాలయాల్లో హరిజనుల ప్రవేశం డిమాండ్ చేశారు తప్ప బ్రాహ్మణేతరులను అర్చకులుగా నియమించాలని చెప్పలేదని అన్నారు.**

పంజాబ్, హర్యానాల్లో బీజేపీకి నో ఎంట్రీ!

లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీని పంజాబ్, హర్యానాలో రైతులు గట్టిదెబ్బ కొట్టే సూచనలు కనపడుతున్నాయి. ముఖ్యంగా నూతన సాగు చట్టాల ఎపిసోడ్ నుంచి కమలం పార్టీ రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. మోడీ సర్కార్ హామీలతో ఏడాది పాటు సాగిన రైతాంగ ఉద్యమాన్ని నడిపిన అన్నదాతలు ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో కేంద్రం మోసం చేసింది. డిమాండ్ల సాధనకు చేపట్టిన ఢిల్లీ చలో ఉద్యమానికి అడ్డంకులు సృష్టించింది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తగిన విధంగా బుద్ధి చెబుతామని పంజాబ్, హర్యానా రైతులు హెచ్చరిక చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థులను ఓడించాలని, రైతు సంఘాల నేతలు ప్రజలకు పిలుపునిచ్చారు. వారు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో నల్లజెండాలతో నిరసన తెలుపుతున్నారు. రైతు సమస్యలపై రామబాణాల్లాంటి ప్రశ్నలను సంధిస్తున్నారు. మినిమం సపోర్ట్ ప్రైజ్ (ఎంఎస్పీ)కి చట్టబద్ధత,రైతు రుణాలమాఫీ వంటి అంశాలే కీలకంగా నినదిస్తున్నారు. ఇప్పటికే పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని పలు గ్రామాల్లోకి బీజేపీ నేతల ప్రవేశాన్ని నిషేధం విధించి వారి రాకను అడ్డుకుంటున్నారు.



"రైతులను ఢిల్లీలోకి రానివ్వలేదు. అలాంటప్పుడు మా గ్రామాల్లోకి బీజేపీ నేతలు ఎలా ప్రవేశిస్తారు? అని ప్రశ్నిస్తూ, వారి రాకపై నిషేధాన్ని విధిస్తున్నాం" అని రైతులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఇటీవల "ఢిల్లీ చలో ఆందోళన కార్యక్రమం"లో పంజాబ్ సరిహద్దుల్లో మరణించిన యువ రైతు శుభకరణ్‌కు నివాళిగా అనేక గ్రామాల్లో బ్యానర్లు ఏర్పాటు చేశారు. "నేను చేసిన తప్పేమిటి? మీ (కేంద్ర ప్రభుత్వం) హామీలను గుర్తు చేయడానికి ఢిల్లీ రావాలనుకుంటున్నాను" అని అందులో రాసి ఉంది. రైతు ఉద్యమంలో బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించడం పట్ల తీవ్ర అసహనంగా ఉన్నారు. ఇప్పటికీ లంకింపూర్‌ఖేరీ బాధితులకు న్యాయం చేయలేదని, అజయ్ మిశ్రాను కేంద్ర క్యాబినెట్లో ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. రైతులపై పెట్టిన కేసులను ఎందుకు ఉపసంహరించు కోలేదని, కార్పొరేట్లకు అప్పులను మాఫీ చేస్తున్న మీరు రైతు రుణాలను ఎందుకు మాఫీ చేయడం లేదని అడుగుతున్నారు. అమలు చేయబోమని హామీ ఇచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో ఎందుకు ప్రవేశపెట్టారని బహిరంగంగానే ప్రశ్నలు సంధిస్తున్నారు. 'కాలుష్య చట్టం' పరిధి నుంచి వ్యవసాయాన్ని ఎందుకు మినహాయించలేదని, భాక్రా, పాంగ్ డ్యాములను పంజాబ్ నుంచి ఎందుకు లాక్కున్నారని ప్రచారంలో వారు నిలదీస్తున్నారు. ఇలాంటి ప్రశ్నలను పంజాబ్, హర్యానా రైతులు బీజేపీపైకి ఎక్కుపెట్టారు. భారత దేశ రైతులు, రైతు సంఘాలు, ప్రజాస్వామిక వాదులు కూడా న్యాయమైన రైతు సమస్యలను పరిష్కరించి, రైతు ప్రశ్నలకు మోడీ జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

- డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

సామాజిక 'విప్లవ జ్యోతి'

ఆయన జీవితం ఒక దార్శనికం
బడుగు బలహీన వర్గాలకు ఆశాదీపం
భారతదేశ పునాదిలో
అగ్రకులాల ఆధిపత్యాన్ని
ప్రశ్నించిన గొప్ప ఆలోచనాపరుడు
అంటరానితనం, కుల వివక్షలపై
అలుపెరగక పోరాడిన యోధుడు
స్త్రీ విద్య కోసం పూలే చేసిన కృషి
అనన్య సామాన్యం, అనితర సాధ్యం
నవభారత నిర్మాణానికి నాంది పలికిన
నాయకుడు ఆయన
సామాజిక అసమానతలపై
ఉద్యమించిన విప్లవకారుడు
బడుగు, బలహీన వర్గాలను
చైతన్యపరిచిన విప్లవ జ్యోతి
పూలే పోరాట స్ఫూర్తికి
డా.బి.ఆర్ అంబేద్కర్
తన గురువుగా ప్రకటించుకున్నాడు
అందుకే పూలే ప్రజలకు మహాత్ముడయ్యాడు
ఇప్పటికీ, ఎప్పటికీ ఆ మహాత్ముని జీవితం
ఎన్నో పాఠాలను నేర్పుతూనే ఉంది
మనం చీకట్లో నుంచి వెలుగులోకి
రావాలని కోరుకున్న మహానుభావుడు
ఆయన జీవితం నవ సమాజానికి ఆదర్శం
మతం మతోన్మాదంలా
మారుతున్న క్రమంలో
పూలే ఆచరించిన సిద్ధాంతాలు
నేడు అవసరం

- పింగళి భాగ్యలక్ష్మి
9704725609

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి- ఇ.డి కోరలు పీకాలి

లోక్‌సభ ఎన్నికలకు సీపీఐ(ఎం) విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక భారత ప్రజాస్వామ్యం, పౌరుల ప్రాథమిక హక్కులపై కీలకమైన ప్రభావాన్ని చూపించగల ముఖ్యమైన అంశాన్ని లేవనెత్తింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి)-మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పి.ఎం.ఎల్.ఎ) పరిధి కింద ఆ సంస్థ పని చేసే తీరుకు సంబంధించిన అంశమే అది."చట్ట దుర్వినియోగం జరగకుండా నివారించేందుకుగానూ పిఎంఎల్ఎ స్థానంలో అనువైన మరో చట్టాన్ని తీసుకురావాలి. ఇ.డి తన చట్టాన్ని అమలు చేసే అధికారాలను తొలగించాలి." అని సీపీఐ(ఎం) ఎన్నికల ప్రణాళిక పేర్కొంటోంది. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షాల హక్కులను పరిరక్షించాలంటే సకాలంలో తీసుకోవాల్సిన అత్యంత అవసరమైన ప్రిస్క్రిప్షన్ ఇది. డజన్ల సంఖ్యలో ప్రతిపక్షాల నేతలను లక్ష్యంగా చేసుకోవడానికి పిఎంఎల్ఎను ఇ.డి ఎలా ఆయుధంగా మలుచుకుందో మనం చూశాం. ఎన్నికల నేపథ్యంలో, ముఖ్యమంత్రులు హేమంత్ సోరెన్, అరవింద్ కేజ్రీవాల్‌లను పిఎంఎల్ఎ నిబంధనలు ఉపయోగించే ఇ.డి అరెస్టు చేసింది.పిఎంఎల్ఎ చట్టం పూర్తిగా తన పూర్వపు ప్రయోజనం నుండి మారి కొత్త రూపాన్ని సంతరించుకుంది. 2005లో మొదటగా దీన్ని ఆమోదించారు. మాదకద్రవ్యాల ద్వారా ఆర్జించిన ధన దుర్వినియోగాన్ని సమర్థవంతంగా నివారించేందుకు అన్ని సభ్య దేశాలు అనువైన చట్టాలను రూపొందించుకోవాలని కోరుతూ 1998లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానానికి ప్రతిస్పందనగా ఈ చట్టాన్ని రూపొందించారు.

అయితే, ఇన్నేళ్ళ కాలంలో అనేక సవరణల ద్వారా పిఎంఎల్ఎ పరిధిని విస్తరిస్తూ వచ్చారు. 2013లో యుపిఎ ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది. కానీ అత్యంత నిరంకుశమైన నిబంధనలన్నీ 2018లో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మాదకద్రవ్యాల ద్వారా, ఇతర సంబంధిత నేరాల ద్వారా ఆర్జించిన ధనాన్ని దుర్వినియోగం చేయకుండా తీసుకువచ్చిన ఈ చట్టానికి వరుస సవరణల ద్వారా షెడ్యూల్‌లో చేర్చుకుంటూ వచ్చిన వివిధ రకాలైన ఇతర నేరాలను కలుపుకుంటూ ఈ చట్టాన్ని విస్తరించారు. ఇండియన్ పీనల్ కోడ్, ఇతర చట్టాల కింద పేర్కొన్న నేరాలన్నీ పిఎంఎల్ఎ కింద పేర్కొన్న నేరాల షెడ్యూల్‌లో భాగంగా మారాయి. దీంతో, మాదకద్రవ్యాల ఆర్జనతో లేదా మనీ లాండరింగ్‌తో ఏ విధంగానూ సంబంధం లేని పలు నేరాల దర్యాప్తుకు అవసరమైన అపారమైన అధికారాలను ఇ.డి సమకూర్చుకుంది.



> **పాలక పార్టీ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడం, వారిని వెంటాడడానికి మాత్రమే ఇడి పాత్ర పరిమితం కాలేదు. ఇటీవల ఎన్నికల బాండ్ల పథకానికి సంబంధించి వెల్లడైన కొన్ని విషయాలను పరిశీలిస్తే దీంట్లోని చీకటి కోణం బట్టబయలైంది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి నిధులను సమకూర్చేందుకు వ్యాపారవేత్తలను, కంపెనీలను బెదిరించడానికి, వారిని వేధించడానికి ఇ.డిని ఉపయోగించుకున్నారు. ఒక ప్రభుత్వ సంస్థను ఇలా బ్లాక్‌మెయిల్‌కు, బలవంతపు వసూళ్ళకు, దోపిడీకి దారుణంగా ఉపయోగించినందున ఇందుకు పాల్పడిన వారిని క్రిమినల్ నేరాల కింద ప్రాసిక్యూట్ చేయాలి. అందువల్ల, ఎన్నికల ప్రణాళికలో సీపీఐ(ఎం) చేసిన ప్రతిపాదన చాలా సహేతుకంగా, అనుగుణంగా వుంది. మొదటగా, పిఎంఎల్ఎను రద్దు చేయాల్సి వుంది. తర్వాత కొత్త చట్టాన్ని రూపొందించాలి.**

పిఎంఎల్ఎలోని అత్యంత అభ్యంతరకరమైన అంశమేమంటే బెయిల్ నిబంధన. ఒక వ్యక్తి దోషి అని రుజువయ్యేంతవరకు ఆ వ్యక్తిని నిర్దోషిగానే భావించాల్సి వుంటుందన్నది క్రిమినల్ లా లోని ప్రాథమిక సూత్రం. కానీ, చట్టంలోని 45వ సెక్షన్ ప్రకారం నిందితుడు నిర్దోషి అని న్యాయమూర్తి సంతృప్తి చెందితేనే బెయిల్ ఇవ్వాలి. అందువల్ల, తాను నిర్దోషినని రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే వుంటుంది. దురదృష్టవశాత్తూ, జస్టిస్ ఖాన్‌విల్కర్ నేతృత్వంలోని సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఈ చట్టం కింద చేసిన సవరణలన్నింటినీ సమర్ధించింది. దాంతో చట్టం మరింత నిరంకుశంగా మారింది.ప్రభుత్వ ఉద్యోగుల ముడుపులు లేదా ఇతర అవకతవకలకు సంబంధించిన నేరాలకు అవినీతి నిరోధక చట్టం వుంది. ఈ చట్టం కింద నేరాలను కూడా పిఎంఎల్ఎ షెడ్యూల్‌లోకి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన రాజకీయ నేతలు, మంత్రులను ఈ నిరంకుశ చట్ట నిబంధనలను ఉపయోగించి అరెస్టు చేయడానికి ఇడికి ఇది అవకాశమిచ్చింది. సాధారణంగా అవినీతి నిరోధక చట్టం కింద కేసుల దర్యాప్తును సిబిఐ చేపట్టాలి, కానీ ఇప్పుడు వాటిని ఇ.డి చేపడుతోంది. క్రిమినల్ కుట్ర, హత్యాయత్నం, బలవంతపు వసూళ్ళు, కిడ్నాపింగ్ ఇలా ఇండియన్ పీనల్ కోడ్ కిందకు వచ్చే పలు నేరాల దర్యాప్తులో ఇడి జోక్యం చేసుకోగలుగుతోంది. సమాచార సాంకేతిక చట్టం, ఇతర చట్టాల పరిధిలోకి వచ్చే నేరాలపై కూడా ఇదే చర్యలు తీసుకోగలుగుతోంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవిన్యూ విభాగం కింద ఒక సంస్థగా పని చేసే ఇ.డి, ఇప్పుడు ప్రభుత్వానికి చట్టం లేని ఒక ఆయుధంగా మారిపోయింది. పైగా సిబిఐకి ఢిల్లీ పోలీసు చట్టం వర్తించే మాదిరిగా దీనికి ఎలాంటి నిబంధనావళి కూడా లేదు. ఇందుకు పిఎంఎల్ఎకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. సిబిఐలో పోలీసు అధికారులు వుంటారు, కానీ ఇడిలో అధికారులందరూ కూడా ఇండియన్ రెవిన్యూ సర్వీస్‌లో లేదా ఇతర సివిల్ సర్వీసెస్‌లో పనిచేసేవారే కావడం గమనార్హం. అందువల్ల పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఇ.డి అధికారులు ఎదుర్కొనరు. ఉదాహరణ చెప్పాలంటే, ఇ.డి అధికారి రికార్డు చేసిన నిందితుడి స్టేట్‌మెంట్‌ను కోర్టులో ప్రవేశపెట్టవచ్చు, కానీ ఐపిసి నిబంధనల మేరకు పనిచేసే పోలీసు అధికారి ఆలా చేయలేరు. వాస్తవానికి, సుప్రీం కోర్టు కూడా తన తీర్పులో దీన్ని సమర్ధించింది. వారు పోలీసు అధికారులు కారంటూ ఇ.డి అధికారులకు గల ఈ అధికారాన్ని సమర్ధిం చింది.

పాలక పార్టీ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడం, వారిని వెంటాడడానికి మాత్రమే ఇ.డి పాత్ర పరిమితం కాలేదు. ఇటీవల ఎన్నికల బాండ్ల పథకానికి సంబంధించి వెల్లడైన కొన్ని విషయాలను పరిశీలిస్తే దీంట్లోని చీకటి కోణం బట్టబయలైంది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి నిధులను సమకూర్చేందుకు వ్యాపారవేత్తలను, కంపెనీలను బెదిరించడానికి, వారిని వేధించడానికి ఇ.డిని ఉపయోగించుకున్నారు. ఒక ప్రభుత్వ సంస్థను ఇలా బ్లాక్‌మెయిల్‌కు, బలవంతపు వసూళ్ళకు, దోపిడీకి దారుణంగా ఉపయోగించినందున ఇందుకు పాల్పడిన వారిని క్రిమినల్ నేరాల కింద ప్రాసిక్యూట్ చేయాలి. అందువల్ల, ఎన్నికల ప్రణాళికలో సీపీఐ(ఎం) చేసిన ప్రతిపాదన చాలా సహేతుకంగా, అనుగుణంగా వుంది. మొదటగా, పిఎంఎల్ఎను రద్దు చేయాల్సి వుంది. తర్వాత కొత్త చట్టాన్ని రూపొందించాలి.

మాదకద్రవ్యాల ద్వారా ఆర్జించిన ధనం దుర్వినియోగం కాకుండా, అంతర్జాతీయ పర్యవసానాలు కలిగిన మనీ లాండరింగ్‌ను ఆ కొత్త చట్టం కఠినంగా ఎదుర్కొనాలి.ఇక రెండోది, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోరలు పీకివేయాలి. దర్యాప్తు చేసే, చట్టాన్ని అమలుచేసే అధికారాలు కలిగిన సంస్థగానే దీన్ని వుంచాలి. రెవెన్యూ శాఖకు సంబంధించిన ఒక విభాగంగా మాత్రమే ఇది పని చేయాలి. మాదకద్రవ్యాల అక్రమార్జన, అంతర్జాతీయ మనీ లాండరింగ్‌ను ట్రాక్ చేయడమనేది రెవెన్యూ శాఖ కర్తవ్యంగా వుండాలి. తాను సేకరించిన ఇంటెలిజెన్స్, సమాచారాన్ని సిబిఐ వంటి సంబంధిత లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలకు చర్యలు తీసుకునే నిమిత్తం అందచేయాలి.దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలంటే ఈ రెండు కర్తవ్యాలు చేపట్టడం తప్పనిసరి.

(ఏప్రిల్3 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సీఎంవా.. చెడ్డి గ్యాంగ్ సభ్యుడివా..

- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

'వరి పంటకు రూ.500 బోనస్, హామీల అమలు కోసం అడిగితే సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారు. నీవు సీఎంవా లేక చెడ్డి గ్యాంగ్ సభ్యుడివా' అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో గల గణేష్ గడ్డ దేవాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డితో కలిసి ప్రచార రథాలకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మోసపు మాటలు, అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. ప్రజలను మోసం చేశారన్నారు. పాల పొంగులా కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు వెలుగులోకి వచ్చిందన్నారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో చెల్లని రఘునందన్‌రావు ప్రస్తుతం పటాన్‌చెరులో ఎలా చెల్లుతాడు అంటూ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి విద్యావంతుడైన వెంకట్రామిరెడ్డినే గెలిపించాలని కోరారు. తద్వారా స్థానిక సమస్యలపై పార్లమెంట్‌లో బలంగా తన గళం వినిపిస్తాడన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- 60 గొర్రె పిల్లలు మృత్యువాత

నవతెలంగాణ-మనూర్

సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని బెల్లపూర్‌లో దత్తాత్రేయ మఠం దగ్గర బుధవారం ఉదయం గొర్రెపిల్లలపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 60 గొర్రెపిల్లలు మృత్యువాతపడ్డాయి. ఘటనా స్థలాన్ని రాష్ట్ర గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు బాపు మాలశెట్టి యాదవ్ పరిశీలించి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ విషయాన్ని ఖేడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి.. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మెన్‌గా పొన్నం అశోక్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్‌టీఐ చైర్మెన్‌గా పొన్నం అశోక్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం కాంగ్రెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తనను లీగల్ సెల్ చైర్మెన్‌గా నియమించినందుకు ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

అన్నపూర్ణ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - హైదరాబాద్

మల్లాపూర్‌లోని అన్నపూర్ణ కాలనీ ఇంటి యజమానుల సంఘానికి నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు పి. నరసింహా గౌడ్, ప్రధాన కార్యదర్శి బి. సంజయ్ నాయక్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభు దాస్ కాలనీ సంఘం సలహాదారులు బోనాల శ్రీనివాస్ రావు, కేశవరం ఆంజనేయులు, ఇతర కాలనీ వాసులు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పండాల నర్సింహా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, విజయ్ కుమార్, ట్రెజరర్ చంద్రశేఖర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ సంజయ్ నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజలింగం , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన బాంధవుడు పూలే

- మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



(ఫైల్)

బహుజన బాంధవుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి (ఏప్రిల్ 11) సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, దేశానికి ఆయన అందించిన సమ సమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. సబ్బండ వర్గాలకోసం తమ పదేండ్ల పాలనలో అమలు చేసిన పాలనా కార్యక్రమాలను తత్ఫలితంగా చోటు చేసుకున్న సామాజిక ప్రగతి కార్యాచరణను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో, వెకబడిన సమాజంగా తెలంగాణను చూశారనీ, ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం నూతన రాష్ట్రంలో ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మాపూలే స్ఫూర్తి ఇమిడివున్నదని కేసీఆర్ తెలిపారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలయిన పథకాలు కార్యాచరణ, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసి అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందని చెప్పారు. అదే స్ఫూర్తి కార్యాచరణ కొనసాగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ బహుజన కులాలు అన్ని రంగాల్లో సమానత్వం సాధించేలా కృషి చేయడమే పూలేకు మనమర్పించే ఘన నివాళి అన్నారు.

రేసులోకి 'రాయల'

- ఇంకా వీడని కాంగ్రెస్ ఖమ్మం టిక్కెట్ పీటముడి
- స్థానికేతరులకు టిక్కెట్ వార్తలతో పార్టీపై శ్రేణుల ఒత్తిడి
- ముగ్గురు మంత్రులతోనూ సాన్నిహిత్యం.. వివాదరహితుడన్న పేరు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపికలో జాప్యంతో సునాయాసంగా నెగ్గే స్థానాన్ని ఆ పార్టీ జఠిలం చేసుకుంటుందనే టాక్ నడుస్తోంది. మరో వారం రోజుల్లో నామినేషన్ల ఘట్టం మొదలు కానుంది. గట్టిగా ప్రచారం చేసినా పట్టుమని నెలరోజుల సమయం కూడా లేదు. స్థానికేతరుడు, జిల్లా ప్రజలకు పెద్దగా పరిచయం లేని కొత్త అభ్యర్థి అయితే ప్రత్యర్థులు పుంజుకునే అవకాశం ఉన్న దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని వ్యక్తికే టిక్కెట్ ఇవ్వాలని పార్టీ శ్రేణుల నుంచి అధిష్టానంపై ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో రాయల నాగేశ్వరరావు పేరు ట్రోల్ అవుతోంది. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికలో భాగంగా దరఖాస్తులను పార్టీ ఆహ్వానించింది. ఖమ్మం నుంచి రాయల నాగేశ్వరరావు కూడా దరఖాస్తు చేశారు. దాదాపు 15-20 ఏండ్లుగా పార్టీకి విధేయుడిగా ఉంటున్నాడన్న పేరు ఉండటంతో ఆయనను ఎందుకు పరిశీలించకూడదనే యోచన పార్టీ నాయకత్వం వైపు నుంచి వస్తున్నట్టు సమాచారం.

ముగ్గురు మంత్రులతోనూ సాన్నిహిత్యం



ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో రాయల నాగేశ్వరావుకు సత్సంబంధాలు ఉన్నాయి. పార్టీకి విధేయుడు, వివాదరహితుడు కావడం ఆయనకు ప్లస్ పాయింట్ అని తెలుస్తోంది. గత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బలం లేకపోయినప్పటికీ బరిలో నిలిచి గట్టిపోటీ ఇచ్చారు. మంత్రులు తుమ్మల, పొంగులేటి లాంటి బలమైన నేతల కోసం ఆయన టిక్కెట్ త్యాగం చేసిన సందర్భాలున్నాయి. మరో మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రజాప్రస్థానం పాదయాత్రను విజయవంతం చేయడంలో రాయల తోడ్పాటు ఉందనే ప్రచారం కూడా ఉంది. సామాజిక కోణంలో ఓ మీడియా అధినేత వైపు నుంచి కూడా ఖమ్మం సీటు విషయంలో ఒత్తిడి ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పొంగులేటి హామీ మేరకు నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గానూ రాయలకు పదవి ఇప్పించారు. మంత్రుల కుటుంబీకులకు కాని పక్షంలో రాయల పేరు ఆ పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది. ఇప్పటికీ చాలా పేర్లు వచ్చినా చివరికి ఎవరిని ఖరారు చేసేది కాంగ్రెస్ అధిష్టానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది.

ఇప్పటికే చర్చ..!

టీపీసీసీ బాధ్యతల్లో ఉన్న రాయల నాగేశ్వరరావుతో ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారని సన్నిహితుల ద్వారా సమాచారం. టికెట్లపై చర్చల ప్రారంభంలోనే ఏ మేరకు డబ్బులు పెట్టగలరు? ఆర్థిక స్థితిగతులపై చర్చించినట్టు చెబుతున్నారు. అయితే అప్పట్లో ముగ్గురు మంత్రుల కుటుంబీకులు ఆశావహులుగా ఉన్నారు. ఇప్పటికే వారిలో ఒకరిద్దరికి స్పష్టతనిచ్చినా ఇంకా ఒక్కర్ని కాదనలేని పరిస్థితి ఉంది. తమ కుటుంబీకులకు టిక్కెట్ రాదనుకుని నిర్ధారణకు వచ్చిన ఇద్దరు మంత్రులు వేర్వేరు పేర్లను అధిష్టానం ముందు ఉంచుతున్నారు. బయటి నుంచి మరో అభ్యర్థిని తీసుకొస్తే కొత్త సమస్యలు వచ్చే ఆస్కారం ఉందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిధిలోని నాయకుల్లో ముగ్గురు మంత్రులతోనూ అన్యోన్యత ఉన్న నేతను ఎంపిక చేయాల్సి వస్తే బెటర్ ఆప్షన్‌గా రాయల పేరు ఆ పార్టీలో కొందరి నుంచి వినిపిస్తోంది. ఒకవేళ మంత్రుల కుటుంబ సభ్యులకు ఇవ్వకపోతే రాయలకే ఎక్కువ అవకాశాలున్నాయని అంటున్నారు.

సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- చేనేత, టెక్స్‌టైల్ శాఖ కమిషనర్ అలుగు వర్షిణికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



వస్త్రాల తయారీకి ఆర్డర్లు ఇస్తామనీ, బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను చెల్లించడంతో పాటు రూ.18 కోట్ల యారన్ సబ్సిడీ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీని వెంటనే అమల్లోకి తీసుకొచ్చి మాట నిలబెట్టుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో చేనేత, టెక్స్‌టైల్ శాఖ కమిషనర్ అలుగు వర్షిణికి తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్, జేఏసీ సమన్వయకర్తలు మూషం రమేశ్, పంతం రవి, మంచె శ్రీను, మండల సత్యం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణం, సిరిసిల్ల రవి, గోలి వెంకటరమణ గోవింద్ రవి, గుండు రమేశ్, దామోదర్ సిరిమల్ల సత్యం, నక్క దేవదాస్, దేవేందర్, ఎ.శంకర్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ నేతృత్వంలోని బృందం కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. మూడు నెలలుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని, రోడ్డున పడి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, కార్మికుల కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేసిన ధర్నాలు, రాస్తారోకోలు, నేతన్న గర్జన పేరుతో చేసిన పాదయాత్ర గురించి వివరించారు. సిరిసిల్లలో జేఏసీ నేతలతో చర్చల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. జేఏసీ నేతలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని కమిషనర్ వర్షిణి హామీనిచ్చారు.

కేసీఆర్ చెడ్డీ గ్యాంగ్ లీడర్

- కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అందులో సభ్యులు : కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సంచరిస్తున్న చెడ్డీ గ్యాంగ్ లీడర్ కేసీఆరేననీ, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత ఆ గ్యాంగ్‌లో సభ్యులుగా ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేతలు నోటికొచ్చినట్టు మాట్లాడితే తాటతీస్తాం...జాగ్రత్త అని హెచ్చరించారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబమే పెద్ద చెడ్డీ గ్యాంగ్ అని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రామ్మోహన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. చెడ్డీ గ్యాంగ్ అర్ధరాత్రి దొంగతనాలు చేస్తే కేసీఆర్ గ్యాంగ్ పట్టపగలు రాష్ట్రాన్ని దోచుకున్నదని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ రావు కూడా సీఎం రేవంత్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అడ్డదిడ్డంగా కమిషన్లు బొక్కి ఆ డబ్బు మదంతో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే కాళేశ్వరంలో హరీశ్‌రావు బాగోతం బయటపడబోతున్నదని హెచ్చరించారు.

కన్నీటి వీడ్కోలు

- రాజీవ్‌రతన్ అంత్యక్రియలు పూర్తి
- హాజరై శ్రద్ధాంజలి ఘటించిన సీఎం
- సీఎస్, డీజీపీ, పలువురు ఐపీఎస్ అధికారులు, ప్రముఖుల రాక

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి



రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్(డీజీ) రాజీవ్‌రతన్ అంత్యక్రియలు బుధవారం అధికార లాంఛనాలతో మాదాపూర్‌లోని మహాప్రస్థానంలో ముగిశాయి.

మంగళవారం రాజీవ్‌రతన్ గుండెపోటుతో హఠాన్మరణానికి గురైన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం వరకు ఏఐజీ ఆస్పత్రిలో ఉన్న ఆయన భౌతిక కాయాన్ని ఉంచి తర్వాత అంత్యక్రియల కోసం ఆయన నివాసానికి తీసుకెళ్లారు. అక్కడ వారి వంశ ఆచారం ప్రకారం కుటుంబసభ్యులు కర్మకాండ పూర్తి చేశాక ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో రాజీవ్‌రతన్ భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని మహాప్రస్థానానికి తరలించారు.

భౌతిక కాయం వెంట పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు, విజిలెన్స్ విభాగానికి చెందిన ఆఫీసర్లతో పాటు ప్రముఖులు వాహనాలలో అనుసరించారు. మహాప్రస్థానంలో అంత్యక్రియలకు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారీ, రాష్ట్ర డీజీపీ రవిగుప్తా హాజరై భౌతిక కాయానికి చివరి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, సాయుధ బలగాలు భౌతిక కాయానికి సెల్యూట్ చేసి గౌరవ సూచకంగా మూడు సార్లు గాల్లో కాల్పులు జరిపారు. రాజీవ్‌రతన్ కుమారుడు తన తండ్రి చితికి నిప్పంటించారు. ఈ సందర్భం గా భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చటం అక్కడున్న బంధువులకు కష్టసాధ్యమైంది.

రోడ్డుపై ద్విచక్రవాహనాలు ఆపిన ఆకతాయిలు

- ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికులపై దాడి



నవతెలంగాణ-జూలూరుపాడు

ఆకతాయిల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తున్నారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు ఆపిన ఆకతాయిలను ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికులపై దాడి చేశారు. ఈ ఘటన బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామంలో జరిగింది. గ్రామ ప్రధాన రహదారిపై కొందరు ఆకతాయిలు ద్విచక్ర వాహనాలను ఆపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం ఆర్టీసీ బస్సు డ్రైవర్ శ్రీనివాస్ రోడ్డుపై ద్విచక్ర వాహనాలను ఎందుకు నిలిపారు.. వచ్చిపోయే వారికి ఇబ్బంది కలుగుతుంది కదా అని ప్రశ్నించినందుకు ఆకతాయిలు బస్సులోకి ప్రవేశించి నానా హంగామా చేశారు. డ్రైవర్‌పై దాడికి దిగారు. ప్రయాణికులు వారిస్తున్నా వినకుండా వారిపైనా దాడి చేసి, ఓ ప్రయాణికుడి చొక్కా చించారు. బస్సు అద్దాలనుయ పగలగొట్టారు. విషయం తెలుసుకున్న జూలూరుపాడు ఎస్ఐ జీవన్ రాజ్ ఘటన స్థలానికి చేరుకొని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, నలుగురు యువకులను స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలి ఆత్మహత్యాయత్నం

- సహ ఉద్యోగుల వేధింపులే కారణం..!

నవతెలంగాణ-ఖానాపురం



సహఉద్యోగుల వేధింపులు తాళలేక ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయురాలు దోమల నివారణ మందు (ఆల్‌ఔట్ రిఫిల్ లిక్విడ్) తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నారు. ఈ ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్లో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హారిక పది సంవత్సరాలుగా మోడల్ స్కూల్లో సైన్స్ ఉపాధ్యాయురాలిగా విధులు పనిచేస్తున్నారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పత్రికల్లో రావడంతో.. హారికను ప్రిన్సిపాల్ తన ఛాంబర్‌కు పిలిపించి.. ఉన్నతాధికారులు వివరణ కోరారని సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. ఈ దీంతో తాను విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మీ (ప్రిన్సిపాల్) ఆదేశాల మేరకు తీర్మానాలు తయారు చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు, భాగస్వామ్యం గురించి ఫోన్‌లో సంప్రదిస్తున్న సమయంలో కొందరు సాటి ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా ఫొటోలు తీసి పత్రికలకు పంపించి అభాసుపాలు చేశారని కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం హారిక దోమల నివారణ మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గమనించిన సహ ఉద్యోగులు వెంటనే నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేటలోని రాజేంద్రప్రసాద్ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిసింది. ఈ ఘటనపై మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్‌ను వివరణ కోరగా.. పాఠశాలలో కొందరు ఉద్యోగులు కొన్ని ఫొటోలు తీసి విలేకరులకు పంపించడంతో.. వార్తాపత్రికలలో ఉద్యోగం పట్ల హారిక అలసత్వం వహిస్తున్నట్టు వార్తలు వచ్చాయని తెలిపారు. ఆ వార్తలపై ఉన్నతాధికారులు వివరణ కోరినట్టు ప్రిన్సిపాల్ చెప్పారు. బుధవారం ఉదయం హారికను పిలిచి అడిగినట్టు చెప్పారు. కావాలని సహ ఉద్యోగులు తనపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ.. వేధింపులకు గురి చేస్తున్నట్టు హారిక చెప్పారని, కానీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివరణ ఇవ్వాలని చెప్పినట్టు తెలిపారు. వివరణ ఇస్తానని వెళ్లిన హారిక ఆ తర్వాత ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

- సీఎం రేవంత్, ఆంధ్రజ్యోతిపై చర్య తీసుకోవాలని వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తుక్కుగూడ కాంగ్రెస్ సభలో అసభ్య పదజాలంతో దూషించిన సీఎం రేవంత్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కర్నె ప్రభాకర్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సభలో రేవంత్ మాట్లాడిన బాష సరిగా లేదని ఆక్షేపించారు. కేసీఆర్ అంగిలాగు విప్పి, చెర్లపల్లి జైల్లో, డబుల్‌బెడ్ రూం ఇళ్లు కట్టించి చిప్ప కూడు తినిపిస్తా అంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అశ్లీల, అన్ పార్లమెంట్ బాషలో ఆయన బీఆర్ఎస్ అధినేతపై దూషణలకు దిగాడని విమర్శించారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 10 మార్చి 2024లో ఆంధ్రజ్యోతి దినపత్రికలో నిరాధరమైన ఆరోపణలు చేశారని ఫిర్యాదు చేశారు. ఎన్నికల జరుగుతున్న ప్రస్తుత తరుణలో కాంగ్రెస్ పార్టీకి లబ్ది చేకూరేలా కథనాన్ని ప్రచురించారని పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకృష్ణ విచారణలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురి పేర్లు వెల్లడించారని అసత్యపు వార్తను ప్రచురించారని వివరించారు. పోలీసుల నుంచి గాని, ఇతరుల నుంచి గాని పక్కా సమాచారం సేకరించకుండా కల్పిత వార్త ప్రచురించారని ఆరోపించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరించిన సీఎం రేవంత్‌తో పాటు ఆంధ్రజ్యోతి దిన పత్రికపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు వేర్వేరుగా చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



కాలుష్య కాసారంగా కరీం'నగరం'

మండుతున్న డంప్‌యార్డ్.. సిటీలోకి దట్టమైన పొగలు

కరీం'నగర' నడిబొడ్డున 9 ఎకరాల్లో విస్తరించిన డంప్‌యార్డ్‌లో అర్ధరాత్రి మంటలు అంటుకుని సిటీ అంతటా దట్టమైన పొగ వెదజల్లుతోంది. చెత్తలో ప్లాస్టిక్, బయోవ్యర్థాలు ఉండటంతో దట్టమైన పొగకుతోడు ముక్కుపుటాలు అదిరేలా వస్తున్న వాసనతో సమీపంలోని కోతిరాంపూర్, కట్టరాంపూర్, లక్ష్మినగర్, అల్గునూర్, గాయత్రినగర్, అల్కపూర్‌కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయోమైనింగ్ ద్వారా చెత్తను రీసైక్లింగ్ చేస్తామని చెప్పిన మున్సిపల్ అధికారులు, నేతలు దాన్ని అటకెక్కించారు. ఎన్నిసార్లు నగరవాసులు ప్రశ్నిస్తున్నా.. బల్దియా పాలకవర్గం, అధికారులు 'చెత్త' పరిష్కారమే చూపుతున్నారు.

బండోజు శ్రీకాంత్, కరీంనగర్‌ప్రాంతీయ ప్రతినిధి



నేతన్నకు ఉపాధి కరువైంది

నేత పనిని నమ్ముకున్న చేనేత కార్మికులకు ఉపాధి కరువైంది. నేసిన వస్త్రాలకు ఆర్డర్లు లేవు.. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు విడుదల కాలేదు. ఈ క్రమంలో సొసైటీలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాయంపేట చేనేత సొసైటీ ఒకప్పుడు అగ్రగామిగా వెలిగి, నేడు టెస్కో నుంచి ఆర్డర్‌లు రాక వెలవెలబోతోంది. పాత బకాయిలు రూ.16 లక్షలు రాక.. రూ.20 లక్షల చేనేత వస్త్రాలను టెస్కో కొనుగోలు చేయకపోవడంతో గోదాంలోనే నిల్వ ఉన్నాయి. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ విధించడంతో ధరలు పెరిగాయి. కార్మికులకు ఇబ్బందిగా మారింది. యారన్ కొనుగోలు చేయకపోవడంతో కార్మికులకు పనిలేక చేనేత సొసైటీ మూతపడే దిశగా ప్రమాద స్థితిలో పడిపోయింది.

చేనేత వస్త్రాలకు ఆర్డర్లు లేవు

- యారన్ కోసం కార్మికుల ఎదురు చూపు
- 5 శాతం జీఎస్‌టీ విధించడంతో పెరిగిన ధరలు
- మూతపడనున్న చేనేత సొసైటీ
- ప్రభుత్వం ఆదుకోవాలని కార్మికుల వేడుకోలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట చేనేత సహకార సంఘంలో 330 మంది సంఘ సభ్యులు ఉండగా.. 100 మంది కార్మికులు పనిచేసేవారు. ఇక్కడ తయారైన బెడ్ షీట్స్, లుంగీలు, టవల్స్, పాలిస్టర్ షర్టింగ్, చీరలకు మంచి డిమాండ్ ఉండేది. కార్మికులు పొద్దంతా కష్టం చేసినా కూలి గిట్టుబాటు కాకపోవడంతో కొందరు చేనేత పని వదిలేశారు. చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసినప్పటికీ సొసైటీలకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదు.

తయారైన రూ.20 లక్షల చేనేత వస్త్రాలు టెస్కో కొనుగోలు చేయక గోదాంలో నిల్వ ఉండటంతో, సొసైటీలో డబ్బులు లేక యారన్ కొనలేని పరిస్థితుల్లో ఉంది. దీంతో చేనేత కార్మికులకు పని లేకుండా పోయింది. ప్రతిరోజూ కార్మికులు సొసైటీకి వచ్చి యారన్ లేకపోవడంతో ఆరు బయట వేచి చూస్తున్నారు.

నిలిచిపోయిన చేనేత మిత్ర పథకం

గత ప్రభుత్వంలో నేతన్నకు చేయూత పథకంలో యారన్ సబ్సిడీ కింద ఒక్కొక్క కార్మికునికి రూ.2 వేలు, అనుబంధ కార్మికునికి రూ.వెయ్యి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. చేనేత మిత్ర పథకం ద్వారా త్రిఫ్ట్ ఫండ్ ఖాతాలో, ఆర్డీ 1 ఖాతాలో కార్మికులు జమ చేసిన దానికి ఆర్డీ 2 ఖాతాలో ప్రభుత్వం డబుల్ డబ్బులు జమ చేసేది. ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకాన్ని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది.

ఆర్డర్లు కరువు

చేనేత వస్త్రాల తయారీకి టెస్కో నుంచి ఇప్పటివరకు ఆర్డర్లు జారీ చేయలేదు. గతంలో బతుకమ్మ చీరలు, గురుకుల విద్యార్థులకు పంపిణీ చేయడానికి టవల్స్, కార్పెట్లు ఆర్డర్లు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆర్డర్లు ఇవ్వకపోవడంతో వస్త్రాల ఉత్పత్తి నిలిచిపోయింది. 4 నెలల నుంచి చేనేత సొసైటీకి రావాల్సిన రూ.16 లక్షల బకాయిలు చెల్లించలేదు. నాలుగు నెలల నుంచి యారన్ లేక ప్రస్తుతం ఐదుగురు మాత్రమే పనులు చేస్తున్నారు.

ఎమ్మెల్యే హామీ అమలుకు నోచుకునేనా?

చేనేత సొసైటీని ఇటీవల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించగా.. సొసైటీ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు పరిస్థితిని వివరించారు. పాత బకాయిలు చెల్లించకపోవడంతో యారన్ కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నామని, ఉన్న యారన్ పూర్తి అయితే సొసైటీ మూతపడే ప్రమాదం ఉందని విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో కార్మికుల్లో ఆశలు చిగురించాయి.

కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

మామిడి శంకరలింగం, సొసైటీ చైర్మెన్

నేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. టెస్కో నుంచి ఆర్డర్లు రాక వస్త్రాల ఉత్పత్తి నిలిచిపోయింది. సొసైటీలో తయారైన వస్త్రాలు గోదాముల్లో పేరుకుపోయాయి. టెస్కో నుంచి రావాల్సిన రూ.16 లక్షల బకాయిలు రాలేదు. సొసైటీలో డబ్బులు లేక యారన్ కొనలేక కార్మికులకు పని లేకుండా పోయింది. ఇలాగే కొనసాగితే వచ్చే నెలలో సొసైటీ మూతపడే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం 5 శాతం జీఎస్‌టీ విధించడంతో ధరలు పెరిగాయి.. మార్కెట్లో అధిక ధరలతో చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఎగ్జిబిషన్లలో స్టాల్ పెట్టినప్పటికీ రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. ప్రభుత్వమే చేనేత పరిశ్రమను ఆదుకోవాలి.

ప్రధాని తాపీ మేస్త్రీ ముఖ్యమంత్రి గుంపు మేస్త్రీ

- పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పాలి
- రాముడి పేరుతో రాజకీయం చేసే బీజేపీని తరిమేద్దాం..
- హామీలను అమలు చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతాం
- ట్యాపింగ్‌లపై శ్రద్ధ వాటర్ ట్యాప్‌లపై పెట్టండి
- ఈటలకు ఓటేసినా ఉపయోగం లేదు
- కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ-బోడుప్పల్

'రాముడిని మొక్కుదాం... బీజేపీని తొక్కుదాం.. రాముడి పేరు చెప్పుకొని రాజకీయం చేసే బీజేపీని తన్ని, తరిమేద్దాం... సీఎం గుంపు మేస్త్రీ అయితే ప్రధాని తాపీ మేస్త్రీ.. ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు' అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అనుకూల సాధ్యంకాని హామీలు ఇచ్చి మోసపూరితమైన విధానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. వాటిని అమలు చేసే వరకూ ప్రజల తరుపున వెంటాడి వేటాడి తరుముతామని హెచ్చరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం.కె.బీ.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ఉమ్మడి ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డితో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో ఉన్న ఆరు రకాల మాదిరి జీవితంలో కూడా అన్నీ ఉంటాయని.. స్వలాభం కోసం కొంత మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టమూ లేదని తెలిపారు. రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని, మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రుణమాఫీకి దిక్కులేదన్నారు. ఒక ముఖ్యమంత్రిలా రేవంత్‌రెడ్డి మాట్లాడటం లేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని, రేవంత్ రెడ్డి పక్కనే కొందరు ఉన్నారని, వాళ్లే ఆయనను ఇబ్బంది పెడతారని చెప్పారు. రేవంత్ ఐదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని తాను కోరుకుంటున్నానన్నారు. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల మీద పెట్టాలని సూచించారు. రైతుబంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్నీ రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ నా పెద్దన్న అంటాడని.. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే.. లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటాడని ఎద్దేవా చేశారు. ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసుల నుంచి తప్పించుకోవడం కోసమైనా బీజేపీలో చేరతారన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని, ఎవరు సంక్షేమ పథకాలు అందించారో వారికి ఓటు వేయాలని కోరారు. పదేండ్లుగా తెలంగాణకు ప్రధాని మోడీ రూపాయి ఇచ్చింది లేదు, రూపాయి కూడా రుణమాఫీ చేసింది లేదన్నారు. భద్రాచలం రాముడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. బీజేపీ మతోన్మాదాన్ని ఆరికట్టాలని పిలుపునిచ్చారు. ఈటలకు ఓటు వేసినా హుజూరాబాద్ వెళ్లిపోతాడని, అందువల్ల లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు.

మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీ ఖాయమని.. 20 ఏండ్లుగా ప్రజా సేవలో ఉన్న వ్యక్తి రాగిడి అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసినా బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేవని చెప్పారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయని, దీనిని ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి హుజూరాబాద్‌ను ఈటల అభివృద్ధి చేసింది లేదన్నారు. ఒక్కరోజు కూడా బొట్టు పెట్టని ఈటల నేడు హిందూత్వం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీజేపీతో కుమ్మక్కు కావాలనే మల్కాజిగిరిలో కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు.

భట్టి రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షలు అనంతరం ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనమని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు.

మంత్రి కొండా రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను పురస్కరించుకుని ముస్లింలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణ, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందన్నారు. ముస్లింల సంక్షేమం, వికాసం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఏకమై విద్వేష రాజకీయాలకు బుద్ధి చెప్పాలని కోరారు.

బాసర ఈఓకు కమిషనర్ చార్జి మెమో

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బాసర సరస్వతి దేవాలయంలో ఎక్కువ రేటుకు సరుకుల బెండర్ల ఖరారు, స్టాకిలో వ్యత్యాసంపై వివరణ కోరుతూ అక్కడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)కు దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు చార్జ్ మెమో ఇచ్చారు. అధిక రేట్లకు టెండర్ల ఖరారుపై పలు పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై స్పందించిన కమిషనర్ ఈ అంశంపై దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీమతి కృష్ణ వేణితో విచారణ జరిపించారు. ఈ నేపథ్యంలో ఈఓపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో తెలుపమనివివరణ కోరుతూ చార్జ్ మెమో జారీ చేశారు. దేవాదాయశాఖలో ఎలాంటి అవకతవకలను సహించేది లేదని కమిషనర్ స్పష్టం చేశారు.

కలెక్టర్లకు తాగునీటి నిధులు

- వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జిల్లాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన నిధుల్ని కలెక్టర్లకు ఇచ్చామనీ, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారుల్ని ఆదేశించారు. బుధవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తాగునీటి పరిస్థితి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామనీ, వర్కింగ్ ప్రారంభమయ్యే వరకు త్రీశ్యాంటుల్ పర్యవేక్షణ, నిఘా ఉండాలని చెప్పారు. ప్రతి ఇంటికి సరిపడా నీటిని ఇవ్వాలనీ, ప్రత్యేక అధికారుల బృందాలు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాలను నేరుగా ప్రజల నుంచే అడిగి తెలుసుకోవాలని సూచించారు.

అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఆయా కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపైనా ఆమె కలెక్టర్లతో మాట్లాడారు.

దీనికి సంబంధించిన నిధులు కూడా విడుదలయ్యాయని, ఎన్నికల సంఘం నుంచి అన్ని రకాల అనుమతులు వచ్చినందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

వేడిగాలులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజరీ సిబ్బందికి అవగాహనా తరగతులు నిర్వహించామని వివరించారు. ఆరోగ్య సమస్యలు పెరుగుదల పర్యవేక్షణ, వేడిగాలులు ఎక్కువగా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీరు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్, వాటర్‌బోర్డ్ అధికారులు వీణ, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భూగర్భ జలవనరుల శాఖ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 20న ధ్రువపత్రాల పరిశీలన

టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో ప్రకటించిన వివిధ గెజిటెడ్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 20న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)లో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 18 నుంచి 20 వరకు వెబ్‌ఆప్షన్ నమోదుకు అవకాశముందని తెలిపారు. ఆ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. అందులో పొందుపరిచిన ఒరిజినల్ ధ్రువపత్రాలను అభ్యర్థులు తెచ్చుకోవాలని సూచించారు.

ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. భూగర్భ జలవనరుల శాఖలో 32 గెజిటెడ్, 25 నాన్‌గెజిటెడ్ కలిపి 57 పోస్టులకు భర్తీకి 2022, నవంబర్ 29న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.





ఎఫ్ఎంజీఈ అర్హత పొందిన భారత విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సింగ్ పరీక్ష (ఎఫ్ఎంజీఈ)లో తొలి ప్రయత్నంలోనే అర్హత సాధించిన భారతీయ విద్యార్థులను ఈ-వింగ్స్ ఎంబీబీఎస్ అబ్రాడ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సన్మానించారు. హైదరాబాద్‌లో బుధవారం ఈ అభినందన కార్యక్రమాన్ని తెలంగాణ ఆరోగ్యశ్రీ దక్షిణ ఆసియాలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వర్లు, శ్రీ వశిష్ఠ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ తెలంగాణ వంశీ చంద్ర పాల్గొని విద్యార్థులను అభినందించారు. కిర్గిస్తాన్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారిలో 80 శాతం విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే ఎఫ్ఎంజీఈ అర్హత సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సీతం జి భానుప్రకాశ్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ లో సీటు రాని భారతీయ విద్యార్థులకు కిర్గిస్తాన్‌లోని కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ మంచి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. ఎంబీబీఎస్ పట్టాతో స్వదేశానికి వస్తున్న భారతీయ విద్యార్థులను, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని చూసి గర్వపడుతున్నానని అన్నారు. అరైజ్ అకాడమీ డైరెక్టర్ ఎండీ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నిష్ణాతులైన భారతీయ అధ్యాపకులతో కిర్గిస్తాన్‌లోని కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు ఎఫ్ఎంజీఈ శిక్షణ ఈ- వింగ్స్ సంస్థతో కలిసి అందిస్తున్నామని వివరించారు.

సనత్‌నగర్‌లో డ్రగ్స్ పట్టివేత





ఐదుగురి అరెస్ట్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సనత్‌నగర్‌లో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు డ్రగ్స్ ముఠాను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నాలుగు గ్రాముల ఎండీఎంఏ, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజ్ అనే ఈవెంట్ ఆర్గనైజర్ గతంలో 3 నెలల పాటు గోవాలోని కండోలియం బీచ్‌లో లార్డ్స్ ఆఫ్ డ్రింక్స్ పబ్‌లో పనిచేశాడు.

ఏప్రిల్ 4న అతని స్నేహితుడైన దిలీప్ పుట్టినరోజు సందర్భంగా మొత్తం ఐదుగురు స్నేహితులు కలిసి గోవాకు వెళ్లారు. అక్కడ కండోలియం బీచ్‌లో బొంబాయి అడ్డా పబ్‌లో చెఫ్‌గా పనిచేసే ప్రదీప్ వద్ద 4 గ్రాముల ఎండీఎంఏను కొనుగోలు చేశారు. అనంతరం బస్సులో హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

అయితే సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ రాజేంద్రనగర్ టీం సనత్‌నగర్ బస్టాండ్‌లో నాగరాజ్‌తో పాటు అతని నలుగురు స్నేహితులు సీహెచ్ గణేష్, మామునూరి భరత్, సాయి దిలీప్, మంచనాల గౌతంను అరెస్టు చేశారు. వారి నుంచి 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 5 గ్రాముల గంజాయి, ఓసీబీ రేపర్స్, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సనత్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కవిత పిటిషన్‌పై విచారణ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. తీహార్ జైల్లో ఉన్న కవితను విచారించేందుకు అనుమతి కోరుతూ... గత వారం సీబీఐ స్పెషల్ కోర్టులో అప్లికేషన్ దాఖలు చేసింది. ఈ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆమెను జైల్లోనే విచారించేందుకు అనుమతిచ్చారు. అయితే, జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించడానికి సీబీఐకు అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ మరుసటి రోజు ఈ నెల 6న కవిత తరఫు సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణకు అనుమతి ఇవ్వడంపై న్యాయమూర్తికి స్టేటస్ కో ఉత్తర్వులు కోరారు. సీబీఐ తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని న్యాయమూర్తికి వివరించారు. కవితను ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. స్టేటస్ కో ఇవ్వడానికి నిరాకరించిన కోర్టు, విచారణను బుధవారానికి వాయిదా వేసింది. దీంతో బుధవారం ఈ పిటిషన్ పై స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా మరోసారి విచారణ చేపట్టారు. అయితే కోర్టు ఆదేశాలతో గత శనివారమే కవితను విచారించినట్టు సీబీఐ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ ఫైల్ చేయలేమని కోర్టుకు నివేదించారు. కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు జోక్యం చేసుకొని, కవిత విచారణపై సీబీఐ తమకు ఎలాంటి సమాచారం అందించలేదన్నారు. ఈ వాదనలపై జోక్యం చేసుకున్న న్యాయమూర్తి... భవిష్యత్ లో సీబీఐ చేపట్టే విచారణకు ముందస్తుగా అప్లికేషన్ ఇవ్వమని అడగాలని కవిత న్యాయవాదులకు సూచించారు. అయితే, సీబీఐ రిప్లై ఇవ్వకపోవడంపై తమ వాదనలు వినిపిస్తామని మోహిత్ రావు కోర్టును కోరారు. ఇందుకు అనుమతించిన కోర్టు... తదుపరి విచారణను ఏప్రిల్ 26 మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

స్వచ్ఛతను పాటిస్తేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జీహెచ్ఎంసీ సర్కిల్-15 జీహెచ్ఎంసీ సిబ్బంది అన్నారు. స్వచ్ఛత వైపు ఒక అడుగు పేరిట జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటిలో ఉండే తడి, పొడి చెత్తను రోడ్లపై వేయరాదని మహిళలకు బోటు పేటి వారిలో అవగాహన కల్పించారు. చెత్తను సేకరించడానికి వచ్చిన వారికి చెత్తను ఇవ్వాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరి శుభ్రంగా మారి దోమలు, ఈగలతో అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని తెలిపారు.

మేయర్ రంజాన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ముస్లిం సోదరి సోదరీమణులకు గ్రేటర్ హైదరబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రంజాన్ నెలవంక తో ప్రారంభమై మళ్ళీ నెలవంక తో ముగుస్తుందన్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష చేస్తూ 5 పూటల నమాజు చేస్తూ తమ కోరికలు నెరవేరాలని ముస్లిం సోదరి సోదరీమణులు ప్రార్థిస్తునుంటారని చెప్పారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లో పవిత్ర గ్రంథం ఖురాన్‌లో ఆచరించవలసిన అంశాలు మిగితా 11 నెలలు కూడా ఆచరించేందుకు ఈ మాసం ముస్లిం లకు మార్గదర్శకంగా నిలుస్తుందని మేయర్ తెలిపారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం మనందరిలో సోదరా బావ భావాన్ని పెంపొందించి మరింత ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీ సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై నివేదిక సమర్పించాలి

- జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు వారి విధుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం హైదరాబాద్ జీహెచ్ఎంసీ సౌత్ జోన్ ఆఫీస్ ఫుల్‌బాగ్ చాంద్రాయణగుట్ట కార్యాలయంలో సెక్టరు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు, పీవో, ఏఆర్వో, ఆర్వోకు వారధిగా నిలిచి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ప్రతి సెక్టోరల్ ఆఫీసర్ తనకు కేటాయించిన 10- 12 పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో గల వసతులపై ఈనెల 16న నివేదిక సమర్పించాలని సెక్టోరల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవసరమైన మౌలిక వసతులన్నీ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు సమర్పించే నివేదికలను సంబంధిత అన్నేగ్జర్‌లో పంపాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. సమన్వయంతో పని చేస్తేనే ఎలాంటి సమస్యలను తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటాచారి, ఆర్డీవో కె.మహిపాల్, రవి, చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా ఏఆర్వోలు, జహురుద్దీన్, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిషత్తు సంకలనానికి ఎంపికైన బాలల కథలు

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల కథా సంకలనం కోసం బాలల నుంచి కూడా కథలు ఆహ్వానించింది. వచ్చిన 61 కథలను పరిశీలించి న్యాయ నిర్ణీతలు 31 కథలను ప్రచురణకు ఎంపిక చేసినట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కథ రాసిన విద్యార్థి పేరు, ఆ కథ పేరు ఇలా ఉన్నాయి.. ఏ.సాయి నవీన 'ముల్లును ముల్లుతోనే', పి. సబిత 'ఎవరు గొప్ప', కె.నవ్య శ్రీ 'ఆల్ ది బెస్ట్',.ఇ.నేహ'మారిన దొంగ', వి.గాయత్రి 'మానవత్వం', భుక్యా ఇందు 'నందు- చందు', ఎం.రిష్విత్ 'అమ్మ మాట', పి సాహితీ బాల 'స్నేహమంటే!', వాలుగొండ ఈశ్వర్ 'కల', యాడవరం సహస్ర 'బాధ్యత', బోయిని నందిని 'బానిసలు', చెప్యాల శరణ్య 'మార్పు', కె. యిప్సిథ హాసిని 'యాదయ్య', శ్రీ అంజలి 'ఆలోచనలు',తల్లెల కీర్తి 'రాము- సోము', యాడవరం రేవంత్ గౌడ్ 'పరంధామయ్య', రాహుల్ 'నాన్న మాట', పి.సాయి యువన్ 'ముగ్గురు మిత్రులు', వాలుగొండ గాయత్రి 'ఎందుకిలా !', వై.మనస్విని 'ఫోన్', బి.జాహ్నవి 'అమ్మ', బి. అనన్య 'ఆ గుహలో ఏం జరిగింది!', వి. రేష్మిత అఖిల 'ముగ్గురు స్నేహితులు',ఎర్ర శ్రావణి 'ఈర్ష్య',జి ఇందు 'అద్దంలో ఆట బొమ్మ', ఆర్. మంజుల 'మమకారం లేని అత్త', బిచ్చాల బ్లెస్సి 'విలువలు', చేరాల సాన్విప్రియ 'పిల్లలు చెట్టు మిత్రులు', కె.భాగ్యశ్రీ 'కొత్త జీవితం', సమీర 'కథలేని ప్రపంచం లేదు', అశ్విని 'నానమ్మ ఊళ్లో'. కథలు ఎంపికయ్యాయని తెలిపారు.

సైకాలజీ రంగానికి ఒక శక్తి కమలాకర్

- శ్వేత మల్టీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్.కె.నాగేశ్వరీ
- హిప్నో కమలాకర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సైకాలజీ రంగానకి మహోన్నతమైన ఒక శక్తి కమలాకర్ అని శ్వేత మల్టీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్.కె.నాగేశ్వరీ రావు అన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డా.హిప్నో కమలాకర్ జయంతి వేడుకలు ముషిరాబాద్ తెలంగాణ మైనారిటీ ప్రభుత్వ బాలికల స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, ఇఫ్తార్ విందు భోజనం డా.హిప్నో పద్మా కమలాకర్, జి.హిమకర్, జి.కష్ణ వేణి, స్కూల్ హెచ్ ఎమ్ వాణిశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరు అందరికీ ఉంటుంది కానీ కొంతమంది పేరు మాత్రమే చరిత్రలో ఉంటుందని అదే కమలాకర్ అన్నారు. పక్క వాళ్ళు విజయం సాధించాలనే తపన చెందే వ్యక్తి కమలాకర్ అన్నారు. ఏ విషయం గురించి అయినా అనర్గళంగా మాట్లాడే వ్యక్తి, మూఢనమ్మకాలు నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి కమలాకర్ అన్నారు. అడ్వకేట్ జి.కష్ణవేణి మాట్లాడుతూ కమలాకర్ సైకాలజిస్ట్, సామాజిక వేత్తే కాదు ఒక న్యాయవాది కూడా అన్నారు. కోర్టుకు మరలా నేను వస్తున్నా అన్నంతలోనే ఇలా జరగడం దురదష్టం అన్నారు. సామాజిక సమానత్వం కోసం, చైతన్యం తెచ్చేలా ప్రోగ్రామ్స్ చేసిన " ఫైటర్", 100 పుస్తకాలు రాసిన "రైటర్" అయినా గొప్ప మానవతా వాది అన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ సైకాలజిస్ట్ లకు వత్తి పరమైన భద్రతను ,సైకాలజిస్ట్ లకు కౌన్సిల్ ఏర్పాటుచేసేందుకై వారి పోరాట పటిమ అభినందనీయమన్నారు. ఇప్పుడు ఉన్నత పాఠశాలలో సైకాలజిస్ట్ లను నియమించాలనే వార్త, వారి నినాదం ఫలించందని వారు జీవించి ఉంటే ఎంతో సంతోషించే వారిని చెప్పారు. సైకాలజిస్ట్ లకు సమాజంలో గుర్తింపు రావడానికి వారి కషి ప్రశంసనీయమన్నారు. వారి ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందులకై ప్రతి సైకాలజిస్ట్ తన వంతు కషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హిమకర్ మాట్లాడుతూ వికాశవంతమైన వ్యక్తిత్వం, ప్రణాళికబద్ధమైన నడవడిక, సాధించి చూపగలనన్న పట్టుదల గల వ్యక్తి మా నాన్న అని అన్నారు.తాను వత్తినే ఇంటి పేరుగా మార్చుకుని దేశవ్యాప్తంగా హిప్నాటిజం ప్రదర్శనలు చేసి మనిషిలో ఉన్న శక్తి, సామర్థ్యాలను నిరూపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హిప్నాటిజం, సైకాలజీ మేళవించి అనేక మానసిక సమస్యలు నివారించవచ్చని సమాజానికి చాటి చెప్పిన మహా మేధావి అని అన్నారు. ఈరోజుల్లో సైకాలజీ గురించి అందరికీ అవగాహన వచ్చిందంటే ఆయనే కారణమన్నారు.

మెస్ బిల్లులు, ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- ఫైనాన్షియల్ సెక్రెటరీని వెంటనే తొలగించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ - ముషీరాబాద్

పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ మెస్ చార్జీలు చెల్లించకుండా తిరస్కరించిన ఫైనాన్షియల్ సెక్రెటరీ రామకష్ణను వెంటనే తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకష్ణ ఆధ్వర్యంలో విద్యానగర్ బీసీ భవన్ వద్ద హాస్టల్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎంపీ ఆర్ కష్ణయ్య హాజరై మాట్లాడుతూ. మార్చి 31వ తేదీ ఆర్థిక సంవత్సరం ముగిసిందని.. కేటాయించిన బడ్జెట్ లాప్స్ అవుతుందన్నారు. గత పది నెలల హాస్టల్ మెస్ బిల్లులు మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల అష్ట కష్టాలు పడుతున్నారన్నారని తెలిపారు. వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ హాస్టల్ మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్లకు సప్లై చేసే నిత్యవసర సరుకులు వ్యాపారస్తులు ఆపివేశారని దాంతో హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 700 బీసీ, 1500 ఎస్సీ ఎస్టీ హాస్టల్లో నివసించే 8 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనాలు లేవని.. వాటన్నిటికి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని హాస్టల్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. హాస్టల్ మెస్ ఛార్జీలు చెల్లించకుండా తిరస్కరించిన ఫైనాన్షియల్ సెక్రెటరీ రామకష్ణను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కష్ణ, నీలా వెంకటేష్, నందగోపాల్, రాజ్ కుమార్, జీలపల్లి అంజి, భాస్కర్ ప్రజాపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

పీఆర్సీ ఏరియర్స్ విడుదల చేయాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులందరికీ ఫిబ్రవరి నెల వేతనం ప్రభుత్వం అకౌంట్ క్రెడిట్ చేసిందని, ఏడు నెలలు పీఆర్సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రమారాజేష్ ఖన్నా అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరికీ ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. మార్చి వేతనం కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 510 జీవోలో నష్టపోయిన 4 వేల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలని కోరారు. ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు.

అప్జల్‌గంజ్ గ్రంథాలయంలో నాలుగున్నర లక్షల పుస్తకాలు



- లైబ్రరీ ముఖ్య గ్రంథ పాలకులు ఏపీఎన్ రాజు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అప్జల్ గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో వివిధ భాషలకు చెందిన నాలుగున్నర లక్షల పుస్తకాలు పాఠకులకు, విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అప్జల్ గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ముఖ్య గ్రంథ పాలకులు ఏపీఎన్ రాజు తెలిపారు. బుధవారం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో గల తెలంగాణ ప్రభుత్వ ప్రచురణల రిజిస్ట్రారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ వారు నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీ స్కీంలో 9 లక్షల రూపాయలను విడుదల చేశారన్నారు. ఈ నిధులతో లైబ్రరీలో కంప్యూటర్, వివిధ రకాల సామాగ్రి తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్ టీఎస్) సంస్థ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. గతంలో కూడా రూ. 8 లక్షల నిధులు విడుదల చేశారని చెప్పారు. ఆ నిధులతో లైబ్రరీలో ఫర్నిచర్, అల్మారాలు, కుర్చీలు, విద్యార్థులకు టేబులు, వివిధ రకాల సామాగ్రి కొనుగోలు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ ప్రచురణల రిజిస్ట్రారు కార్యాలయంలో పరిశోధనాత్మక గ్రంథాలయం దిశ కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. రెక్త ఫౌండేషన్ ఢిల్లీ ద్వారా ఉర్దూ పత్రికలు, హిందీ పత్రికలు డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ లైబ్రరీలో అరుదైన పుస్తకాలు, పాత పత్రికలు పాఠకులకు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రారు ఆఫ్ పబ్లికేషన్ డిప్యూటీ రిజిస్ట్రార్ వీపీఎల్ చంద్రకళ, రీడర్ గ్రేడ్ వన్ ఆఫీసర్ కేసరి హనుమాన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి



- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 15, 16వ తేదీలలో హిమాయత్ నగర్ లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ లో రెండు రోజుల పాటు ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ ను నిర్వహించనున్నట్టు ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర తెలిపారు.బుధవారం హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఈ కన్వెన్షన్ కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన రంగంపై పాలకులు కనబరుస్తున్న విధానాలపై ఈ కన్వెన్షన్ లో విస్తతమైన చర్చలు జరపనున్నట్టు తెలిపారు.భావోద్వేగ మత రాజకీయాలు, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం-యువతపై ప్రభావం, ప్రస్తుత రాజకీయాలు అనే అంశాలపై సదస్సు ఉంటుందని, ఈ సదస్సులకు ముఖ్య వక్తలుగా పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ కు అన్ని జిల్లాల నుంచి యువజన ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీమాన్ పాల్గొన్నారు.

బీజేపీ 40 ఏండ్ల చరిత్రను తిరగరాస్తుంది



-ఎంపీ అభ్యర్థి మాధవీలత

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ 40 ఏండ్ల చరిత్రను తీరగరాస్తుందని ఎంపీ అభ్యర్థి మాధవీలత అన్నారు. బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన హైదరాబాద్ లోక్‌సభ కార్యకర్తల బూత్ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు పాండు యాదవ్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తమ కార్యకర్తలే తమకు అండ, బలం వారి సహకారంతో హైదరాబాద్‌లో 40 ఏండ్ల ఎంఐఎం గడీని బద్దలుకొట్టి చరిత్రను సృష్టిస్తానన్నారు. హైదరాబాద్‌ను మరో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లాగా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రజాకార్‌లకు మద్దతు ఇస్తూ తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో అన్యాయాలు, అక్రమాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల కోసం ఎవరితోనైనా కలుస్తామని తెలంగాణ సమాజానికి ఏం సమాధానం చెపుతుందని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో అభివృద్ధి ఏమి జరగలేదని అసదుద్దీన్ ఒవైసీ ప్రజలను రెచ్చగొడుతూ పేదరికంలో ముంచేసాడన్నారు. అన్ని మతాల వారి పండుగలలో మేము హాజరవుతామని, ఒవైసీకి హాజరయ్యే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ముస్లిం మహిళలు, ప్రజలు, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తాము గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బోగస్ ఓట్లను తొలగించి ధర్మబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండు యాదవ్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, రాకేష్ జైస్వాల్, దర్శన్, రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న బీజేపీ



- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలో మతతత్వ పాలన లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను క్రమబద్ధంగా ధ్వంసం చేస్తున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం విలువల సాక్షాత్కారానికి హామీ ఇస్తున్న భారత రాజ్యాంగాన్ని దేశ తిరోగమన శక్తులు పార్లమెంట్ సాక్షిగా అణగదొక్కుతున్నారని మండిపడ్డారు బుధవారం హిమాయత్ నగర్ లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 'భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని రక్షించాలి' అనే అంశానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆప్ నేతలతో కలిసి దిడ్డి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ నియంతత్వ ధోరణితో దేశ రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని ఖునీ చేస్తున్నారని, నాలుగు ప్రజాస్వామ్య స్తంభాలను కూల్చివేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి అవసరమైన జవాబుదారీ తనం పాలన కొనసాగించకుండా, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష రాజకీయ నాయకులు, అసమ్మతివాదులను చట్టబద్ధంగా అణిచివేసేందుకు మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మతి ప్రవేశపెట్టడం ఆలోచన అత్యంత ప్రమాదకరమైందని, దీంతో ప్రజాస్వామ్య భద్రతలన్నీ విస్మరించ బడుతాయన్నారు. భారత రాజ్యాంగానికి వచ్చే ఏదైనా ముప్పు ప్రజల జీవితాలను కష్టతరం చేస్తుందని, బీజేపీ బెదిరింపులకు వ్యతిరేకంగా నిలబడి, ప్రతిఘటించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, సోషల్ మీడియా ఇంచార్జీ సోహేల్, నేతలు టి.రాకేష్ సింగ్, శివాజీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.


16న ఆరంభం స్టార్ట్స్ విత్ మిల్లెట్ రెస్టారెంట్ ప్రారంభం

- ప్రారంభిస్తున్న సినీనటి రకుల్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

టాలీవుడ్, బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ తొలిసారిగా తన సొంత డైన్-ఇన్ రెస్టారెంట్ "ఆరంభం-స్టార్ట్స్ విత్ మిల్లెట్"ను ప్రారంభిస్తోంది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఏప్రిల్ 16న ఇది ప్రారంభం కానుంది. భారతదేశంలోని ప్రముఖ ఫుడ్ అండ్ బెవరేజెస్ సంస్థ, క్లౌడ్ కిచెన్ ఆపరేటర్ క్యూర్ ఫుడ్స్ తో కలిసి ఈ రెస్టారెంటును సినీ నటి రకుల్ ప్రీత్‌తో ప్రారంభిస్తున్నామని చోర్ ఫుడ్స్ వ్యవస్థాపకుడు అంకిత్ నగోరి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. "ఆరంభం-స్టార్ట్స్ విత్ మిల్లెట్" అనేది ఒక విభిన్నమైన డైన్-ఇన్ కాన్సెప్ట్. ఇందులో పూర్తిగా చిరుధాన్యాలతో కూడిన వంటకాలే ఉంటాయన్నారు. ప్రతి గింజలోనూ పోషక విలువలు ఉంటాయని, సహజంగా ఫిట్‌నెస్‌కు అత్యంత ప్రాధాన్యమిచ్చే రకుల్ ప్రీత్‌సింగ్, ఈ రెస్టారెంటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా ఉంటుందని చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉంటే మన ఆరోగ్యం ఎంత బాగుంటుందన్నది ఆమె చెబుతుందన్నారు. ఈ భాగస్వామ్యం గురంచి రకుల్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ.. "నేను హైదరాబాద్‌లో నా తొలి రెస్టారెంటు ప్రారంభిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. అందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందించబోతున్నామని పేర్కొన్నారు.

ముస్లింలకు ఈద్ ముబారక్ : సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని ముస్లింలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రంజాన్ (ఈదుల్ ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రంతో 30 రోజుల పాటు ఉన్న కఠోర ఉపవాస దీక్షలు విరమించి, గురువారం పండుగ జరుపుకోనున్న ముస్లింలకు సబితమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బాటలో నడుస్తూ, సమాజంలో పేదల ఆకలి బాధలు తెలుసుకుని, దాన ధర్మాలు చేస్తూ దయాగుణం, సేవ, శాంతితో ముందుకు వెళ్లటం గొప్ప విషయమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆధ్యాత్మిక వాతావరణంలో చిన్న, పెద్ద, ధనిక, పేద అనే తేడాలు లేకుండా ఉపవాస దీక్షలు ఉండటం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈద్‌ను ముస్లింలు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని,రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో బుక్ ఫెయిర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పుస్తక ప్రియులకు ఎల్అండ్‌టీ మెట్రో హైదరాబాద్ శుభవార్త అందించింది. హైదరాబాద్‌లోని సాహిత్య ప్రియులకు ఒక చక్కని అనుభూతిని అందించేందుకు కితాబ్ లవర్స్ బుక్ ఫెయిర్‌తో ఎల్అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ చేతులు కలిపింది. ఈ బుక్ ఫెయిర్ ఈనెల 14వ తేదీ వరకు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉంటుందని ఎల్అండ్‌టీ మెట్రో అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యానికి సంబంధించి వివిధ విభాగాల్లో ప్రాచుర్యం పొందిన కొత్త, పాత పుస్తకాలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రజల్లో పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించేందుకు, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే చర్యలకు కట్టుబడి ఉన్నామని ఎల్అండ్‌టీఎంఆర్‌హెచ్ఎల్ సీఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఉరుకుల పరుగుల నగర జీవితపు హడావిడి మధ్య, హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులు కొత్త కథలను కనుగొనేందుకు, తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇది చక్కని వేదిక కాగలదని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు : జక్క వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

రంజాన్ పర్వదినం (ఈద్-ఉల్-ఫీతార్) సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముస్లింలకు పీర్జాదిగూడ మేయర్ జక్కవెంకట్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలమాసం క్రమశిక్షణ, ఆథ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, క్షమ, దయ, ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆథ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం "గంగా, జామునా తహజీబ్" మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు షాక్ ..

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన 10మంది కౌన్సిలర్లు గుడ్ బై చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్‌తో పాటు 9మంది కౌన్సిలర్లు జాకట దేవ, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, పానుగంటి సుహాసిని, స్వామి యాదవ్, బత్తుల శివకుమార్ యాదవ్, మానస శ్రవణ్ కుమార్, సముద్రం సాయికుమార్, సాటే మాధవి నరేందర్, నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డిలు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు చాప రాజు,మణికంఠ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

ఒక్కో ఫ్లోర్‌కు రూ.1 లక్ష ఇవ్వండి..!

- మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు, సిబ్బంది చేతివాటంపై విమర్శలు
- అక్రమ నిర్మాణాలను అడ్డుకునేదెవరు?





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. అక్రమ నిర్మాణాలు నియంత్రించాల్సిన అధికారులు, సిబ్బంది తమ చేతివాటం చూపిస్తూ అందినంత దండుకుంటున్నారు. ఒక్కో నిర్మాణానికి లక్షలాది రూపాయలను వసూలు చేస్తూ, జీహెచ్ఎంసీ నిధులకు గండీ కొడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని పైకి హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ పలు అక్రమ నిర్మాణాల యజమానులతో మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్‌లు కుమ్మక్కు కావడంతోనే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ కట్టడాలను నియంత్రించాల్సిన మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు తమ సొంత పనులు, సంపాదనకే పరిమితం కావడంతో ఇదే అదనుగా భావించి అక్రమ కట్టడాలను ఆసరాగా చేసుకొని చైన్‌మెన్‌లు లక్షలాది రూపాయలను దిగమింగుతున్నా రని జోరుగా ప్రచారం సాగుతోంది. అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన అధికారులు వాటిని అడ్డు కోకపోగా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకనైనా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు స్పందించి నిద్రావస్థలో ఉంటున్న మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై, సర్కిల్ పరిధిలో చేపట్టే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ రూటే వేరు..

అదనంగా ఒక ఫ్లోర్‌కు రూ.1లక్ష ఇవ్వాల్సిందే!

మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ రూటే వేరు అని పలువురు చెవులు కొరుకుంటున్నారు. మీరు ఎన్ని ఫ్లోర్లు అయినా కట్టుకోండి..నో అబ్జక్షన్ నాకు మాత్రం ఒక్కో ఫ్లోర్‌కు రూ.1 లక్ష ఇచ్చుకోండి అని అడగడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈయనకు తోడు ఓ చైన్‌మెన్ వీరువురూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారికి సూట్‌కేసులు ఇవ్వని వారికి మాత్రమే నోటీసులు పంపుతుంటారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. బ్రోకర్లతో కుమ్మకై లక్షల్లో దండుకుంటూ జీహెచ్ఎంసీ ఆదాయానికి పంగనామాలు పెడుతున్న వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు



మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అక్రమ కట్టడాలు మా దృష్టికొస్తే వాటిని నిర్దాక్షిణ్యంగా కూలేస్తాం. అక్రమ నిర్మాణాలు చేపట్టే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోం.

-జి.రాజు, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్

ఇమామ్, మోజన్‌లకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

రంజాన్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఇమామ్, మోజన్‌లకు బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం సైనిక్‌పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దుస్తులు అందజేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటున్న ఇమామ్, మోజన్‌లకు సాంప్రదాయ దుస్తులు అందజేస్తున్న బీఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులకు అభినందించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ.. బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది దుస్తులు పంపిణీ చేస్తామని తెలిపారు. గతేడాది మినిస్టర్ క్వార్టర్స్‌లో మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా పంపిణీ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ చైర్మెన్ మహమ్మద్ బద్రుద్దీన్, నాయకులు ఎస్ఏ. రహీం, నయీమ్, సలీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన పరమేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్‌లోని మహేష్ నగర్ రాధికా క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన 'యమ్మీ యమ్మీ ట్రీ మండి బిర్యానీ' సెంటర్ ను కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన బిర్యానీ అందజేస్తూ అభివృద్ధి చెందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్, శెట్టి ప్రసాద్, అజీజ్, కొత్త అంజిరెడ్డి, రాఘవరెడ్డి, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, పెద్ది శ్రీను, పెద్ది నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, లింగం, రాకేష్, పూర్ణ యాదవ్, సాయి, వెంకట్‌రెడ్డి, సాయి, సత్యనారాయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీ సంక్షేమ సంఘాన్ని కాలనీ సలహాదారులు ఆంజనేయులు, బోనాల శ్రీనివాస్ సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులుగా పాండాల నరసింహ గౌడ్, కార్యదర్శిగా సంజయ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.ఆంజనేయ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మల్లేష్ గౌడ్, జె.విజయ్ కుమార్, ఎండీ. యూసఫ్, కోశాధికారిగా చంద్రశేఖర్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకరయ్య గౌడ్, మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా రాజమల్లు, ప్రేమ్‌సాగర్, స్వామి గౌడ్‌లు ఎన్నికయ్యారు.

మిత్రుడి కుటుంబానికి రూ.20 వేల చెక్కు అందజేత



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో ఆటో డ్రైవర్ బైండ్ల బాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. 1991-92 విద్యా సంవత్సరంలో తనతో పాటు చదువుకున్న స్నేహితులు బాబు ఇద్దరు కూతుర్ల పేర్లపై రూ.20 వేల ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ చెక్కులు బుధవారం బాబు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సెయింట్ జోసెఫ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్

నవతెలంగాణ-బోడుప్పల్

సర్కార్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ అన్నారు. అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నారని, డొనేషన్ల పేరు మీద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల ఎదుట బైఠాయించి బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ, డొనేషన్ల పేరు మీద అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బిల్డింగ్ నిర్మాణ దశలోనే ఉండగా అడ్మిషన్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. మామూళ్ల మత్తులో ఉన్నారా లేక నిర్లక్ష్యంతో ఉన్నారా అనే సందేహం కలుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నదని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్,నాయకులు అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ అభివృద్ధికి..
కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించారు



- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ నగర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లు ప్రత్యేక నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశారని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం.కె.బీ.ఆర్ కన్వేన్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఉమ్మడి ఘట్కేసర్ మండల నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఇవ్వాలి : సాయిరెడ్డి, ఘట్కేసర్ మాజీ అధ్యక్షులు

బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన వెంటనే కొందరు నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారని, అలాంటి వారిని భవిష్యత్తులో పార్టీలో చేర్చుకొవద్దని ఘట్కేసర్ మాజీ అధ్యక్షులు సాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని నడపడంలో కొన్ని లోపాలున్నాయని తెలిపారు. వాటిని సమీక్షించుకొని ముందుకు సాగాలని కోరారు. కానీ అలాంటిది జరగడం లేదని, పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరగడం లేదన్నారు. అందుకే గత ఎన్నికల్లో ఓటమి పాలైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధిష్టానం పార్టీ నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు.

వీగిన అవిశ్వాసం

- బల నిరూపణకు సభ్యులు గైర్హాజరు



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్‌పై సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. గత నెల 16న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్‌పై ఆ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసు అందజేశారు. బుధవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో కీసర ఆర్డీవో శ్రీ వెంకట ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశంలో చైర్ పర్సన్ తో పాటు అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వైస్ చైర్మెన్ మాధవ రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇతర పార్టీ కౌన్సిలర్లు హాజరు కాలేదు. మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ఇరువర్గాల కౌన్సిలర్లు ఏ ఒక్కరూ హాజరు కాకపోవటంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్వయంగా కౌన్సిలర్‌లను ప్రోత్సహించి అవిశ్వాసం పెట్టించారని చైర్మెన్ ముల్లి పావని ఆంగయ్య యాదవ్ విమర్శలు చేస్తు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చైర్ పర్సన్‌పై తమతో అవిశ్వాసం పెట్టించి, నెగ్గకుండా వీగిపోయేలా సహకరిస్తానని చైర్ పర్సన్‌కు ఎమ్మెల్యే హామీ ఇవ్వటంతో పాటు అవిశ్వాసం నోటీసులో సంతకాలు చేసిన కొంత మంది కౌన్సిలర్లను చైర్ పర్సన్ వెంట క్యాంపుకు తరలించి అవమానపరిచారని మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ రాజీనామాలకు సిద్ధం అయ్యారు. ఇరువర్గాలు పార్టీని వీడిందుకు సిద్ధం కావటంతో ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ కనుమరుగు కానుంది. అవిశ్వాసం జరిగే సమావేశం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా అడిషనల్ సెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు కాంగ్రెస్‌లోకి పావనీ జంగయ్య యాదవ్

బీఆర్ఎస్ ప్రతిష్టతకు ఎవలేని కృషి చేయటంతో పాటు మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా పని చేసిన తనపై బీఆర్ఎస్ పార్టీ సభ్యులే అవిశ్వాస నోటీసు ఇవ్వడం బాధ కలిగించిందని, ఎమ్మెల్యే మల్లారెడ్డి తనపై పెట్టిన అవిశ్వాసాన్ని ప్రోత్సహించి మోసం చేసినందున బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తమ మద్దతు దారులు, అనుచరుల కోరిక మేరకు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చైర్ పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ ప్రకటించారు.

ఇదిలా ఉంటే మున్సిపల్ చైర్ పర్సన్ పావనీ బంగయ్య యాదవ్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గకుండా మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చక్రం తిప్పాడు. మెజారిటీ సభ్యులు అవిశ్వాసంపై సంతకం పెట్టగా అందులోని ముగ్గురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు చేయకుండా చైర్ పర్సన్ వెంట క్యాంప్‌కు తరలించారు. దీంతో మెజార్టీ లేక వైస్ చైర్మెన్ మాధవ రెడ్డితో పాటు కౌన్సిలర్లు వెనకడుగు వేయడంతో అవిశ్వాసం వీగిపోయింది.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శివ బాబు
- రూ.22,500 చెల్లించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శివ బాబు అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న వాటర్ మెన్స్ ఎలక్ట్రీషన్స్, బిల్ కలెక్టర్ల వేతనాలు పెంచాలని తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జవహర్ నగర్ అప్పటి గ్రామపంచాయతీలో ఇప్పటి మున్సిపల్ కార్పొరేషన్‌లో 30 ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామని, చాలీచాలని జీతాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ.19,500 ఇవ్వాలి, కానీ రూ.15,600 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మున్సిపల్‌లో మిగతా సిబ్బందికి ఇచ్చిన విధంగా తమకు కూడా రూ.22,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. గతంలో ఉన్న కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వేతనాలు పెంచి, న్యాయం చేయాలని కోరారు.

వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలి



- ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాల్లో ప్రజలు నేరుగా సూర్య కిరణాలను తాకే స్థలాలు, పని ప్రదేశాల్లో వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా నివారణా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో బుధవారం 'జాతీయ కార్యక్రమం వాతావరణ మార్పు, మానవ ఆరోగ్యంపై' అనే అంశంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ టి.రఘునాథ స్వామితో కలిసి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లా వైద్య విద్య, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశుసంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ, కాలుష్య నివారణ, మున్సిపల్ కమిషనర్ శాఖల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా చలివేంద్రాల్లో తాగు నీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. బయటికి వెళ్లే ప్రతి ఒక్కరూ తలపై టోపీ, టవల్ ధరించాలన్నారు. ఓఆర్ఎస్ ఫౌడర్ కలిపిన నీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను యూపీహెచ్‌సీ, సీహెచ్‌సీ కేంద్రాలకు ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పంపిణీ చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి శీతల పానీయాలు కాకుండా, మంచి నీళు.., ఓఆర్ఎస్ కలిపిన నీళ్లు వెంటనే తాగించాలనీ, నీడ ఉండే ప్రదేశాల్లో ఉండేలా చూడాల న్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాల్లో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. అనంతరం వడ దెబ్బ నుంచి రక్షించుకుందాం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమాదేశంలో డీఆర్‌డీఓ సాంబశివ రావు, డీఏఓ రేఖ, డీజీడబ్ల్యూఓ రేవతి, డీడబ్ల్యూఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన శావుకారి



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉగాది పండుగ సందర్భంగా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు చాడ శావుకారి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్రవల్లిలోని ఆయన ఫామ్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

అల్పాహార విందుకు హాజరైన ఈటల రాజేందర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ ఫోర్త్ డివిజన్ వెంకటేశ్వర నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎన్.వీ.ఎస్.ఎస్.ప్రభాకర్, మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసాల బ్రహ్మచారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల విద్యుత్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న గౌడ్, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ ఫోర్త్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎనుముల మహేష్ కుమార్, కైలాసగిరి ప్రెసిడెంట్ బాలరాజు, ఉప్పల్ నియోజకవర్గం ఎస్సీ మోర్చా కన్వీనర్ తాళ్లపల్లి లింగం, గోపాల్‌రెడ్డి, నర్సింగ్, దేవేందర్, గోపు రాజేష్, వెంకటేశ్వర్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి, కృష్ణగౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, వివిధ కుల సంఘాలు పెద్దలు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహరెడ్డి దారెటు?

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్‌లోని మెజారిటీ కౌన్సిలర్లు అందరూ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగిలిన కౌన్సిలర్లు, చైర్ పర్సన్ దీపిక నర్సింహరెడ్డి ప్రయాణం ఎటువైపు అంటూ పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటారా? లేక కాంగ్రెస్‌లోకి వస్తారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపికారెడ్డిని కాంగ్రెస్‌లోకి రప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ దుండిగల్ తాండలో బుధవారం జరిగిన కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



కార్పొరేటర్ దొడ్డ వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్డ వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో, ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి అనువుగా ఈద్గా స్థలాన్ని జీహెచ్ఎంసీ సిబ్బందితో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ప్రశాంతమైన వాతావరణంలో, ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ హమాలి సంఘం కార్మికులు షాపూర్ నగర్ అడ్డ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులతో కలిసి సూరారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్మికులే కలిసి ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి స్వచ్ఛందంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందరు కలిసి మెలిసి ఒకరికొకరు సహకరించుకోవడం వల్ల మంచి వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జన సంచారం అధికంగా ఉన్నచోట మరిన్ని చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ హమాలి కార్మికులు ఒక కుటుంబంగా జీవిస్తూ, తమ సంపాదనలో చేతనైనంత సహాయం ఇతరులకు చెయ్యడం ఒక గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ నాయకులు దేవదానం, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు అంజయ్య ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు నర్సింహారెడ్డి, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా మందిర హై స్కూల్, క్లేటన్ ప్రీ-స్కూల్ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్..

కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ లో ప్రీ-స్కూల్ విద్యార్థులకు బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి పిల్లలు చాలా అడ్వాన్స్‌గా ఉన్నారని వారి కంటే ఉపాధ్యాయులు ఇంకా బెటర్‌గా ఆలోచన చేసి విద్యను అందించాలన్నారు. విద్యారులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. అనంతరం యూ.కే.జీ పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. చిన్నారి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివేకానంద విద్యా మందిర్ సంస్థల చైర్మన్ మండవ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా కరెస్పాండెంట్ ఎం.సునీత వైస్ ప్రిన్సిపాల్ పి.లత ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజిగగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె బాలానగర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులతో నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారంపై ఆమె చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తద్వారా పార్టీ విజయం సులభం అవుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆమె కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం పార్టీని కార్యకర్తలను సమన్వయం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. సునీత గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ సర్వీస్ రోడ్డును తొలగించిన అధికారులు



- సంతృప్తి వ్యక్తం చేస్తున్న వాహనదారులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలో ముంబై జాతీయ రహదారిని ఆనుకుని, వివేకానంద నగర్ కాలని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి వివేకానంద నగర్ కమాన్ వరకు ఉన్న ఫుట్ పాత్‌లు, సర్వీస్ రోడ్లను ఆక్రమించుకుని, అక్రమ పార్కింగ్ ఏర్పాటు చేసుకున్న షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలపై ఎట్టకేలకు, జీహెచ్ఎంసీ అధికారులు కొరాడా ఝులిపించారు. గతంలో ఎన్ని ఫిర్యాదులు అందినా అధికారులు స్పందించకపోవడంతో, వ్యాపార సంస్థలు ఫుట్ పాత్‌లను ఆక్రమించుకుని అక్రమ పార్కింగ్ ఏర్పాటు చేసుకుని తమ పబ్బం గడుపుకున్నాయి. దీంతో అధికారుల పై ఆరోపణలు వెల్లువెత్తడంతో, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ స్పందించి, బుధవారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య జేసీబీ సహాయం ఆక్రమణలను తొలగించారు. బడా వ్యాపార సంస్థల ఆక్రమణల వల్ల ఈ మార్గంలో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్‌లో వాహనాలు ఇరుక్కుపోవడంతో, నరకం అనుభవించిన వాహనదారులకు ఈ ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు ఊరట నిస్తుందని అంటున్నారు. వాహన దారులు, గతంలో స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపడంతో, స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఉప్పల ఏకాంత్ గౌడ్ హై కోర్టును ఆశ్రయించారు. బడా వ్యాపార సంస్థలు సాగిస్తున్న అక్రమాలను ఆధారాలతో సహా ఏకాంత్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ నెల 3 తేదీన డబ్ల్యూపీ 8842 కేసు వేయడంతో 10 తేదిన కోర్టులో వాదనలు ఉండటంతో, స్పందించిన కూకట్‌పల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల సహాయంతో, సర్వీస్ రోడ్డు, ఫుట్ పాత్‌ల ఆక్రమణలు జేసీబీల సహాయంతో తొలగించారు.

కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలో శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధి దుండిగల్ తాండలోని ఆయన నివాసంలో బుధవారం కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, భారత్ కుమార్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కుంటి నాగరాజు, నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, తాగు నీటి సరఫరా, పాఠశాలల మరమ్మతులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్ళు, సీఎంఆర్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజేందర్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ గౌతమ్ పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ అకౌంట్స్ సెర్ప్, డీఆర్‌డీఏ ద్వారా చేయించినట్టు తెలిపారు. ఎస్టిమేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్టు వివరించారు. త్వరలో గ్రౌండింగ్ పూర్తవుతుందని కలెక్టర్ సీఎస్‌కు వివరించారు. గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర పనులు వచ్చే విద్యా సంవత్సరంలోపు పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందించే వనరులను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తాగునీటి సరఫరా చేయాలన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలనీ, ఇప్పటికే ప్రారంభించిన సెంటర్స్‌ల్లో ధాన్యం కొనుగోళ్లల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని, సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు, ఎండా కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన విధంగా ప్రణాళికా ప్రకారం వైద్య, ఆరోగ్యశాఖ అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈవో విజయకుమారి, డీఆర్డీఏ పీడీ సాంబ శివరావు, డీపీఓ వెంకయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో, రజక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చాగంటి అశోక్‌తోపాటు డివిజన్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ నేతతో కలిసి, వివి నగర్‌లోని తన నివాస కార్యాలయంలో, క్యాలెండర్ ఆవిష్కరించిన స్థానిక శాసనసభ సభ్యులు గాంధీ, హిందు సాంప్రదాయం ప్రకారం ఉగాది పర్వదినం నుంచి నూతన పంచాంగం కార్యక్రమంలో భాగంగా క్యాలెండర్ అవిష్కరించారు. శుభపరిణామం, చాకలి ఐలమ్మ పోరాట ప్రతిమను ప్రతిఒక్క రజక సంఘం నాయకులు అలవర్చుకుని, పేద రజక కుటుంబాలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. రజక సంగం సబ్యులకు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరి చిన్నోల శ్రీను, 115 డివిజన్ అధ్యక్షులు శ్రీను రజక, ఎం.వెంకటయ్య, నరసయ్య, ఆంజనేయులు, బంగారయ్య, జంగయ్య, ఎస్. వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ పీసీసీ సభ్యుడు ఫతేనగర్ నందు బుధవారం జన్మదినం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫ్యాబ్రికేషన్ నర్సింగ్ దీపక్ రవి రెడ్డి గ్రేటర్ హైదరాబాద కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎర్రవెల్లి అశోక్ చారి, యూత్ కాంగ్రెస్ చిటకోర్ కృష్ణ, నరేష్, ఇందిరాగాంధీపురం, గౌతమ్ నగర్ మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు నందకు ఇంటికి వెళ్ల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ-బాలానగర్

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు



నవతెలంగాణ-దుండిగల్

యువత చెడు వ్యసనాలకు దారి తీసే విధంగా ఉండడంపై ఎస్‌ఓటీ పోలీసులు ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఓటి పోలీసులు బుధవారం ముగ్గురు గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ, బౌరంపేట రోడ్ పరిధిలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ బహిరంగ ప్రదేశంలో ఒరిస్సా నుంచి వచ్చి లేబర్ పని చేస్తున్న ముగ్గురు యువకులు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశ పడ్డారు. ఈ మేరకు ఒడిశాలోని తెలిసిన మిత్రుడు రావణ్‌ను సంప్రదించి... గంజాయిని పంపించాలని కోరారు. రావణ్ స్వయంగా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వచ్చి కిలోకు రూ. 7,000 చొప్పున ఇచ్చాడు. ఇక్కడ దీనిని కేజీకి రూ.15,000 చొప్పున కేవలం ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికులకు అమ్ముతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు.. నిందితులు రంజన్ దాస్, కేశవ్ కౌర్ కె.గంగాలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.33,750 విలువ చేసే 1.35 కేజీల గంజాయిని, ఒక సెల్ ఫోన్, రూ. 38,750 స్వాధీనం చేసుకున్నారు. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లోని ప్రజలు నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ఆయన నివాసంలో బుధవారం వారు సమస్యలను తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వారి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్



అందుబాటులో ఉండే అభ్యర్థులనే గెలిపించుకుందాం..



- గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ పిలుపు
- మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా వైష్ణవి ప్రసాద్ పోటీ
- పలు సంఘాలతో భేటీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తిని గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా వైష్ణవి క్యాటరింగ్ అధినేత పెండ్యాల శేష సాయి వరప్రసాద్ (వైష్ణవి ప్రసాద్) బరిలో నిలుస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా వైష్ణవి ప్రసాద్‌ను సూరారం కాలనీలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, వాసవి ఆర్య వైశ్య సంఘం సభ్యులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ అభ్యర్థి ఎప్పుడు ఏ పార్టీలో మారుతున్నాడు తెలియడం లేదని... అలాగే ఏ పార్టీ ఎప్పుడు ఏ కోణంలో మునిగిపోతుందో కూడా అర్థం కావడం లేదని కావున నాయకులు మనకు అందుబాటులో ఉన్న వారిని గెలిపించుకుంటే స్థానికంగా అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైష్ణవి ప్రసాద్ సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడని వైష్ణవి కాట్రాల ద్వారా చక్కటి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని అలాంటి వ్యక్తిని గెలిపించుకున్నట్లైతే ఎల్లప్పుడు మనకు అందుబాటులో ఉండి మనకు ఎంతగానో ఉపయోగపడతారని ఆయన సంఘ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ మాట్లాడుతూ... సామాన్యుడు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని, తనకు స్థానిక సమస్యలపట్ల పూర్తి అవగాహన ఉందని, తనను గెలిపిస్తే భూకబ్జలను నిలువరించి, సాధారణ ప్రజానీకానికి మెరుగైన సేవలు చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాసవి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు దారం ఇంద్రసేన గుప్త, ప్రభాకర్ గుప్త, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారులు రమేష్ సర్వేపల్లి, రాంబాబు, సంజీవరావు, సుబ్రహ్మణ్యం, హరి రాఘవేంద్ర ప్రభృతులు తదితరులుపాల్గొన్నారు.

వైశ్య కులంలో మెరిసిన డాక్టర్ సుశ్రుత్ కుమార్



- మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా
- ఆర్యవైశ్య సంఘం,తిరుమల ఎంటర్ప్రైజెస్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సభ్యుల ఘన సన్మానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వైశ్య కులస్తులు వ్యాపారాలలోనే కాకుండా,ఉన్నత చదువులు చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మంగళవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు,వ్యాపారవేత్త డాక్టర్ బండారు శ్రీనివాస్ గుప్తా, ధనలక్ష్మిల కుమారుడు డాక్టర్ సుశ్రుత్ కుమార్ కార్డియాలజీ విభాగంలో డిఎం.గా రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంక్(బంగారు పతకం)సాధించిన సందర్భంగా ఆయనను ఆర్యవైశ్య సంఘం, తిరుమల ఎంటర్ప్రైజెస్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ, కమిటీ సభ్యులు సన్నిహితులు, ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్శీ ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని పేద,మధ్యతరగతి ప్రజలతోపాటు వైశ్య సంఘ భవనంలో ఉచితంగా వైద్య సేవలు అందించాలని సంఘం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ సుశ్రుత్ కుమార్‌కు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంతటి అరుదైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులతోపాటు,జగద్గిరిగుట్ట డివిజన్‌కు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి, మేడ్చల్ జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన డాక్టర్ సుశ్రుత్ కుమార్‌ను ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నతుడిగా ఎదిగి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా బంగారు పతాక అవార్డు గ్రహీత డాక్టర్ బండారు సుశ్రుత్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలు సాకారం చేసేందుకు ఎంతో కష్టపడి చదివి వైద్యుడినయ్యానని, సామాజిక సేవే లక్ష్యంగా తాను వైద్య సేవలు అందిస్తాని స్పష్టం చేశారు. జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామచంద్రగుప్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మెన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ఉపాధ్యక్షులు షెర్విరాల కృష్ణమూర్తి గుప్తా, తిరుమల ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ పార్ట్నర్స్ సిహెచ్.భాస్కర్ రెడ్డి, కూరపాటి కరుణాకర్ రాజు, కూరపాటి శ్రీరామరాజు, పాండాల శ్రీనివాస్ గౌడ్ వైద్యులు పాల్గొని సన్మానించారు.

ఓబీసీ మోర్చా రాష్ట్రకార్య సభ్యులుగా రంగా శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీనగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకులు, మేడ్చల్ జిల్లా గీత మోర్చా కార్యనిర్వహకులు రంగా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా బిజెపి పార్టీకి కార్యకర్త స్థాయి నుండి అంకితభావంతో పనిచేసినందుకు తన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పజెప్పారన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

డిప్యూటీ మేయర్ రంజాన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండగ అని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మానవళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రవృత్తులతో జరుపుకోవాలని గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరి మణులకు డిప్యూటీ మేయర్ పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

15న స్వాలోయింగ్ ది నేషన్ పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఐక్య రాజ్య సమితి మాజీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్, మహిళా విభాగం పూర్వ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ లక్ష్మీ మురుదేశ్వర్ పూరి రచించిన స్వాలోయింగ్ ది నేషన్ పుస్తకావిష్కరణ సభ ఈ నెల 15న నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్లో జరగనున్నట్టు నిర్వాహకుల్లో ఒకరైన బాబీ కాందారియా తెలిపారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ రంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న లక్ష్మీ తన కార్య నిర్వహణ అనుభవాలతో ఇప్పటికే పలు పుస్తకాలు రచించారని చెప్పారు. ఈ నెల 15న జరిగే పుస్తకావిష్కరణ సభలో అపోలో ఆస్పత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి, ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్ జంగ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభ ఖైతాన్ ఫౌండేషన్, కితాబ్ నిర్వహిస్తున్నాయని, సాహితి ప్రియులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సీనియర్ సిటిజన్స్ సేవలు అనేకమందికి స్ఫూర్తి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- మధ్యాహ్న ఉచిత భోజనం, చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/బేగంపేట

తమ వయసును సైతం లెక్కపెట్టకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్ సేవలు అనేకమందికి స్ఫూర్తినిస్తాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్ డివిజన్ లోని బీకేగూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న మిత భోజన కార్యక్రమాన్ని, చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పలువురికి బోజనాలు వడ్డించి, తాను భోజనం చేసి ఎంతో రుచికరంగా, నాణ్యతతో వంటలు చేయించడం పట్ల నిర్వహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల నుంచి ప్రతీ సంవత్సరం వేసవిలో రెండు నెలల పాటు సీనియర్ సిటిజన్స్‌తో పాటు పలువురు దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తూ వారి ఆకలిని తీరుస్తున్నారని ప్రశంసించారు. రోజుకు సుమారు 300 మందికి భోజనాలు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. ఇవే కాకుండా హెల్త్ క్యాంప్ లు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సనత్ నగర్ లోని సీనియర్ సిటిజన్స్ అనేకమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చేపట్టే అనేక కార్యక్రమాలకు ఇప్పటి వరకు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ వచ్చానని, ఇక ముందు కూడా అదేవిధంగా తన సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించారు. సీనియర్ సిటిజన్స్ సేవా కార్యక్రమాలతో పాటు వారి ఆరోగ్యం విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ ల బీఆర్‌ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ పార్థసారధి, సీనియర్ సిటిజన్స్ సభ్యులు మాణిక్ రావ్, కష్టారెడ్డి, సహదేవ్ గౌడ్, రాంమూర్తి, ప్రసాద్, డాక్టర్ శ్యాం సుందర్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అశోక్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, ఆకుల రాజు, భూపాల్ రెడ్డి, మాధవరావు, పియూష్ గుప్తా, టిల్లు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌పీఆర్ హిల్స్ క్రికెట్ మైదానంలో రంజాన్ వేడుకలకు ఏర్పాట్లు

నవతెలంగాణ - జూబ్లీహిల్స్.

రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ముస్లిం మైనార్టీ సోదరులు నమాజ్ చేసుకునే వీలుగా రహమత్ నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ క్రికెట్ మైదానంలో ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు ఇతర కాంగ్రెస్ నాయకులు బుధవారం మైదానాన్ని సందర్శించి పరిశీలించారు. ఈద్గా ఏర్పాటుకు జీహెచ్ఎంసీ తరఫున నిధులు విడుదల చేసి, పండుగ రోజు ముస్లిం సోదరులకు ఎవరికి ఇబ్బంది కలగకుండా చూడాలని, మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు.

ఓయూలో అల్పాహారంలో బల్లి

- బీఈడీ విద్యార్థుల ఆందోళన





నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఈడీ కళాశాల మెస్ లో బుధవారం ఉదయం విద్యార్థులు అల్పాహారం ఆరగిస్తున్న వేళ ఒక విద్యార్థి ప్లేట్ లో బల్లి రావడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ వార్డెన్ డా.కొరెముల కార్యాలయానికి వెళ్లగా ఆ మెస్ తమ పరిధిలోకి రాదని చెప్పడంతో విద్యార్థులు వెను దిరిగారు. అనంతరం విద్యార్థులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో మెస్ లో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులను చీఫ్ వార్డెన్ బదిలీ చేశారు. ఇలా బల్లి అల్పాహారంలో వస్తే తమ ఆరోగ్యానికి జరగ రానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు తమ మెస్‌ను చీఫ్ వార్డెన్ పరిధిలోకి మార్చాలని బీఈడీ విద్యార్థులు పట్టుబట్టడంతో పై అధికారుల నిర్ణయం మేరకే నడుచుకుంటానని చీఫ్ వార్డెన్ తెలిపారు.

ఈ ఘటనపై ప్రిన్సిపాల్ రవీందర్ కె మూర్తి స్పందిస్తూ ఇది పాత హాస్టల్ అని.. విద్యార్థులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీసీ దృష్టికి తీసుకు వెళ్లి త్వరలోనే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తున్నట్టు చెప్పా రు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఏఏటీఎస్ మెంబర్ షిప్ స్పాట్‌లైట్‌లో డా. లోకేశ్వరరావు సజ్జా



నవతెలంగాణ-బంజారా హిల్స్

భారతదేశానికి చెందిన అగ్రగామి కార్డియోథొరాసిక్ సర్జన్ అయిన డాక్టర్ లోకేశ్వరరావు సజ్జాకూ ప్రతిష్టా త్మకమైన అమెరికన్ అసోసియేషన్ ఫర్ థొరాసిక్ సర్జరీ (ఏఏటీఎస్) మెంబర్‌షిప్ స్పాట్‌లైట్‌లో ఆయన మెంబర్‌షిప్ ప్రదర్శించారు. ఏఏటీఎస్ మెంబర్‌షిప్ స్పాట్‌లైట్‌లో ప్రదర్శించబడిన భారతదేశంలో ప్రాక్టీస్ చేస్తున్న మొదటి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సజ్జా కావడం వలన ఈ ముఖ్యమైన మైలురాయి ఒక ప్రత్యేకతను సంతరిం చుకున్నది. ఈ క్రమంలో ఆయన నవ తెలంగాణ విలేకరితో మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్‌లో నుంచి వచ్చిన డాక్టర్ సజ్జా ప్రయాణం పట్టుదలకు, అంకితభావానికి గొప్ప నిదర్శనం. అతను గుంటూరు మెడికల్ కాలేజీ నుండి తన ఎంబీబీఎస్, తరువాత జిప్మర్ (జెపిపీఎంఈఆర్), పాండిచ్చేరి నుండి జనరల్ సర్జరీలో ఎంఎస్, ఆల్-ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎంఎస్), న్యూ ఢిల్లీ నుండి కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జరీలో ఎం.సీహెచ్ పొందారు. యూఎస్‌లోని టెక్సాస్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్. డెంటన్ ఎ కూలీ ఆధ్వర్యంలో అధునాతన హృదయనాళ శిక్షణతో అతని విద్యాసంబంధ కార్యకలాపాలు ముగిశాయి

కార్డియోథొరాసిక్ సర్జరీపై డాక్టర్ సజ్జా ప్రతిభ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించింది.అతను భారతదేశంలో కరోనరీ సర్జరీని అభివృద్ధి చేయడానికి అంకితమైన సొసైటీ ఆఫ్ కరోనరీ సర్జన్స్ వ్యవస్థాపకుడు కూడా. సజ్జా హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్‌గా అతని నాయకత్వంలో 2019 లో భారత ప్రభుత్వంచే సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌గా గుర్తింపు పొందారు. స్వతహాగా వినూత్నమైన ప్రయోగాలు ఇష్టపడే ఆయన ఈ రంగానికి అందించిన సేవలు అపురూపమైనవీ అతను మెకానికల్ ప్రొస్తెటిక్ హార్ట్ వాల్వ్‌ను అభివృద్ధి చేయడంలో ముందున్నారు. అమెరికాతో పాటు భారతదేశంలోనూ పేటెంట్లను కలిగి ఉన్న ఆయన దీర్ఘకాల నోటి ప్రతిస్కందక అవసరాన్ని తొలగించారు. అదనంగా,అతని మామరీ ఆర్టరీ సపోర్ట్ ప్లాట్‌ఫారమ్ (MASP) రూపకల్పన CABG విధానాలలో శస్త్రచికిత్స ఫలితాలను మెరుగుపరిచారు.

21 వేల ఓపెన్ హార్ట్ సర్జరీల అనుభవంతో,డాక్టర్ సజ్జా భారతదేశంలో కార్డియాక్ సర్జరీలో మల్టీసెంటర్ రాండమైజ్డ్ ట్రయల్స్‌కు నాయకత్వం వహిస్తున్నట్టు అతని "PROMOTE Patency Study' అనేది కార్డియాక్ సర్జరీలో భారతదేశం మొదటి మల్టీసెంటర్ రాండమైజ్డ్ కంట్రోల్డ్ ట్రయల్‌గా ప్రపంచ గుర్తింపు పొందిందన్నారు. ప్రస్తుతం, అతను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, న్యూఢిల్లీ మద్దతుతో "PREDICT స్టడీ"కి నాయకత్వం వహిస్తున్నట్టు కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, న్యూఢిల్లీ, డాక్టర్ సజ్జా ప్రతిభ సరిహద్దులకు మించి విస్తరించి ఉందని వీరు మల్టీ-సెంటర్ ఇంటర్నేషనల్ ట్రయల్స్‌లో చురుకుగా పాల్గొంటూ, కార్డియాక్ సర్జరీలో ప్రపంచ పురోగతికి దోహదపడుతున్నారు.

AATS, STS, EACTS,ASCVSతో సహా గౌరవనీయమైన అంతర్జాతీయ సంస్థలలో సభ్యులుగా ఉన్న ఆయన అంతర్జాతీయ సమావేశాలలో అనేక పరిశోధనా పత్రాలను సమర్పించారు.వీరి విస్తృతమైన ప్రచురణ రికార్డు పీర్-రివ్యూడ్ ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో 110 కథనాలను మించిపోయాయనీ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కార్డియోవాస్కులర్-థొరాసిక్ సర్జన్స్ (2023-2024 ప్రెసిడెంట్‌గా నిస్వార్థంగా సేవ అందించిన డాక్టర్ లోకేశ్వరరావు సజ్జా గ్రామీణ ప్రాంతం నుండి ట్రయల్ బ్లేజింగ్ కార్డియోథొరాసిక్ సర్జన్‌గా చేసిన ప్రయాణం, భారతదేశంలో కార్డియాక్ కేర్, పరిశోధనలను అభివృద్ధి చేయడం అతని అచంచలమైన అంకితభావానికి, వినూత్న స్ఫూర్తికి, నిబద్ధతకు నిదర్శనమని తెలుపవచ్చు. మరింత సమాచారం కోసం ఈ వెబ్ సైట్ సందర్శించాలని వారు తెలిపారు. https://www.aats.org/aats-member-spotlight లేదా, సీనియర్ కన్సల్టెంట్ సర్జన్ సజ్జా హార్ట్ ఫౌండేషన్ మొబైల్ నెంబర్ 91 90000 93574 ను సంప్రదించాలన్నారు.



జార్జ్‌కు ఎమ్మెల్యే నివాళ్లు

నవతెలంగాణ-ఓయూ

మెట్టు గూడ డివిజన్‌కు చెందిన పాస్టరేట్ కమిటీ మెంబర్ పసుపులేటి జార్జ్ రేనాల్డ్ మరణం తనకు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ అన్నారు. మెట్టు గూడ లోని సెయింట్ మర్క్స్ చర్చ్ లో పసుపులేటి జార్జ్ రేనాల్డ్ పార్థివదేహానికి బుధవారం ఆయన నివాళులు అర్పించి, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఆయనతో తనకు నాకు చాలా దగ్గరి సన్నిహిత్యం ఉండేదని తెలిపారు.పాత రోజులను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు.



ఓయూను క్లోజ్డ్ క్యాంపస్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

ఓయూను క్లోజ్డ్ క్యాంపస్‌గా చేసి క్యాంపస్‌లో విద్యా వాతావరణాన్ని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ నాయకులు ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి లక్ష్మీనారాయణకు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి విద్యార్థి నెల్లి సత్య మాట్లాడుతూ ఓయూ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా బయట వాహనాలు, వ్యక్తులు క్యాంపస్ లోపలికి ప్రవేశించకుండా ఎన్సీసీ గేటు నుంచి అడిక్మెట్ ఫ్లైఓవర్‌ను కలుపుతూ వేస్తున్న రోడ్డును ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, నాయకులు శ్రీకాంత్, అశ్వన్ లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు పాదయాత్ర

- శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వరకు..
- పాదయాత్ర చేపట్టిన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-బేగంపేట్/జూబ్లీహిల్స్

ప్రత్యేక సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటయ్యే వరకు వివిధ కార్యక్రమాల ద్వారా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ జిల్లా సిద్ధించాలని కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సమితి సభ్యులు బుధవారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం నుంచి బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ముందుగా సికింద్రాబాద్ లోని శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే ఈ ప్రాంతం ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను అందజేసినట్టు వివరించారు. జిల్లా ఏర్పాటయ్యే విధంగా ఆశీర్వదించాలని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ అమ్మవార్లను మొక్కుకున్నట్టు తెలిపారు. జిల్లా ఏర్పడిన వెంటనే అమ్మవార్లకు 1116 టెంకాయలను సమర్పించి మొక్కును తీర్చుకుంటామని చెప్పారు. వచ్చే వారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయం నుంచి జూబ్లిహిల్స్ పెద్దమ్మ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్రను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాధం బాల్ రాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, బాబురావు, సభ్యులు జగదీష్, శ్రీకాంత్ రెడ్డి, కష్ణ ముదిరాజ్, అశోక్, సుధాకర్ రెడ్డి, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లోకి హెక్టార్ బ్లాక్ స్టార్మ్..

- ప్రవేశపెట్టిన ఎం.జి మోటార్స్





నవతెలంగాణ - బంజారా హిల్స్

ప్రస్తుతం మార్కెట్‌లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఎం.జి మోటార్స్ సంస్థ నూతనంగా హెక్టార్ బ్లాక్ స్టార్మ్ అనే నూతన వాహనాన్ని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ మేరకు బుధవారం బంజారాహిల్స్ లోని ఎంజి రామ్ షోరూంలో సంస్థ భారతీయ చీఫ్ బిజినెస్ ఆఫీసర్, సీబీఓ,మాట్లాడుతూ 2019లో భారతదేశంలో హెక్టార్ భారతీయ ఎస్‌యూవీ ఎంజీ మోటార్స్ మధ్యతరగతి సాధారణ ప్రజలతో పాటు వీఐపీలు వ్యాపారవేత్తలు సైతం 'ఇది మా సొంతం మా ఇంటి వద్ద ఉండాలి మేము ఈ వాహనాన్ని నడపాలి' అని ఉత్సాహంగా తమ షోరూమ్ లకు పరుగులు పెడుతూ ప్రతి ఒక్కరు తమకు ఈ వాహనం కావాలి అంటూ కోరడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇంతకన్నా ఉదాహరణ తాను చెప్పలేనన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయర్

నవతెలంగాణ-ఓయూ

శ్రీ సత్య సాయి సేవా సంస్థ తార్నాక మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో తార్నాకలోని మౌలాలి బస్ స్టాప్ వద్ద చలివేంద్ర కేంద్రాన్ని, ఉచిత మజ్జిగ శిబిరాన్ని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తాకిడి నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగు నీటి సౌకర్యం, ఉచిత మజ్జిగ అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక మహిళా విభాగం కోర్డినేటర్ మీనాక్షి దేవి, సేవా సంస్థ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఓటర్లు ప్రలోభాలకు గురి కావద్దు



- కార్పొరేటర్ వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోయే ఎన్నికల సందర్భంగా ఓటర్లు ప్రలోభాలకు లొంగొద్దని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. బీఆర్ ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు విజయానికి తొడ్పాడే విధంగా, జరగబోయే ఎన్నికల విధి విధానాలపై జూబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రనగర్‌లో జరిగిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్,డివిజన్ బూత్ స్థాయి సభ్యులు,కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడంలో జూబ్లీహిల్స్ డివిజన్ కీలకమని సూచించారు. ఈ కార్యక్రమం లో బీఆర్‌ఎస్ నాయకులు, పెరిక కిరణ్, శంకర్, జ్యోతి, దీపక్, రమణమ్మ, ఉద్యవ ంకారులు విష్ణు నాయక్,విక్కీ,స్రవంతి, పుంటీ, వినయ్, మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

సాయన్న కుటుంబానికే బీఆర్ఎస్ కంటోన్మెంట్ టికెట్

- బీఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థిగా నివేదిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక బీఆర్ఎస్ టికెట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికే వరించింది. సాయన్న రెండో కుమార్తె నివేదిత పేరును మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ బుధవారం ప్రకటించారు. నివేదిత సోదరి, సాయన్న మూడో కుమార్తె లాస్య నందిత గత అసెంబ్లీ ఎన్ని కల్లో ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలలకే రోడ్డు ప్రమాదంలో మతి చెందిన సంగతి తెలిసిందే. దాంతో మే 31న కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికలు జరగనున్నాయి. అయితే బీఆర్ఎస్ నుంచి పలువురు ఆశావాహులు టికెట్ ఆశించినా కేసీఆర్ మాత్రం సాయన్న బిడ్డ నివేదితను అభ్యర్థిగా ప్రకటించారు. నివేదిత రాజకీయంగా అపార అనుభవం ఉన్న మహిళ. ఎమ్మెల్యే సాయన్న ఉన్న రోజుల్లో నివేదిత చేదోడు వాదోడుగా ఉండి అప్పట్లో ఆయనకు సహకారాలు అందిస్తూ ఉండేది. సాయన్న మరణం తర్వాత పార్టీ అధిష్టానం నివేదితకే టికెట్ ఇవ్వాలని చూసింది. అయితే తన సోదరి లాస్య నందితకే అవకాశం ఇవ్వాలని నివేదిత కోరడంతో నందితకే టికెట్ పార్టీ కేటాయించింది. అనుకోని పరిస్థితుల్లో గెలిచిన రెండు నెలలకే ఆమె మతి చెందడంతో ఇప్పుడు కంటోన్మెంట్‌కు మళ్లీ ఉప ఎన్నిక అనివార్యమైంది.

నివేదిత దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న గీత దంపతుల రెండో కుమార్తె 24 నవంబర్ 1984న హైదరాబాద్ లో ఆమె జన్మించారు . సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ఆమె విద్యాభ్యాసం కొనసాగింది. ఎస్ఆర్ నగర్‌లోని గౌతమి జూనియర్ కాలేజీ నుంచి ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం జేఎన్టీయూ పరిధిలోని భోజిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కాలేజీ నుంచి బీటెక్ పూర్తి చేశారు.నివేదితకు చిన్నప్పటి నుంచి రాజకీయాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంది. ముఖ్యంగా సాయన్న ఎక్కడికి వెళ్లినా నివేదిత వెంట కనిపించేవారు. అలా బీఆర్ఎస్ శ్రేణులందరితోనూ ఆమెకు మంచి పరిచయా లున్నాయి. అందరినీ అన్నా అంటూ ఆప్యా యంగా పిలుస్తూ గులాబీశ్రేణులందరితోనూ కలుపు గోలుగా ఉంటారు నివేదిత. నివేదిత దివంగత సాయన్న చివరిరోజుల్లో ఆయన వెంటే ఉండి, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే తన సోదరి లాస్యనందితను గెలిపించుకోవడం లోనూ నివేదిత ముఖ్యపాత్ర పోషించారు. లాస్యనందితకు కీలకమైన సూచనలు, సలహాలు చేస్తూ పెద్దదిక్కుగా నిలిచారు.



గుడి పడవ ఉగాది వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

సోమవంశ్ ఆర్య క్షత్రియ సమాజ్, మిత్రాంగన్ వారి ఆధ్వర్యంలో బుధవారం "గుడి పద్వ ఉగాది వేడుకలు" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మహారాష్ట్రీయులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని వారు పేర్కొన్నారు.శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సీడీ. చవాన్ మాట్లాడుతూ. తెలుగురాష్ట్రాల్లో ఉన్న మహారాష్ట్ర ప్రజలను ఒక వేదిక పైకి తీసుకు వచ్చి కలిసి మెలిసి ఐక్యతతో సామాజ్ అభివృద్ధి చేస్తు , సంస్కృతి సంప్రదాయలను సంరక్షణ కోసం పాటు పడాలని సీడీ చావాన్ పేర్కొన్నారు. ఉగాది పండుగ మన భారతీయ సంస్కృతి సంప్రదాయలతో పాటుగా ప్రకృతి యొక్క విశిష్టలను తెలియపస్తోంది అన్నారు.కార్యక్రమంలో రేణుకా చవాన్, ఉషా దిల్లికర్, వనిత, ఉమా, ఉమా కాంబ్లే, సునైనా, బేబీ శంకపాల్, గణేష్, అనిత పాల్గొన్నారు.

తార్నాకలో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బుధవారం సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక, మెట్టుగూడ మున్సిపల్ డివిజన్‌ల పరిధిలో జీపు యాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. లాలాపేట సత్యా నగర్ శ్రీపురి కాలనీ, చంద్రబాబు నగర్, లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. లాలాపేట వివేకానంద చౌక్ వద్ద కార్నర్ మీటింగ్‌లో కిషన్ రెడ్డి మాట్లాడారు. కరోనా కాలంలో దేశ ప్రజలందరికీ ఉచితంగా టీకాలు, పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా తాను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని పేర్కొన్నారు. మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి, వేణు యాదవ్, వెం కటేష్ గౌడ్, బండ చంద్రారెడ్డి. వీరన్న ,రాము, సంపత్ సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హబ్సిగూడాలో ఈటల ప్రచారం..



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ , హబ్సిగూడ డివి జన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ లోని కాకతీయనగర్ పార్క్, సాయిసుక అపార్ట్మెంట్, రవీంద్ర నగర్ కాలనీలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లా చారి, చింతకింది ప్రవీణ్, సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, అన్నం రాఘవరెడ్డి ,గడ్డం సాయికిరణ్ ,జిల్లల రవీందర్ రెడ్డి,గాదె శ్రీనివాస్ రఘుపతి గౌడ్, వెంకన్న గౌడ్,రుద్ర శేఖర్, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ విమల రణదీవే పోరాటం, మనకు స్ఫూర్తి..

_ సీఐటీయు జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, అధ్యక్షురాలు ఎం. మీనా



నవతెలంగాణ-ధూల్ పేట్

కామ్రేడ్ విమల రణదీవే పోరాటాలను మనం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఐటీయు జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, అధ్యక్షురాలు ఎం. మీనాలు అన్నారు. ఆమే 107వ జయంతిని పురస్కరించుకుని సీఐటీయు సౌత్ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించి ఆమె చిత్రపటానికి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విమల రణదీవే ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి, ఆమె 12, 13 వ ఏటనే సేవాదళ్ వాలంటరీగా వలసలకు వ్యతిరేక జాతీయవాద ఉద్యమంలో చేరారన్నారు. ముంబై కార్మికులను సంఘటితం చేయటంలో ఆమె చురుకుగా పాల్గొని కార్మికుల సంగటితం చేయుటకు, సమస్యల పరిష్కారానికై పోరాడిందని గుర్తు చేశారు. మొట్టమొదటి మహిళా విభాగం అయినా ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ ఏఐసిడబ్ల్యూడబ్ల్యూ, సీఐటీయు వ్యవస్థాపక కన్వీనరగా చేస్తూ ఆమె మరణించే వరకు ఆ పదవిలో కొనసాగిందని తెలిపారు. అనేక రకాల దోపిడీదారుల దోపిడీలను అంతం చేసే వరకు పోరాటాలను చేసిందని పేర్కొన్నారు. అనేకమంది బలవంతులపై ఆమె కొనసాగించిన పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లటం మన కర్తవ్యమని, అదే క్రమంలో సమస్యల పరిష్కారానికై ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులను సత్కరించడం ఉత్తమ సంస్కారం



శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-కల్చరల్

ఉగాది నాడు సంప్రదాయంగా ప్రముఖులను సత్కరించటం ఉత్తమ సంస్కారం అని రాష్ట్ర శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో క్రోధి నామ ఉగాది పురస్కరించుకొని వివిధ రంగాల ప్రముఖుల పేరిట ఏర్పరచిన అవార్డులను భిన్న రంగాల్లో ప్రతిభా వంతులతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులను అందుకోబోయే తెలుగు ప్రముఖులకు సత్కారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి అవార్డులు బహుకరించి అభినందించారు. సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ కె.వీ.రమణ అధ్యక్షత వహించిన వేదిక పై సౌజన్యం అందించిన భోగరాజు మూర్తి తదితరులు పాల్గొనగా కిన్నెర రఘురాం స్వాగతం పలికారు. అవార్డ్స్ గ్రహీతలు: పోలీస్ విశ్రాంత ఉన్నత అధికారి జె.వీ.రాముడు, శాంత బయోటెక్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి, జస్టిస్ శేష శయన రెడ్డి, ఇస్రో శాస్త్రవేత్త కమలాకర్, రంగస్థల ప్రముఖుడు బి.ఎల్.రెడ్డి, నాట్య గురువు డాక్టర్ జొన్నలగడ్డ అనురాధ, వాయులీన కళాకారిణి జయప్రద రామ మూర్తి వైద్యులు రాధా కిరణ్,అధ్యాత్మిక వేత్త వీ.సుబ్రహ్మణ్య శాస్త్రి పీ.వీ.ఎస్.ఎస్ ప్రసాద్ వున్నారు. పద్మశ్రీ పురస్కృతులు కోరెళ్ళ విఠలాచార్య, హరికథ కళాకారిణి ఉమా మహేశ్వరి, గడ్డం సమ్మయ్య స్థపతి వెలు ఆనంద చారి, దాసరి కొండప్పలను సత్కరిం చారు. దక్షిణా మూర్తి వ్యాఖ్యానం చేసిన కార్యక్రమానికి తొలుత ఆర్ట్ ఇండియా ఫౌండేషన్ వారిచే డాక్టర్ అనురాధ దర్శకత్వం లో మహాకాళి నత్య రూపకం ముగ్ధలను చేసింది.

టీఎన్జీవో అధ్యక్షులు ముజీబ్‌కు ఉగాది శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీ బ్యూరో

ఉగాది పండుగ పురస్కరించుకొని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని(ముజీబ్) బుధవారం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్, సెక్రటరీ ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, కోశాధికారి ప్రేమ్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్వో వహీద్, మొహ్మద్, స్కూల్ ఎడ్యుకేషన్ ప్రాథమిక సభ్యులు సుదర్శన్, సూర్యప్రకాష్, కిరణ్, లక్ష్మీపతి, శివ, అనిల్, గౌరిశంకర్, రాజు, మున్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాట్య వేడుకలు



నవతెలంగాణ-కల్చరల్

వేయి మందికి పైగా నత్య కళాకారులు క్రోధి నామ సంవత్సర ఉగాదికి స్వాగతం పలుకుతూ కూచిపూడి భరత నాట్య అంశాలతో త్యాగరాయ గానసభ వేదికను శోభాయమానం చేశారు. ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో గోల్డెన్ మెగా సెలబ్రేషన్స్ పేరిట శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. నాట్య గురువులు శ్రుతి కుందనాథ్, వేద భార్గవి, కాంచన కృష్ణ ప్రియల శిష్య బందం వేయికి పైగా ఈ నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారు. సంస్థ స్థాపకుడు విక్కీ మాస్టర్ కళాకారులకు జ్ఞాపికలు గురువులకు సత్కారం చేశారు.



IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT :: MEDCHAL
I.A. No. 387 of 2023
IN
O.S. No. 73 of 2022
(O.S. No.1968 of 2005 Old)

Between:-
Gunnala Mallesh ...**Petitioner / Plaintiff**
AND
Gunnala Balraj (died as per LRs) and others ...**Respondents/Defendants**
Boyini Mohan and others ...**Respondents/Proposed Defendants No. 8 to 10**

NOTICE

To,
1. Boyini Mohan, S/o. late B. Ramaiah, aged about 71 years, Occ: Business, R/o. H.No. 8-2-411, Kummariguda, Secunderabad-500 003
2. K. Rajender Singh, S/o. Kishan Singh, aged about 65 years, Occ: Business, R/o. Flat No. 2, Ambica Apartments, East Marredpally, Secunderabad-500 026
3. Smt. K. Lakshmi, W/o. Major K. Vivek, aged about 59 years, Occ: Housewife, H.No. Plot No. 58, ICRISAT Colony, Tarbund, Secunderabad-500009.
...Respondent / Proposed Defendant No.8 to 10

Please take notice that the above named petitioner/ Plaintiff filed an application under **ORDER 1 RULE 10 (2) RAW SECTION 151 of C.P.C AND RULE 28 OF C.R.P vide I.A.No.387 of 2023 in O.S.No.73 of 2022** on the file of above said Hon'ble Court, for Partition & Separate Possession in respect of schedule property. The above said application in **I.A.No.387 of 2023 in O.S.No.73 of 2022 is posted on 22-04-2024 at 10.30 AM** for your appearance and answer if any. Therefore, I, hereby requested you to appear in the above said application in **I.A.No.387 of 2023 in O.S.No.73 of 2022** on the file of above said Hon'ble Court, either in person or through an advocate on **22-04-2024 at 10.30 A.M., before the above** Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law.

// By order of Hon'ble court //
Sd/-PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/o.H.No.5-270/02
CHANDRA NAGAR, CHINTAL
HYDERABAD-500 054
Ph: +91 **9440346561**
Counsel for the petitioners

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Maddela Hussain, S/o.Lalaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the Plot No.693 (Southern Part), admeasuring 148.5 Sq.yards or 124.16 Sq.mtrs, in Survey Nos. 505 and 545, Situated at Nadergul Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, under Badangpet Municipal Corporation and Bounded as follows:-

NORTH :Plot No.693 Part
SOUTH:25' Wide Road
EAST : 20' Wide Road
WEST :Plot No.692

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned **within 7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A,
Balaji Enc Extn, East Kalyanpur,
Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: LB NAGAR
O.S.No.252 of 2024

Between :
T.Narsi Reddy and another ...Plaintiffs
And
All Concerned and the MRO, Saroornagar (M) ...Defendants

NOTICE

To
1.All concerned
2.The Tahsildar/Mandal Revenue Officer Saroornagar Mandla, Ranga Reddy District ...Defendants

Please take notice that, the above said plaintiffs filed the above suit against you and others for declaration to declare them as legal heirs of late Kum.Aishwarya Thatikonda before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District at LB Nagar vide O.S.No.252 of 2024. The said suit is coming for your appearance **on 29.04.2024.** Hence you are hereby informed to appear before the above said court **on 29.04.2024at 10.30 A.M.**, in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

(By order of the Court)
M/s.G.PAVAN KUMAR
Advocate
H.No.3-11-473/1, Shiva Mahendra Nilayam, Shiva Ganga Colony, LB Nagar, Hyd-500074.
Ph no.8142601555

IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT & SESSIONS JUDGE, R.R.DISTRICT, AT: L.B NAGAR
O.S.No.136 of 2022

Between:
1.Mohd.Ameenuddin S/O Mohd. Sultanubbidin, Aged about 38yrs, Occ: Business, R/O H.No.23-3-39, Sultan Shahi, Awami Hotel, Mogal pura, Charminar, Hyd-500002.
2.Mohd.Raziuddin S/O Mohd. Sultanubbidin, Aged about 34 yrs, Occ: Business, R/O H.No.23-3-38, Sultan Shahi, Mogalpura, Charmi nar, Hyderabad - 500065. ...Plaintiffs
And
16.Mohd Ibrahim, S/o Late Mohd Shareef, Aged about 41yrs, Occ: Business R/o H.No 23-2-286, Moghalpura, Hyderabad.
17.Mohd Ismail, S/o Late Mohd Shareef, Aged about 39 yrs, Occ: Business, R/o.H.No.23-2-286, Moghalpura, Hyderabad. ...Defendants No 16 & 17

Please take notice that the above O.S.No.136 of 2022 is posted to 23/04/2024, for your appearance i.e., Defendant No 16 & 17, hence you are hereby directed to appear before above said Hon'ble Court **on 23/04/2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits.

//BY ORDER OF THE COURT//
Sd/-
M/s.L.HARISH
ADVOCATE
Plot No.2, H.No.2-2-1105,
bathukammakunta Bagh Amberpet
HYD -13. Mob: 9948323614

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT: HAYATHANAGAR
O.S.NO.402 OF 2019

Between:
M.Narsi Reddy ...Plaintiff
And
Sri K.Manoj Reddy & others ... Defendants

To:
D-4 Smt.Mopuru Jayamma W/o: M.Naga Maheswara Reddy Aged about 65 Yrs Occ: Housewife, R/o: H.No.1-70, Street No, 8. Z.P. Tarnaka, Secunderabad.

SUMMONS

Take notice that the above named Plaintiff has filed the above suit for Suit for Declaration of Title and to Declare the Regd.Sale Deed Document No.8908/2006 dated: 17-04-2006 as null and void and for Perpetual Injunction in respect of Suit Schedule of Property against you and others. The above said case stands posted **to 02-05-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court for your appearance. If anybody having any objections if any they my file their claims and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

Schedule of Property

All that part and parcel of open Plot No.212 admeasuring 300 Square Yards of 250.83 Sq.Mtrs in Survey No.224, situated at Pasmamla Village, Abdullapurmet Revenue Mandal (Previously Hayathnagar Mandal), Ranga Reddy District and bounded by:

North :Plot No. 261
East :Plot no. 198
South: Plot no.213
West :25 ft. wide road

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s.S.SHEKHAR REDDY,
Advocates
D.No.3-9-419/1, Saraswathinagar Colony, Counsel for the Plaintiff. Mansoorabad, Hyderabad-500074. Cell:7989026886 & 9848092440.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: AT : SNAGAREDDY.
O.S.NO. 69 OF 2022

Between:
Smt. Mangali @ Battu Swaroopa, ...Plaintiff.
AND
M.V..N. Madhusudhan Raju & others, ...Defendants.

To,
Smt. D. Radha Laxmi W/O D.V.L.N. Raju, aged: 55 years, Occ. Household R/O H.No.8-3-222/B/7/28, Madhura Nagar, Yousuffguda, Hyderabad. (D.6)

WHEREAS the plaintiff has filed the above suit for partition and separate possession in respect of the suit schedule land against you and others. The said suit is posted to 02-05-2024 for your appearance. You are hereby required to appear on that day at 10:30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. SUDERSHAN,
Advocate,
Sangareddy.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client M/s AADVIK INFRA, a registered Partnership with PAN No. ACAFA0356M and Registration No.2990 of 2022, having Its registered Office at Flat No.1011, 10" Floor, Elysian, Kondapur, Ranga Reddy District, Telangana State, Inida, represented by its Partners namely Sri.Sidhar, Sri. Narender Reddy, Sri Vidyasagar Gollapalli and Sri. Thadur Jitender Reddy, have decided to dissolve the firm. Any person having any claim or objection may Intimate the undersigned in writing within 7 days from today with supporting documents in any,failing which my client shall proceed with the dissolution process as if there are no objections or claims from any person.

P. PURUSHOTHAM REDDY, Advocate
Flat No.304 A, Santosh Arcade, Netaji Nagar,Gaddiannaram,Hyderabad-500060
(M) 98400 14081

IN THE COURT OF THE HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE-CUM II Addl. METROPOLITAN MAGISTRATE, AT: MALKAJGIRI
O.S.NO. 232 OF 2024

Between:-
1. Smt.Meka Anantha Lakshmi, ...**Plaintiff**
And
1. The Thasildhar, Keesar Mandal, Opposite Keesara Police Station Lane, Keesar, Medchal-Malkajgiri District, Telangana State-501301.
2. All Concerned ....**Defendants**

NOTICE TO WHOMSOEVER IT MAY CONCERNED

Please take notice that all the persons whomsoever it may concerned that the Plaintiff filed the above suit for Declaration of Plaintiff as legal heirs of deceased Late. Meka Ramachandrudu, and all the concerned persons if any body having any objection, interest or claims to be raised before the court are hereby informed through this notice to appear before the Hon'ble II Addl. Junior Civil Judge CUM II Addl. Metropolitan Magistrate, At: Kushaiguda, either personally or through Advocate on **29-04-2024** at 10:30 a.m., failing which the Hon'ble Court shall proceed further as per the law.

SUIT SCHEDULE PROPERTY

All that open Plot No.51, admeasuring 225 Sq.Yds or 188 Sq.Mts, in Survey No. 402, situated at Rampally Village, Rampally Panchayat, Medchal Taluk, then Ranga Reddy District now at Medchal-Malkajgiri District and bounded as follows:

EAST :: **PLOT NO.50,**
WEST :: **PLOT NO.51/A,**
SOUTH :: **PLOT NO.59,**
NORTH :: **26" WIDE ROAD**

(BY ORDER OF THE HON'BLE COURT)
V. PRAMOD KUMAR (TS/847/2011)
Advocate, Hyderabad, 8886406555.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC): YADADRI BHUVANGIRI REGION
IN
Reference No. YB/MSEFC/TS-02-0018236/M/00002/2023

Between:
M/s. SUPRABAT TIMBER PVT LTD Sy. No. 513, Compound No. 181, Old Bowenpally, Secunderabad- 500011. ...Claimant
Vs
M/s. UNIQUE INDIA CONSTRUCTION Juiblee Enclave, 5th floor, Sinman Signature building, Plot No. 85, Sy.No. 67, Madhapur, Hitech City, Hyderabad-500081 ...Respondent

NOTICE

The above named claimant had filed a Reference and Statement of claim against the Respondent by invoking Section 18(1) of the MSMED Act of 2006, for recovery of dues. That the Respondent had failed to comply with previous notices for conciliation U/s. 18(2) OF The MSMED Act of 2006. Hence this Final Notice requires the Respondent to make his presence either in person or through an Authorized Person or through a counsel before the Facilitation Council, which is located at GM DIC S-27, Second Floor, Integrated Collectorate Complex (IDOC), Collectorate Yadadri Bhuvangiri, Located at Bhongir, Yadadri Bhuvanagiri District -508116. On 20.04.2014 at 11:00 AM In case of Non Compliance the said claim will be Decided on Merits.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC: YADADRI BHUVANAGIRI//
Chairman
Micro Small Enterprises Facilitation Council Yadadri Bhuvanagiri Region T.S

IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT & SESSIONS JUDGE, R.R.DISTRICT, AT: L.B NAGAR
I.A.No.146 of 2022
In
O.S.No.136 of 2022

Between:
1.Mohd.Ameenuddin S/O Mohd. Sultanubbidin, Aged about 38 yrs, Occ: Business, R/O H.No.23-3-39, Sultan Shahi, Awami Hotel, Mogal pura, Charminar, Hyd- 500002.
2.Mohd.Raziuddin S/O Mohd. Sultanubbidin, Aged about 34yrs, Occ: Business, R/O H.No.23-3-38, Sultan Shahi, Mogalpura, Charminar, Hyderabad - 500065. ...Petitioners/Plaintiffs
And
16.Mohd Ibrahim, S/o Late Mohd Shareef, Aged about 41 yrs, Occ: Business R/o H.No 23-2-286, Moghalpura, Hyderabad.
17.Mohd Ismail, S/o Late Mohd Shareef, Aged about 39yrs, Occ: Business, R/o H. No 23-2-286, Moghalpura, Hyderabad. ...Respondents/Defendants No 16 & 17

Please take notice that the above I.A No.146 of 2022 in O.S No.136 of 2022 is posted to 23/04/2024, for your appearance i.e., Respondent/Defendant No 16 & 17, hence you are hereby directed to appear before above said Hon'ble Court **on 23/04/2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits.

// BY ORDER OF THE COURT //
Sd/-
M/s.L.HARISH
ADVOCATE
Plot No.2, H.No.2-2-1105,
bathukammakunta Bagh Amberpet
HYD -13. Mob: 9948323614

IN THE COURT T OF HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A. No. 1145 OF 2023
IN
O.S. No. 396 OF 2014

Between:
K. Bikshapathi & Another ...Petitioner/Plaintiff
AND
Smt. Ashamma Died per Lrs. ...Respondent/Defendant

To,
2. Smt. Anuradha, W/o. Laxman, aged about 35 yrs., Occ: Household,
4. Laxman, S/o, Kurmaiah, aged about 38 years, Occ: Business, Both are R/o. H.No. 5-5- 343/6/B, 1 Floor, Patel Nagar, Nampally, Gandhibhavan, Hyderabad.
5. K. Yadaiah, S/o. Late Kurmaiah, aged about 64 years, Occ: Pentioner, R/o. H.No. 5-5- 343/6/B, 1st Floor, Patel Nagar, Nampally, Gandhibhvan, Hyderabad.
6. K. Devender, S/o. Late Kurmaiah, aged about 42 yrs., Occ: Business, R/o. H.No. 5-5- 258, Patel Nagar, Nampally, Gandhibhavan, Hyd-500001.

Please take notice that in the above named Plaintiff filed the above I.A. to restoration of the suit. As such the above suit and I.A is posted on 15-04-2024 for your appearance the concern persons or here by the directed to appear either in person or through an advocate before the said court at 10:30 AM failing which the case will be heard and decided in your absent.

(By the order of the Hon'ble Court)
Sd/
K Bikshapathi, K. Raju
P.I.P
R/o H. No. 5-5-258 Behind Gandhi Bhavan, Patel Nagar, Nampally, Hyderabad 500001 T.S.

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) YADADRI BHUVANGIRI REGION
IN
REFERENCE NO. YB/MSEFC/TS-02-0018236/M/00003/2023

Between:
M/s. SUPRABAT TIMBER PVT LTD Sy. No. 513, Compound No. 181,Old Bowenpally, Secunderabad- 500011. ...Claimant
Vs
M/s. MK Construction (Old MK Centering works)Plot no. 441 & 442, Flat no.20, Sarojini Naidu Nagar, Madhapur, Rangareddy-500082 ...Respondent

NOTICE

The above named claimant had filed a Reference and Statement of claim against the Respondent by invoking Section 18(1) of the MSMED Act of 2006, for recovery of dues. That the Respondent had failed to comply with previous notices for conciliation U/s. 18(2) OF The MSMED Act of 2006. Hence this Final Notice requires the Respondent to make his presence either in person or through an Authorized Person or through a counsel before the Facilitation Council, which is located at GM: DIC S-27, Second Floor, Integrated Collectorate Complex (IDOC) Collectorate, Yadadri Bhuvangiri, Located at Bhongir, Yadadri Bhuvanagiri District -508116.,On 30.04.2014 at 11:00 AM In case of Non Compliance the said claim will be Decided on Merits.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC: YADADRI BHUVANAGIRI//
Chairman
Micro Small Enterprises Facilitation Council Yadadri Bhuvanagiri Region T.S

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METRPOLITIAN MAGISTRATE : AT : HAYATHNAGAR
O.S.No.650 of 2023

Between:
THE KARUR VYSYA BANK LIMITED, BRAHMANPALLY BRANCH, RANGA REDDY DIST. ....Plaintiff.
And
Ganssan .p ....Defendant.

To,
(1) Ganesan.P S/o. K.Pandi, Aged about: 41 yrs, R/o.Plot no: 64 .Ist Floor,Chaitanaya nagar, B.N. Reddy Nagar, Hyd=500070. Telangana-500073

Whereas, the above Plaintiff has filed the above suit against you and others for Recovery of Amount of Rs. 7,13,580.84/- paisa and other reliefs and the matter is posted for your appearance on 23-04-2024 at 10-30 am, either in person or through an Advocate, failing which the suit will be heard and determined ex-parte.

(BY ORDER OF THE COURT)
C.RAMA KUMARI ,
ADVOCATE, HYDERABAD.

BEFORE THE HONOURABLE III ADDITIONAL CHIEF JUDGE City Civil Courts, At:Hyderabad
I.A.No.1254 of 2023
in
O.S.498 of 2016

Between:
Ms.Yellamati Mary Shobitha Aged 35 yrs, NRI D/o YellamatiRajkumar Rep.by GPA Holder Sri Yellamati Rajkumar S/o Late Yellamati Devadanam, Aged 73 yrs, R/o.Flat No.401, Udaya's Surya Nest,Street No.8, Gandhinagar, Hyderabad. ...Petitioner/Plaintiff
AND
1.Sri K.Chandrasekhar S/o Late K.Venkateswara Rao, R/o Plot No. 10, Dandamudi Enclave, Behind Zee Dabha, Kompally, Ranga Reddy District And also residing at Plot No.17, Pushpa Nilayam GLR Enclave, Pipeline Road Pet Bashirabad, Hyderabad-500055 ...Respondent-1/Defendant-1
2.Shri S.Damodhar Reddy S/o Sri S.Nagi Reddy, Aged about 47yrs, Ocupation: Business, R/o Flat No. 301, La Manison Infra, SpringField Colony, Suchitra Junction, Jeedimetla, Medchal Malkajgiri, District-67, TS ...Proposed Respondent No.2/Proposed Party Defendant-2
3.The Kakatiya Co-operativeUrban Bank Limited having its H.O cum branch at Sy.No.188/B, Sadguru Building, Chintal, Quthubullapur, Medchal-Malkajgiri District-54, TS, Represented by its Manager Shri G.Ch.Lakshminarayana S/o Late Shri Pulliah Aged about 52 yrs, Occ.Manager C/o The Kakatiya Co-operative, Urban Bank Limited Quthubullapur, Medchal-Malkajgiri District -54, TS ...Proposed Respondent -4/Proposed party Defendant-4

NOTICE

To,
1.Sri K.Chandrasekhar S/o.Late K.Venkateswara Rao, R/o Plot No. 10, Dandamudi Enclave, Behind Zee Dabha, Kompally, R.R.District And also residing at Plot No.17, Pushpa Nilayam GLR Enclave, Pipeline Road Pet Bashirabad, Hyd-55 ...Respondent-1/ Defendant-1
2.Shri S.Damodhar Reddy S/o Sri S.Nagi Reddy, Aged about 47 yrs, Ocupation: Business. R/o Flat No. 301, La Manison Infra, SpringField Colony, Suchitra Junction, Jeedimetla, Medchal Malkajgiri.Dist-67,TS ...Proposed Respondent No.3/Proposed Party Defendant-3

Whereas the Petitioner/Plaintiff filed I.A.No.1254 of 2023 in O.S. 498 of 2016 under Order I Rule 10 of C.P.C.to add Respondent No.3/Proposed Party Defendant-3 and Respondent No.4/Proposed Party Defendant-4 as described in the cause title above, who brought into existence Registered Sale Deed No.5240/22 dated 2-11-2022 for flat 401 in which Shri K Chandrasekhar is Vendor and Shri S Damodhar Reddy is Vendee, and Doc.No.5241/22 dated 2-11-2022 Memorandum of deposit of title deeds in which Sri S.Damodhar Reddy, Depositor in favour of Depositee The Kakatiya Co-operative Urban Bank Limited H.O. Branch at Sy No.188/B, Sadguru Bldg.Chintal, Qutubullapur, Med chal-Malkajgiri, District 500054. TS Represented by its Manager Sri G. Ch.Lakshminarayana s/o Late Sri Pullaih, aged about 52 years, Occ.: Manager c/o The Kakatiya Co-operative Urban Bank Limited [aadhar No.9645 1009 8587, Mobile 9959596803] and also to create a cloud on the suit scheduleproperty.

In fact, when the Vijaya Bank the Second Defendant Banker in O.S. No. 599 of 2012 [on the file of the Honrable III A.C.J., City Civil Court, Hyderabad filed petition under SARFESI Act, the Petitioner /Plaintiff paid Rs.23,94,486/- and for recovery of the same O.S.No. 498 of 2016 was filed.

After receiving the substantial sale consideration, Respondent/Defendant-1 also handed over possession of the suit schedule property vide Agreement of Sale dated 25-05-2009 and unregistered sale deed executed by First Defendant in favour of Petitioner /Plaintiff dated 18-12-2009.Since then Petitioner/ Plaintiff is in possession of the suit schedule property and enjoying the suit schedule property, but for not executing the sale deed, which resulted in filing the suit O.S. No.599 of 2012 for specific performance.

Notices sent were returned unserved for G.Chandrasekhar Respondent/Defendant-1 and to Shri S. Damodar Reddy Proposed Respondent No.3 /Defendant No.3.

The Honourable III ACJ has ordered publication of notice in Nava Telangana and posted the matter **to15-4-2024** for your appearance and counter in person or through your counsel.

Take notice that in default of your appearance or through your counsel and filing counter **on 15-4-2024 at 10-30 a.m.** in the Court of The Honourale III Additional Chief Judge, City Civil Court, Hyderabad the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Ms.G.Sudha
Counsel for Petitioner / Plaintiff
Office cum Residence: H.No.10-3-16/2, Humayun Nagar, Hyderabad 500 028 Cell: 99858 04288,

---

IN THE COURT OF THE HON'BLE JUDGE PRINCIPAL FAMILY COURT CITY CIVILCOURT: AT: SECUNDERABAD
F.C.O.P.No.333 of 2023

Between:
Muthyalu @ Neelima W/o.Vinod Kumar, Age about 29 yrs, Occ: Housewife, R/o.6-38, Macha Bollaram, Harijana Basti, Secunderabad-500010. ...Petitioner
And
Vinod Kumar ...Respondent

To,
Vinod Kumar, S/o.Aakaram Raju, Age about 31 yrs, OCC: Business, H.No.18-3-719/53, JP Nagar, Chatrinaka, Charminar, Hyd-65.

Please take notice that the above Petitioner has filed the above OP.No.333 of 2023 for Divorce. The above case is posted **on 08/05/2024** for your appearance and counter if any, you may appear **at 10.30 AM** before this Hon'ble Court personally or through your counsel. In case if you fail to appear, the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
G.M.UMA MAHESWARI
Advocate
H.No.20-463, Ekalavya Nagar, Malkajgiri-500047.PH:9885239228

BEFORE THE HONOURABLE III ADDITIONAL CHIEF JUDGE City Civil Courts, At: Hyderabad
I.A.No.1401 of 2023
in
O.S.599 of 2012

Between:
Ms.Yellamati Mary Shobitha Aged 35yrs, NRI D/o Yellamati Rajkumar Rep.by GPA Holder Sri Yellamati Rajkumar S/o Late Yellamati Devadanam, Aged 73 yrs, R/o Flat No.401, Udaya's Surya Nest,Street No.8, Gandhinagar, Hyderabad. ...Petitioner/Plaintiff
AND
1.Sri K.Chandrasekhar S/o Late K.Venkateswara Rao, R/o Plot No. 10, Dandamudi Enclave, Behind Zee Dabha, Kompally, Ranga Reddy District And also residing at Plot No.17, Pushpa Nilayam GLR Enclave, Pipeline Road Pet Bashirabad, Hyderabad-500055 ...Respondent-1/Defendant-1
2.M/s.Vijaya Bank Public Garden Road Branch Hyderabad Authori sed by its Authorised Officer ...Respondent-2/Defendant-2
3.Shri S.Damodhar Reddy S/o Sri S.Nagi Reddy, Aged about 47yrs, Ocupation: Business, R/o.Flat No. 301, La Manison Infra, Spring Field Colony, Suchitra Junction, Jeedimetla, Medchal Malkajgiri, District-67, TS ...Proposed Respondent No.3/Proposed Party Defendant-3
Represented by its Manager Shri G.Ch. Lakshminarayana S/o Late Shri Pulliah Aged about 52yrs, Occ.Manager C/o The Kakatiya Co-operative, Urban Bank Limited Quthubullapur, Medchal-Malkajgiri District -54, TS ...Proposed Respondent -4/Proposed party Defendant-4

NOTICE

To.
1.Sri K.Chandrasekhar S/o Late K.Venkateswara Rao, R/o Plot No. 10, Dandamudi Enclave, Behind Zee Dabha, Kompally, Ranga Reddy District And also residing at Plot No.17, Pushpa Nilayam GLR Enclave, Pipeline Road Pet Bashirabad, Hyderabad-500055 ...Respondent-1/ Defendant -1
2.Shri S.Damodhar Reddy S/o Sri S.Nagi Reddy, Aged about 47 yrs, Ocupation: Business. R/o Flat No. 301, La Manison Infra, SpringField Colony, Suchitra Junction, Jeedimetla, Medchal Malkajgiri.Dist-67,TS ...Proposed Respondent No.3/Proposed Party Defendant-3

Whereas the Petitioner/Plaintiff filed I.A.No.1254 of 2023 in O.S. 498 of 2016 under Order I Rule 10 of C.P.C.to add Respondent No.3/Proposed Party Defendant-3 and Respondent No.4/Proposed Party Defendant-4 as described in the cause title above, who brought into existence Registered Sale Deed No.5240/22 dated 2-11-2022 for flat 401 in which Shri K Chandrasekhar is Vendor and Shri S Damodhar Reddy is Vendee, and Doc. No. 5241/22 dated 2-11-2022 Memorandum of deposit of title deeds in which Sri S.Damodhar Reddy, Depositor in favour of Depositee The Kakatiya Co-operative Urban Bank Limited H.O. Branch at Sy No. 188/B, Sadguru Bldg.Chintal, Qutubullapur, Medch al-Malkajgiri, District 500054. TS Represented by its Manager Sri G Ch. Lakshminarayana s/o Late Sri Pullaih, aged about 52 years, Occ.: Manager c/o The Kakatiya Co-operative Urban Bank Limited [aadhar No.9645 1009 8587, Mobile 9959596803] and also to create a cloud on the suit scheduleproperty.

In fact, when the Vijaya Bank the Second Defendant Banker in O.S. No.599 of 2012 [on the file of the Honrable III A.C.J., City Civil Court, Hyderabad filed petition under SARFESI Act, the Petitioner /Plain tiff paid Rs.23,94,486/- and for recovery of the same O.S. No. 498 of 2016 was filed.

After receiving the substantial sale consideration, Respondent/Defendant-1 also handed over possession of the suit schedule property vide Agreement of Sale dated 25-05-2009 and unregistered sale deed executed by First Defendant in favour of Petitioner /Plaintiff dated 18-12-2009. Since then Petitioner/ Plaintiff is in possession of the suit schedule property and enjoying the suit schedule property, but for not executing the sale deed, which resulted in filing the suit O.S. No.599 of 2012 for specific performance.

Notices sent were returned unserved for G.Chandrasekhar Respondent/Defendant-1 and to Shri S.Damodar Reddy Proposed Respondent No.3 /Defendant No.3.

The Honourable III ACJ has ordered publication of notice in Nava Telangana and posted the matter to15-4-2024 for your appearance and counter in person or through your counsel.

Take notice that in default of your appearance or through your counsel and filing counter **on 15-4-2024 at 10-30 a.m.** in the Court of The Honourale III Additional Chief Judge, City Civil Court, Hyderabad the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Ms.G.Sudha
Counsel for Petitioner / Plaintiff Office cum Residence: H.No.10-3-16/2, Humayun Nagar, Hyderabad 500 028, Cell: 99858 04288,

ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు

ఏసీపీ మహమ్మద్ గౌస్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా సంతోష్‌నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరు రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో కలిసి మెలిసి జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రత, పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు : వెంకట్ రెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికే చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు వరికుప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మానవ సేవే మాధవ సేవగా భావించి.. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోరేటి శ్రీనివాస్ రెడ్డి, దండు విజయ్, ఏ.శ్రీనివాస్ రెడ్డి, కే.సాయిరాం, ఈశ్వర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



జలమండలి ఆధ్వర్యంలో

101 చలివేంద్రాల ఏర్పాటు

- రంజాన్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వేసవి తాపం వలన ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య జనాలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది.

ఓఆర్ఆర్ పరిధిలో 70, జీహెచ్ఎంసీ పరిధిలో 31, మొత్తం 101 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే నాలుగు కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి.

రంజాన్ నేపథ్యంలో మక్కా మసీదు దగ్గర వాటర్ క్యాంపులు ఏర్పాటు చేయనుంది. వాటర్ బాటిల్స్, ప్యాకెట్ల ద్వారా నీరు అందజేస్తారు. మసీదులున్న ఇతర ప్రాంతాల్లో జలమండలి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయనుంది. చలివేంద్రాల ఏర్పాటుతో తాగు నీటితో పాటు మురుగు నీటి నిర్వహణ కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ఉండేందుకు జెట్టింగ్ మిషన్ ద్వారా మ్యాన్ హెూళ్లను శుభ్రం చేయనున్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ - సిటీబ్యూరో

పోలాండ్ తెలుగు అసోసియేషన్ వారు పోలాండ్ రాజధాని వార్సాలో ఘనంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది, వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. పోలిన్ మ్యూజియం ప్రాంగణం తెలుగుదనం, పండుగ సందడి వాతావరణంతో తొణికిసలాడింది. పోలాండ్ నలుమూలల నుంచి ప్రవాస తెలుగు వారు ఈ వేడుకలకు తరలి వచ్చారు. భారత రాయబారి నగ్మా మల్లిక్, యురోపియన్ పార్లమెంట్ మెంబర్స్, మినిస్టరీ ఆఫ్ ఫారెన్ ఎఫయిర్స్ నుంచి ముఖ్య అథితులుగా హాజరయ్యారు. ఈ తెలుగు వేడుకలు పోలాండ్‌లో తెలుగు సంస్కృతిని, భాషను ప్రోత్సహించడంలో మైలురాయిగా నిలిచిపోయాయి. సాంస్కృతిక శాఖను నిర్వహిస్తున్న స్వాతి అక్కల, నిహారిక గుండ్రెడ్డి, భవాని కందుల ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్న పిల్లల తెలుగు నాటకం, ఏకపాత్రాభినయం (పోతన, అల్లూరి సీతారామరాజు, తెనాలి రామకృష్ణ, రుద్రమదేవి, యమలోక యమ) అందరిని అలరించాయి.

అధ్యక్షులు చంద్రభాను ఆహుతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, తెలుగు కళలను నేర్చుకుంటున్న పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను కృతజ్ఞతాభివందనములు అందించారు. కారక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన విశ్వశాంతి గదేపల్లి, అనురాధ శ్రీనాధుని వారి వాక్చాతుర్యంతో కార్యక్రమాన్ని నడిపించారు.

ఈ కార్యక్రమాన్ని లిటిల్ ఇండియా పోలండ్ వారు సమర్పణ చేయగా వారితో పాటు 25 పాపులర్ ఇండియన్, పోలండ్ బ్రాండ్స్ వారు స్పాన్సర్స్‌గా వ్యవహరించి ఈ వేడుకలను ఎంతో ఘనంగా చేయటానికి సహకరించిన వారందరికీ కృత్ఞతలు తెలిపారు. 450 పైగా విచ్చేసిన అతిథులకు ప్రియా ఫుడ్స్, తెలుగు ఫుడ్స్, ఇండియా గేట్ బాసుమతి రైస్ వారు వారి ప్రొడక్ట్స్‌ను, ఇండియా లాంజ్ రెస్టొరెంట్, దియా రెస్టొరెంట్ వారు స్పెషల్ కూపున్స్‌ను లక్కీ డ్రా ద్వారా 200 మందికి పైగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కీలక సభ్యులు శశి కాట్రగడ్డ, శ్రీదేవి, రాజ్యలక్ష్మి ధూమంత రావు, ఆషా పెరుమాళ్ల, సందీప్ శ్రీనాధుని, సురేశ్ పెరుమాళ్ల, బాపిరాజు ధూమంత రావు, శైలేంద్ర గంగుల, ప్రవీణ్ వెలుపోలు, రామ సతీష్ రెడ్డి, సుబ్బిరామ రెడ్డి గుండ్రెడ్డి, కిరణ్మయి, సహృతి, భవాని విద్యార్థులు కీలక పాత్ర పోషించారాని వ్యవస్థాపకులు చందు కాట్రగడ్డ, చంద్ర అక్కల గార్లు పేర్కొన్నారు.

నగరంలో రంజాన్ శోభ

ముస్తాబైన చారిత్రక మసీదులు

మార్కెట్లకు పండుగ శోభ


నేడు ఈద్-ఉల్-ఫితర్

తెల్లవారు జాము వరకు కొనసాగిన కొనుగోళ్లు















నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరం రంజాన్ పండుగ శోభను సంతరించుకుంది. ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో నెలరోజులపాటు గడిపిన ముస్లిం సోదరులు నెలవంక దర్శనంతో గురువారం ఈదుల్ ఫితర్‌ను జరుపుకోనున్నారు.

మార్కెట్లలో షాపింగ్ సందడి

రంజాన్ పర్వదినం సందర్భంగా పాతబస్తీతో పాటు నగరంలోని పలు మార్కెట్లలో తెల్లవారుజాము వరకు వ్యాపార కార్యకలాపాలు కొనసాగా యి. మార్కెట్లు కొనుగోలు దారులతో సందడిగా మారాయి. అర్ధరాత్రి వర కూ దీపాల వెలుగులో పండుగ షాపి ంగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధా న్యం ఇస్తారు. దాంతో అర్ధరాత్రి దాటా క నగరంలో మార్కెట్లు జనం రద్దీతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరు కోవడంతో క్రయ విక్రయాలు జోరం దుకున్నాయి. ముస్లిం సోదరుల కొనుగోళ్లతో చార్మి నార్ పరిసరాలు కిక్కి రిసిపోయాయి. అయితే షాపింగ్ కోసం కేవలం నగర వాసులే కాకుండా ఇతర జిల్లాల నుం చి సైతం ప్రజలు తరలివచ్చారు. పాతబస్తీలో చార్మినార్, లాడ్ బజార్, మదీనా, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టీ, ఘాన్సీ బజార్, పటేల్ మార్కెట్, షహరాన్ వంటివి ఒకప్పుడు ప్రధాన మార్కెట్లుగా ఉండేవి. క్రమేణా వాటి కి పోటిగా వివిధ బస్తీల్లోనూ మార్కె ట్లు వెలిశాయి. కొనుగోలుదారులు చార్మినార్‌కు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ మార్కెట్‌లకూ వెళ్తున్నా రు. దీంతో ఆయా ప్రాంతాలు కూడా వినియోగదారులతో కిటకిటలాడాయి. ఎండల తీవ్రతకు పగటి సమ యంలో జనం కాస్త తక్కువగా ఉన్న ప్పటికీ రాత్రి సమయాల్లో భారీగా తరలి వస్తున్నారని షాపుల యజమా నులు చెబుతున్నారు.

ముస్తాబైన ఈద్గాలు

హైదరాబాద్ నగరం లోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాన ఈద్గా మీరాలంతో పాటు కొత్తపేట్, మాదన్నపేట్, లంగర్‌హౌజ్, ఎర్రగడ్డ, సికింద్రాబాద్ ఈద్గాల లో ప్రార్థనలకు ఏర్పాట్లు జరిగాయి. అంతేగాక బస్తీల్లో ఉన్న మసీదుల్లోనూ ఏర్పాట్లు చేసి ముస్తాబు చేసినట్టు మతపెద్దలు తెలిపారు.

అన్ని కులమతాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు, ప్రజలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబ సభ్యులకు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ భారత దేశంలో నివసించే అన్ని కులమతాల ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, ప్రపంచంలో భారతదేశం అన్ని రంగంలో మరింత ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా దేవుడుని ప్రార్థించారు.




టీఎన్జీవో అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్









తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి



- నగరవాసులను మరింత చైతన్య పర్చేందుకు మరిన్ని కార్యక్రమాలు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ - సిటీబ్యూరో

ప్రతి ఎన్నికలల్లో నగరంలో ఓటింగ్ శాతం పెంచేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఎంత కృషిచేసినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. గత ఎన్నికల్లో సైతం నిరాశే మిగిలింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం బుద్ధ భవన్‌లోని సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ లు, ఎన్నికలు విభాగం అధికారులు, స్వీప్ నోడల్ అధికారులతో ఓటింగ్ శాతం పెరుగుదల, స్వీప్ కార్యక్రమాల కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ నగరంలో ఓటర్లు వందశాతం ఓటు హక్కును వినియోగించుకునేలా మరిన్ని చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 50 శాతం కన్నా తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ బూత్‌ల పై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రానున్న 25 రోజుల పాటు స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రోజువారీగా వివిధ వర్గాల ప్రజలతో పలు రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బీ.ఎల్.ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, సెక్టోరల్ అధికారులు ఇంటింటికి తిరిగి, ప్రతి ఓటరును ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. ఎస్‌హెచ్‌ఓవలు సహకారంతో ఇంటింటికి తిరిగి ఓటర్ కార్డు చూసి, ఓటు ఎక్కడ ఉంది, ఓటరు జాబితాలో పేరు ఉన్నది లేనిది చెక్ చేయాలన్నారు. పూర్తి స్థాయిలో ఏ ఆర్‌ఓలు పర్యవేక్షించాలని సూచించారు. అన్ని కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్, టూరిజం ప్లేసెస్, రిలీజియన్ ప్లేసెస్, బస్సు షెల్టర్లలో, ప్రధాన కూడళ్లలో, ఎగ్జిబిషన్ ఇలా అన్ని స్థలాల్లో, అన్ని మార్కెట్ యార్డులలో, పబ్లిక్ పార్కులు, బస్‌స్టాండ్‌లలో, రెస్టారెంట్‌లలో ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ తేదీ మే,13 న ఓటు వేయాలని వాల్ పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలలో మీ ఓటు ఉందా ఓటరు జాబితాలో చెక్ చేసుకోవాలన్న పోస్టర్లను డిస్ప్లే చేయాలని, స్వచ్ఛ ఆటోలకు, ట్రాఫిక్ సిగ్నల్స్‌తోపాటు ప్రతి కూడళ్లలో ఓటు వేయాలని ఆడియో రికార్డింగ్ చేసి అనౌన్స్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగించుకోవడంపై వివిధ పోటీలు, మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా రేడియో జాకీస్, ఫోన్ రింగ్ టోన్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్జీవోస్ తో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల చర్యలతో ఓటర్లను చైతన్య పరిచి ఓటింగ్ శాతం పెంచే దిశగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ ఆర్వో హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, స్వీప్ నోడల్ అధికారి అరుణ కుమారి, సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్ ఏ.ఈ.ఆర్ వో ఆకాష్, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ స్పెషల్

భలే పసంద్



ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం నేటితో ముగుస్తున్నది. రంజాన్ మాసం పూర్తయిన చివరిరోజు ముఖ్యమైన పండుగ ఈద్-ఉల్-ఫితర్ నిర్వహించుకోవడానికి ముస్లిం సోదరులు సిద్ధంగా ఉన్నారు. ఈ పండుగ రోజు ఎన్నో రకాల వంటలు తయారుచేసుకుంటారు. ముఖ్యంగా కబాబ్‌లు, పాయసాలు, షీర్ కుర్మా వంటివి ముస్లిం సోదరుల ఇంట్లో కనిపిస్తాయి. వీటిని చేయడం చాలా సులువు. కొన్ని వెరైటీ వంటకాలు మీకోసం....

షీర్ కుర్మా



కావలసిన పదార్థాలు : పేనీలు- 250 గ్రాములు, నెయ్యి - మూడు స్పూన్లు, రుచికి సరిపడా చక్కెర, పాలు - లీటరు, బాదం - 100 గ్రాములు, జీడిపప్పు - 100 గ్రాములు, యాలుకల పొడి ఒక స్పూను.

తయారీ విధానం : షీర్ కుర్మా చేయడానికి ముందుగా పాన్‌లో నెయ్యి వేసి వేడి చేయండి. తక్కువ మంట పెట్టి అందులో బాదం, జీడిపప్పు వేయించుకోవాలి. ఆ తర్వాత మరో గిన్నెలో పాలుపోసి తక్కువ మంటపై మరిగించాలి. పాలు కొద్దిగా చిక్కబడే వరకు మరిగిన తర్వాత చక్కరవేసి కొద్ది మరికొద్దిసేపు మరిగించాలి. స్టవ్ ఆఫ్ చేయాలి. పాలు వేడిగా ఉండగానే పేనీలు, వేయించుకున్న డ్రై ఫ్రూట్స్ వేసి కలుపుకోవాలి. యాలుకల పొడి కూడా వేసి ఒకసారి కలుపుకుంటే వేడివేడి షీర్ కుర్మా రెడీ..

కద్దూ కీ ఖీర్

కావలసిన పదార్థాలు : లేత సొరకాయ తురుము- 500 గ్రాములు, పాలు(చిక్కటివి)-1 లీటరు, సాబుదాన- అరకప్పు (30 నిమిషాలు నానబెట్టుకోవాలి), పచ్చికోవా-100 గ్రాములు, జీడిపప్పు-50 గ్రాములు (పేస్ట్ చేసుకోవాలి), చక్కెర -250 గ్రాములు, యాలకుల పొడి-1టీ స్పూన్, బాదం-10, పిస్తా-10(నానబెట్టాలి), ఫుడ్ కలర్ (గ్రీన్) - చిటికెడు

తయారీ విధానం: ముందుగా స్టౌ మీద బాండీ పెట్టి.. అందులో సొరకాయ తురుము వేసి మంట మీడియంలో పెట్టి రెండు నిమిషాలు వేయించుకోవాలి. ఆ తర్వాత అందులో అరకప్పు నీళ్లు పోసి.. అవి ఇంకిపోయి.. సొరకాయ మెత్తగా అయ్యేవరకు ఉడికించుకోవాలి. ఆ



తర్వాత తీసి పక్కన పెట్టుకోవాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెను తీసుకుని అందులో ఒక లీటరు చిక్కటి పాలను పోసి మరిగించుకోవాలి. పాలు రెండు పొంగులు వచ్చిన తర్వాత.. అరకప్పు వేడి పాలను ఓ గిన్నెలోకి తీసుకోని.. అందులో 100 గ్రాముల పచ్చికోవాను వేసుకుని ఎక్కడా ఉండలు లేకుండా కరిగించుకోవాలి. ఇప్పుడు మరుగుతున్న పాలల్లో నానబెట్టిన సాబుదానా వేసి.. మెత్తగా ఉడికించుకోవాలి. దీనికి కనీసం 15 నుంచి 20 నిమిషాల టైం పడుతుంది. పాలను అప్పుడప్పుడూ కలుపుతూ ఉండాలి. సాబుదానా ఉడికాక.. కోవా.. జీడిపప్పు పేస్ట్‌ను వేసుకోని కలుపుకోవాలి. రెండు నిమిషాల తర్వాత.. ఉడికించిన సొరకాయ తురుము వేసి బాగా మంటను సిమ్‌లో పెట్టి సుమారు 15 నిమిషాల పాటు ఉడికించుకోవాలి. పాలు చిక్కపడిన తర్వాత.. చక్కెర వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత యాలకుల పొడి వేసుకుని ఓ రెండు నిమిషాలు ఉడికించుకోని దింపేసుకోవాలి. ఇది ఫ్రిజ్‌లో పెడితే వారం, పది రోజుల పాటు నిల్వ ఉంటుంది.

చికెన్ దమ్ బిర్యానీ

కావలసిన పదార్థాలు :

చికెన్ - కిలో, బాస్మతి రైస్- కిలో, వేయించిన ఉల్లిపాయ ముక్కలు- కప్పు, పచ్చిమిరపకాయలు- 8, లవంగాలు-8, దాల్చిన చెక్క-4, యాలుకలు -7, జాపత్రి, జాజికాయ, మరాఠి మొగ్గ, బిర్యానీ ఆకు, షాజీరా, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, ఉప్పు- తగినంత, పెరుగు- రెండు కప్పులు, నూనె- తగినంత, కొత్తిమీర, పుదీనా- కప్పు చొప్పున, పాలు- కొన్ని.



తయారీ విధానం : ముందుగా.. చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఉప్పు వేసి రెండు గంటలపాటు పక్కన పెట్టాలి. ఆ తర్వాత నీళ్లను పారబోసి ముక్కలను గిన్నెలో వేసుకోవాలి. ఇప్పుడు ఉప్పు, కారం, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి చికెన్ ముక్కలకు పట్టేలా బాగా కలపాలి. తర్వాత నిలువుగా కోసిన పచ్చి మిరపకాయలు, పుదీనా, కొత్తిమీర, లవంగాలు-2, దాల్చినచెక్క, జాపత్రి, జాజికాయ, మరాఠి మొగ్గ, షాజీరా, జీలకర్ర పొడి, ధనియాల పొడి వేసి బాగా కలపాలి.

ఆ తర్వాత పెరుగు వేసి బాగా కలిపి.. పైన వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కాస్తంత నూనె వేసి మరోసారి కలియబెట్టాలి. ఆ తర్వాత దాన్ని ఓ గంట పాటు పక్కన పెట్టాలి. వేరొక గిన్నెలో బియ్యాన్ని ఇరవై నిమిషాలు నానబెట్టాలి.

స్టవ్ మీద గిన్నె పెట్టి నీళ్ల పోయాలి. కప్పు బియ్యానికి రెండు కప్పుల చొప్పున తీసుకోవాలి. ఆ నీటిలో ఉప్పు వేసి మరిగించాలి. ఇందులో షాజీరా, దాల్చిన చెక్క, జాజికాయ, బిర్యానీ ఆకు, లవంగాలు వేసి కాస్తంత నూనె పోయాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు బియ్యం వేసి ఓసారి కలపాలి. మూడొంతులు ఉడికిన తర్వాత మంటను చిన్నగా చేసి చిల్లుల గరిటెతో అన్నాన్ని తీస్తూ చికెన్ మిశ్రమంలో పొరలా వేసుకోవాలి. ఇలా సగం అన్నం వేయాలి. దీనిపై వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, పుదీనా తరుగు, నిమ్మరసం వేసుకోవాలి. కాస్త గులాబీ నీళ్ల పోసుకోవాలి. తర్వాత మిగిలిన రైస్‌ను పొరలా వేసుకోవాలి.

చివరగా పుదీనా, వేయించిన ఉల్లిపాయ ముక్కలు, కుంకుమపువ్వు, కొద్దిపా పాలు, నెయ్యి వేసుకోవాలి. మూత పెట్టి.. ఆవిరి బయటకు వెళ్లనివ్వకుండా.. అంచులను గోధుమపిండితో పూర్తిగా మూసి, ఏదైనా బరువును పెట్టాలి. మొదట రెండు నిమిషాలు మంట పెద్దగా, ఆ తర్వాత మరో అయిదు నిమిషాలు మధ్యస్థంగా, మరో అయిదు నిమిషాలు చివరికి సిమ్‌లో పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టౌ ఆఫ్ చేసుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చికెన్ దమ్ బిర్యానీ రెడీ.

ఖీమా సమోసాలు

కావలసిన పదార్థాలు : చికెన్ ఖీమా - 300 గ్రాములు, మిర్చీ - 1 టీస్పూన్, ధనియాల పొడి పావు టీస్పూన్, అల్లం-వెల్లుల్లి పేస్ట్ 1 టీస్పూన్, మిర్చీ పేస్ట్ - ఒక స్పూన్, పసుపు - చిటికెడు, కొత్తిమీర - కొద్దిగా, ఉల్లిపాయ - 1 కార్న్ పిండి - 1 కప్పు, ఉప్పు - రుచికి తగినంత, గోధుమ పిండి - ఒక కప్పు, నూనె - వేయించడానికి కావలసినంత.

తయారీ విధానం:

ముందుగా స్టవ్ మీద కడాయి పెట్టి అందులో చికెన్ ఖీమా వేసి రుచికి సరిపడా ఉప్పు, 1 టీస్పూన్ కారం, 1/4 టీస్పూన్ మొక్కజొన్న పిండి, ఒక టీస్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్, ఒక టీస్పూన్ పచ్చిమిర్చి వేయాలి. ఇవన్నీ బాగా కలిపి వేయించాలి.

5 నిమిషాల తర్వాత, కొద్దిగా పసుపు, ఖీమా ఉడికించడానికి తగినంత నీరు వేసి ఉడికించాలి. నీళ్ల ఆరిన తర్వాత కొత్తిమీర తరుగు, చిన్నగా కట్ చేసిన ఉల్లిపాయలు వేసి వేయించాలి. 3-4 నిమిషాలు ఉడికించి, స్టవ్ ఆఫ్ చేయండి.

ఒక గిన్నెలో 1 కప్పు గోధుమ పిండి, కొద్దిగా ఉప్పు, కొద్దిగా నూనె వేసి చపాతీ పిండిని సిద్ధం చేసుకోవాలి. తరవాత పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. రోల్ చేసిన పిండిపై ఖీమా మిక్స్ చేసి త్రిభుజాకారంలో మడవండి.

స్టౌ మీద బాండీ పెట్టి అవసరమైనంత నూనె వేడి చేయాలి. నూనె వేడయ్యాక, ఖీమా సమోసాలను గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి. ఫ్రై చేసిన ఖీమా సమోసాను సర్వింగ్ ప్లేట్ లో సర్వ్ చేస్తే సూపర్ సమోసా రెడీ.



ఈ పండ్లు తినాల్సిందే..

పండ్లల్లో ఎన్నో యాంటీ ఆక్సిడెంట్లుంటాయి. అందులో విటమిన్లు, మినరల్స్ కూరగాయల్లో కన్నా ఎక్కువ మొతాదులో ఉంటాయి.. అందుకే ప్రతీ రోజు ఏదైనా ఓ పండు తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. ఈ ఎండా కాలంలో బయట ఎండ వల్ల శరీరం త్వరగా అలసటకు గురౌతుంది. కొన్ని నిమిషాల్లోనే డీహైడ్రేట్ అయిపోతాము.

గుండె ఆరోగ్యవంతంగా ఉండడానికి, మధుమేహం, రక్తపోటుకు దూరంగా ఉండడానికి కూడా ఈ పళ్ల బాగా ఉపయోగపడతాయి. ఈ మండే వేసవిలో మనకు అందుబాటులో ఉన్న..తప్పక తినాల్సిన పండ్ల గురించి తెలుసుకుందాం.

పుచ్చపండు : శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే పండు పుచ్చపండు. ఇది తింటే అప్పటికప్పుడే ఇన్‌స్టెంట్ ఎనర్జీ వస్తుంది. ఈ పండులో వేడిని దెబ్బతీసే నీరు, చల్లదనం పుష్కలంగా ఉంటుంది.

బత్తాయి : ఎండలో వడదెబ్బ తగలకుండా శరీరానికి అవసరమైన పోషకాలు, నీళ్ల అందించే మరో పండే బత్తాయి. ఇందులో ఎలక్ట్రోలైట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇక రుచి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కూల్‌డ్రింక్స్ కూడా ఇవ్వని ఊరటని చల్లదనాన్ని ఈ బత్తాయిలు అందిస్తాయి.

మస్క్ మిలన్ : ఎండాకాలంలో రుచికరంగా ఆరగించే కలిగే పండు మస్క్ మిలన్. ఇందులో కూడా విటమిన్ సితో పాటు విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, ఫైబర్, ఎలక్ట్రోలైట్లు, క్యారటోనైడ్స్ పుష్కలంగా ఉంటాయి.

కీరదోసకాయ : ఇక కీర గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అన్ని కాలాల్లో అందుబాటులో ఉండి శరీరాన్ని చల్లగా ఉంచే పండు కీర. ఇందులో నీరు ఎక్కువగా ఉండడం వల్ల ప్రతీ రోజు తింటే డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉండదు. జీర్ణక్రియను బాగుపరచడమే కాకుండా హానికరమైన టాక్సిన్లను బయటకు పంపుతుంది.

వీటితో పాటు బొప్పాయి, పైనాపిల్, బెర్రీస్ లాంటి పళ్లల్లో కూడా డీహైడ్రేట్‌ను దూరం చేసే పోషకాలుంటాయి. కూల్‌డ్రింక్స్, రస్నా, సోడా లాంటి వాటికి దూరంగా ఉండి ఈ పళ్ల రసాలను తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. లేదంటే బయటి పానీయాలు తాగి రోగాలను కొని తెచ్చుకున్నవారమవుతాము.

సుప్రీంకు కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

ఈడీ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన ఇటీవల ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు మంగళవారం తీర్పును వెలువరించింది. అరెస్టు సబబే అని పేర్కొంది. దీంతో నిరాశ చెందిన కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేజ్రీవాల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్‌ను అత్యవసర విచారణకు స్వీకరించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌ను సింఘ్వీ కోరారు. కానీ కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు సీజేఐ నిరాకరించారు. 'ఆ పిటిషన్ సంగతి తర్వాత చూస్తాం' అని వ్యాఖ్యానించారు. దీంతో తన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ సోమవారం జరగనుంది.మరోవైపు మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదు సార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు.

రాత్రి కాపలాదారులుగా ఉపాధ్యాయులు...

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి శశిధర్, కోశాధికారి ఎండీ అనిసా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు వంతుల వారీగా రాత్రి కాపలా కాయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొనటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గురుకుల ఉపాధ్యాయులను రాత్రి కాపలాదారు స్థాయికి దిగజార్చడం తీవ్ర అభ్యంతరకరమని విమర్శించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు వారిపై పెరిగిన మానసిక ఒత్తిడి కారణమని తెలిపారు. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వింతైన ఉత్తర్వులివ్వటం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇంటర్, పదో తరగతిలో ఉత్తమ ఫలితాల పేరుతో విద్యార్థులను కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో ఒత్తిడికి గురిచేస్తూ మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నారని తెలిపారు. ఆ కారణంగానే కార్పొరేట్ విద్యాసంస్థలకు పరిమితమైన విద్యార్థుల ఆత్మహత్యలు గురుకుల విద్యాసంస్థల్లోనూ జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధిక పాఠశాలలను అద్దె భవనాల్లో నిర్వహిస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. మెస్ చార్జీలు పెంచుతామంటూ చెప్పి రెండేండ్లు గడిచినా జీవో ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎండలను తట్టుకోవడానికి విద్యార్థులకు పుచ్చకాయలు, చల్లని మజ్జిగ, చల్లని నీరు అందుబాటులో ఉండాలంటూ ఆదేశించారనీ, అదనపు బడ్జెట్ ఇవ్వకుండా ఇవన్నీ ఎలా సాధ్యమో అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై ఇప్పటికే బోధనేతర పనుల భారం అధికంగా ఉందనీ, ఇప్పుడు రాత్రి విధుల్లో వారి సంఖ్యను పెంచడం ద్వారా వారిపై మరింత ఒత్తిడి పెరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను నైట్ వాచ్‌మన్లుగా మార్చొద్దని కోరారు. విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తగ్గించి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లావ్యాప్తంగా అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసిందన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలతో కొట్లాడుతున్నామని చెప్పారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గ సమస్యలపై, ప్రజల అవసరాలపై సమగ్ర అవగాహనతో ఉన్న తనను గెలిపించాలని కోరారు. అన్ని రంగాల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, పార్లమెంట్‌లో ప్రజల పక్షాన ప్రశ్నించాలన్నా అది ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులకే సాధ్యమవుతుందని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి, ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు కోటరమేష్, జగదీష్, పిట్టలరవి, భూపతి వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, సోమన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

ఓటును మించిన ఆయుధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

అధికారి వికాస్ రాజ్ అన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి జోన్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుంచి హైటెక్స్ రోడ్ మెటల్ చార్మినార్ వరకు 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో 2కే రన్ నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్లు, యువత, దివ్యాంగులు, వాకర్స్ అసోసియేషన్, సైకిలిస్ట్ అసోసియేషన్స్, పోలీసులు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, స్వేచ్ఛాయుతంగా నైతిక ఓటింగ్ చేయాలని సూచించారు.

రాష్ట్రంలో 3.30 కోట్ల ఓటర్లు ఉన్నారని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోకుంటే ఓటు వృథా అవుతుందని చెప్పారు. ఒక వ్యక్తికి దేశంలో ఎక్కడైనా ఒక చోట మాత్రమే ఓటు ఉండాలన్నారు. పద్దెనిమిదేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 'సి'విజిల్ యాప్‌ను మొబైల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకుని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు చేయొచ్చని తెలిపారు.

బుల్లెట్ కన్నా బ్యాలెట్
పవర్ గొప్పది : రోనాల్డ్ రోస్

బుల్లెట్ కన్నా బ్యాలెట్ పవర్ గొప్పదని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మనం వేసే ఓటు మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందన్నారు. హైదరాబాద్ నగరం అన్నింటా ముందున్నా, ఓటింగ్ శాతంలో 50 శాతం మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతమైనప్పటికీ, అందరూ చదువుకున్న వాళ్ళు ఉన్నప్పటికీ, ఓటు వేయడంలో నిరాసక్తత చూపుతున్నారన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి పెద్ద నియోజకవర్గమని, ఏడు లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారని, ఆదాయం, చదువులో మాత్రమే కాదు.. సామాజిక బాధ్యతలో కూడా ముందున్నామని నిరూపించుకోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ఇంట్లో, ఆఫీసులలో, బంధువులు, స్నేహితులను చైతన్యపర్చాలన్నారు. 2కే రన్‌లో టాప్‌గా వచ్చిన 5 గురికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిభాసింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, ఏసీపీతోపాటు ఆయా అధికారులు పాల్గొన్నారు.

కలిసి పనిచేద్దాం..గెలిచి చూపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని వివరించారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని జనగామకు కాంగ్రెస్ ఎమ్మెల్యే లేరనీ, అయినా ఎవరూ అధైర్యపడొద్దనీ, అక్కడి నుంచి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రచార వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రచార బాధ్యతలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అప్పగిస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఆరు గ్యారంటీలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రచారం చేయాలని కోరారు. భువనగిరి కోమటిరెడ్డి బ్రదర్స్ కంచుకోట అని గుర్తు చేశారు. ఈ టిక్కెట్‌ను కోమటిరెడ్డి కుటుంబం ఆశించిందనీ, కానీ అధినాయకత్వం ఎవరికి ఇచ్చినా గెలుపు కోసం కృషి చేస్తామని ఆ కుటుంబ సభ్యులు హామీ ఇచ్చారని తెలిపారు. జనగామ కో ఆర్డినేషన్ బాధ్యతను డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చూసుకుంటారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాహుల్‌గాంధీ పర్యటనలు కూడా ఉంటాయని చెప్పారు. సమావేశంలో భువనగిరి ఎంపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి, అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

త్వరలో ఇందిరమ్మ కమిటీలు...ప్రతి సభ్యుడికి రూ 6 వేల వేతనం

కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. త్వరలో ఆ కమిటీలను నియమిస్తామనీ, ప్రతి సభ్యుడికి రూ. 6వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికలు ముగియగానే జూన్ మాసంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బూత్‌లో మెజార్టీని బట్టి టిక్కెట్లు ఇస్తామన్నారు. అన్ని స్థాయిల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత మిగతా నాలుగేండ్లు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తామని సీఎం వివరించారు.

17 నియోజవర్గాలకు హాజరవుతా: రేవంత్

రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో తమ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి హాజరవుతానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అదే రోజు ఆయా నియోజకవర్గాల్లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 21న భువనగిరి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో వీరంతా కాంగ్రెస్ గూటికి చేరారు. కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మెన్ జంపన ప్రతాప్, మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ రమేష్, 11 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారు.

మహాత్మాజ్యోతిబా పూలే స్ఫూర్తితో
వినూత్న కార్యక్రమాలు :సీఎం రేవంత్

మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన్ను స్మరించుకున్నారు. పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నదని ఈ సందర్భంగా తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రజా భవన్‌గా మార్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని వివరించారు.

నేడే ఈద్-ఉల్-ఫితర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను ముస్లిం సోదరులు గురువారం జరుపుకోనున్నారు. నెలరోజులపాటు ఉపవాసదీక్షలు బుధవారంతో ముగిశాయి. గురువారం పండుగ సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. లౌకిక వాదానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ప్రతీక అని పేర్కొన్నారు. . పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైందనే విషయాన్ని రంజాన్ చాటి చెప్పిందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని సీఎం ఈ సందర్భంగా వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే పాత బస్తీలో మెట్రో లైన్‌కు శంకుస్థాపన చేయటంతో పాటు మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులను పెంచామని గుర్తు చేశారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలనీ, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుండాలని సీఎం ప్రార్థించారు.

ప్రజల శ్రేయస్సు, శాంతిని కోరుకుంటోంది..గవర్నర్

ముస్లింలకు రాష్ట్ర గవర్నర్ సీపీ. రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. పవిత్ర ఖురాన్ బోధనలు, సమాజంపై ప్రగాఢమైన ప్రభావం చూపాయని పేర్కొన్నారు. రంజాన్ పండుగ ప్రజల శ్రేయస్సు, శాంతిని కోరుకుంటుందని తెలిపారు. స్వీయ క్రమశిక్షణ, నిబద్ధత, పవిత్రతను పాటిస్తూ ముస్లింలు జరుపుకునే ఈ పండుగ వారి కుటుంబాల్లో సుఖ శాంతులను నింపాలని ఆకాంక్షించారు.

ముస్లింలకు కేసీఆర్ శుభాకాంక్షలు

పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులకు బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు, తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, నూతన రాష్ట్రాన్ని సర్వమతాల సమాహారంగా, గంగా జమునా తహజీబ్‌కు ఆలవాలంగా నెలకొల్పామని తెలిపారు. తమ పదేండ్ల పాలనలో లౌకికవాద సాంప్రదాయాలను పాటిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. అదే సాంప్రదాయం కొనసాగాలని ఆకాంక్షించారు.

బీబీసీ ఇండియా కలెక్టివ్ న్యూస్ రూమ్

లండన్ : విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలు (ఎఫ్‌డిఐ)కు అనుగుణంగా భారత్‌లో బిబిసి పునర్ నిర్మాణం 'కలెక్టివ్ న్యూస్ రూమ్'ను బుధవారం ప్రారంభించింది. బీబీసీ వరల్డ్ సర్వీస్ స్థానంలో ఏర్పాటైన కలెక్టివ్ న్యూస్ రూమ్ భాష ఆధారిత కంటెంట్‌ను అందించనుంది. "అత్యంత విశ్వసనీయమైన, సృజనాత్మకమైన, సాహసోపేతమైన జర్నలిజాన్ని అందించడానికి అనుభవం, ప్రతిభతో కూడిన మా అద్భుతమైన బృందం స్పష్టమైన లక్ష్యంతో కలెక్టివ్ న్యూస్ రూమ్‌ను అధికారికంగా ప్రారంభించినందుకు నేను సంతోషిస్తున్నాను" అని కలెక్టివ్ న్యూస్ రూమ్ సిఇఒ రూపా ఝా పేర్కొన్నారు. కలెక్టివ్ న్యూస్‌ను వాస్తవాలతో, ప్రజా ప్రయోజనాల కోసం, విభిన్న వ్యక్తుల గొంతుకలను, దృక్కోణాలను అందించే స్వతంత్ర వార్తాసంస్థగా ప్రేక్షకులు త్వరలోనే తెలుసుకుంటారని అన్నారు.

'చార్ సౌ పార్' కలే

(మొదటిపేజీ తరువాయి)

పాటించలేదనీ, నిధుల సేకరణే ధ్యేయంగా అడ్డదారులను ఆశ్రయించి ఈబీల ద్వారా లబ్ధి పొందిందని గుర్తు చేస్తున్నారు.

వికాస్(అభివృద్ధి) ఎక్కడ?

'సబ్‌కా సాత్.. సబ్ కా విశ్వాస్..' అంటూ నినాదాలిచ్చే మోడీ.. దేశంలోని అభివృద్ధిని మరిచి.. పార్టీ 'వికాసం' కోసమే దృష్టిని సారించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవైపు భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య 271కి పెరిగితే, 60 శాతం కంటే ఎక్కువ మంది పౌరులు నిజమైన పేదరికాన్ని ఎదుర్కొంటున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దేశంలో దాదాపు 81 కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్‌ను అందిస్తున్నామన్న ప్రభుత్వ గణాంకాలే దేశ ప్రజల పేదరిక స్థాయిలను నిర్వచిస్తున్నాయని అంటున్నారు.

తలసరి ఆదాయం, నిరుద్యోగం శాతం, పోషకాహార లోపం, పిల్లలలో కుంటుపడిన పెరుగుదల, ప్రపంచ ఆకలి సూచీలో భారత ర్యాంకింగ్, మహిళల్లో రక్తహీనత, వినియోగ వస్తువుల ధరలకు సంబంధించిన గణాంకాలు ఇప్పుడు అందరికీ తెలిసిన సూచికలుగా మారాయనీ, వీటిలో భారత ప్రదర్శన అత్యంత



దారుణంగా ఉన్నదని పలు గణాంకాలు, నివేదికలను నిపుణులు ఉటంకిస్తున్నారు. ఇలాంటి అంశాలు దూరం పెట్టి.. అయోధ్య, కాశ్మీర్ వంటి భావోద్వేగ, మత అంశాలతో బీజేపీ గట్టెక్కాలని భావిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే, భారత్.. ప్రజాస్వామ్య దేశంగా ఉంటుందా? లేదా నియంతృత్వం వైపు పయనిస్తుందా? అనేది రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజా తీర్పు పైనే ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే రాబోయే ఎన్నికల్లో మోడీ ఆశలు అడియాశలవుతాయనీ, బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగులుతుందని వారు అంచనా వేస్తున్నారు.

నవచిత్రం



దేవర హక్కుల కోసం భారీ ఆఫర్

ఎన్టీఆర్ నటిస్తున్న భారీ బడ్జెట్ సినిమా 'దేవర'. కొరటాల శివ దర్శకుడు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సైఫ్ అలీ ఖాన్ కీ రోల్ చేస్తున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో చిత్రాన్ని అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాకు ఇప్పుడు బాలీవుడ్ నుంచి అద్భుతమైన సపోర్ట్ లభించింది. బాలీవుడ్ మేజర్ ప్లేయర్స్ ధర్మ ప్రొడక్షన్స్, ఏఏ ఫిల్మ్స్ కలిసి ఈ సినిమాను ఉత్తరాదిన డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు.

దేవర నార్త్ థియేట్రికల్ రైట్స్‌ని కరణ్ జోహార్, అనిల్ తండానీ సొంతం చేసుకున్నారు. అత్యంత భారీ మొత్తం చెల్లించి ఈ మాగ్నమ్ ఆపస్‌ని దక్కించుకున్నారు. ఎన్టీఆర్‌కి ఉత్తరాదిన ఉన్న స్టార్‌డమ్‌కి, కరణ్ జోహార్, అనిల్ తండానీ పేర్లు యాడ్ కావడంతో నెక్స్ట్ లెవల్ బజ్ క్రియేటైంది.

ఉత్తరాది మార్కెట్ నుంచి అనూహ్యమైన కలెక్షన్లు గ్యారంటీ అనే మాట గట్టిగా వినిపిస్తోంది. ఇండియన్ సినిమాలో మైల్‌స్టోన్ మార్క్ దేవర క్రియేట్ చేస్తుందనే నమ్మకం మరోసారి కనిపిస్తోంది. పాన్ ఇండియా లెవల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్ రామ్ సమర్పిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



దాసరి జయంతి సందర్భంగా

ఎల్బీ స్టేడియంలో ఘనంగా డైరెక్టర్స్ డే వేడుక

మే 4వ తేదీన దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ డైరెక్టర్స్ డేగా సెలబ్రేట్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికి నాలుగుసార్లు డైరెక్టర్స్ డేను సెలబ్రేట్ చేశారు. ఈ ఏడాది ఐదవసారి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఘనంగా డైరెక్టర్స్ డే వేడుకలు నిర్వహించబోతున్నారు.

డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ, 'ఎల్బీ స్టేడియంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ ఈవెంట్ ద్వారా ఫండ్ రైజింగ్ చేసి డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం మిడ్ డే మీల్స్, అసోసియేషన్‌కు కొత్త బిల్డింగ్ నిర్మాణం, వయసు పైబడిన దర్శకులకు ఆర్థిక సహాయం చేస్తాం. ప్రోగ్రామ్ నిర్వహణకు దర్శకులు అనిల్ రావిపూడి, శివ నిర్వాణ, నందిని రెడ్డి, అనుదీప్ కేవీ, విజయ్ కనకమేడల తదితరులతో కల్చరర్ కమిటీ ఏర్పాటు చేశాం.

మెప్పించే రత్నం

హీరో విశాల్ ప్రస్తుతం 'రత్నం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యాక్షన్ డైరెక్టర్ హరి దర్శకత్వంలో శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద



విశాల్

తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో విశాల్‌కి జోడిగా ప్రియా భవాని శంకర్ నటించారు. ఈ సినిమా ఈనెల 26న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి మంచి మెలోడియస్, ఎమోషనల్ సాంగ్ 'చెబుతావా'ను రిలీజ్ చేశారు. ఈ పాటకు శ్రీమణి సాహిత్యం, సింధూరి విశాల్ గాత్రాన్ని అందించారు. దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కో-ప్రొడ్యుసర్‌గా రాబోతోన్న ఈ మూవీకి ఎం సుకుమార్ కెమెరామెన్‌గా, టీ ఎస్ జై ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.



విరాట్ రాజ్, గణేష్ మాస్టర్, సుకుమార్

భిన్న ప్రేమకథతో గౌడ్ సాబ్

కృష్ణంరాజు బంధువు విరాట్ రాజ్ హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మల్లీశ్వరి సమర్పణలో శ్రీపాద ఫిలింస్ బ్యానర్‌పై ఎస్ఆర్ కళ్యాణమండపం రాజు, కల్వకోట వెంకట రమణ, కాటూరి సాయికృష్ణ కార్తీక్‌లు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

బుధవారం పూజా ముహూర్తంతో ఈ సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయింది. డైరెక్టర్ సుకుమార్ టైటిల్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'గౌడ్ సాబ్' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. డైరెక్టర్ సుకుమార్ మేకర్స్‌కు స్క్రిప్ట్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్ క్లాప్ కొట్టారు. జానీ మాస్టర్, భాను మాస్టర్, అన్నీ మాస్టర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గణేష్ మాస్టర్ ముహూర్తం సన్నివేశానికి దర్శకత్వం వహించారు.

డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ,'గణేష్‌కి పాట ద్వారా కథ చెప్పే నేర్పు ఉంది. ఇప్పుడు ఈ సినిమాతో దర్శకుడిగా మారడం ఆనందంగా ఉంది. తను ఈ కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. కథ చాలా చాలా బావుంది. టైటిల్‌లో కూడా ట్విస్ట్ ఉంది' అని అన్నారు.

హీరో విరాట్ రాజ్ మాట్లాడుతూ,'ఈ సినిమా మా కెరీర్‌లో ఒక ఉత్తమ సినిమాగా నిలిచిపోతుంది. కథ, కథనం అద్భుతంగా కుదిరాయి' అని తెలిపారు. 'గౌడ్ సాబ్.. ట్రూ లవ్ స్టోరీ. తప్పకుండా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని డైరెక్టర్ గణేష్ మాస్టర్ చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ,'ఎస్ఆర్ కళ్యాణ్ మండపం ఎంతలా అలరించిందో ఈ సినిమా కూడా అదే విధంగా అలరిస్తుంది' అని అన్నారు.

సరికొత్త కుటుంబ కథా చిత్రం

మహాదేవ గౌడ్ నూతనంగా నిర్మిస్తున్న సినిమా 'సఃకుటుంబానాం'. హెచ్ ఎన్ జి సినిమాస్ బ్యానర్‌లో మొదలైంది. ఉదయ్ శర్మ రచన, దర్శకత్వం చేయగా, రామ్ కిరణ్ హీరోగా ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు, హీరోయిన్‌గా మేఘ ఆకాష్ చేస్తున్నారు. చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



నిర్మాత మహాదేవ గౌడ్ మాట్లాడుతూ,'అచ్చమైన తెలుగింటి టైటిల్ అని అందరూ మెచ్చుకుంటున్నారు. రేషన్ కార్డు డిజైన్‌లా ఉన్న పోస్టరే కాదు సినిమా కూడా మంచి క్రియేటివిటీతో కూడిన కుటుంబ కథా చిత్రమిది. రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, సత్య, రాజశ్రీ నాయర్, శుభలేఖ సుధాకర్, భద్రం, తాగుబోతు రమేష్, నిత్యశ్రీ, రమేష్ భువనగిరి, శ్రీప్రియ తదితరులు నటిస్తున్నారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు' అని తెలిపారు.





క్రికెట్ తెరపై తెలుగు వెలుగు
నితీశ్ కుమార్ రెడ్డి

విశాఖ వండర్ నితీశ్ కుమార్

- ఐపీఎల్‌తో వెలుగులోకి తెలుగు తేజం
- అందరి దృష్టిని ఆకర్షించిన సన్‌రైజర్స్ స్టార్
- నయా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో తెలుగు అభిమానులు ఏండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చిక్కింది. 2009లో డెక్కన్ చార్జర్స్, 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఐపీఎల్ చాంపియన్‌గా నిలిచినా జట్టులో మనోళ్లు లేరనే అసంతృప్తి తెలుగు అభిమానులను పీడిస్తూనే ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను తెలుగు అభిమానులు సొంతం చేసుకున్నా.. ఈ ప్రాంతం క్రికెటర్లను ఆరెంజ్ ఆర్మీ యాజమాన్యం పెద్దగా పట్టించుకోలేదు. కొంతమంది తెలుగు క్రికెటర్లు హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించినా.. ఆశించిన ప్రభావం చూపించటంలో విఫలమయ్యారు.

ఎట్టకేలకు సన్‌రైజర్స్ శిబిరంలో ఓ తెలుగు తేజం సత్తా చాటుతున్నాడు. విశాఖ కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఏదో జట్టులో చోటు దక్కించుకున్నామా.. ఆడామా.. అన్నట్టు కాకుండా జట్టుకు ఒంటిచేత్తో విజయాన్ని అందించే స్థాయికి ఎదిగాడు. ఐపీఎల్ 17 సీజన్‌లో ఆడింది రెండు మ్యాచులే అయినా.. నితీశ్ కుమార్ రెడ్డి తన తఢాఖా చూపించాడు. బ్యాట్‌తో, బ్యాట్‌తో, మెరుపు ఫీల్డింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన నితీశ్ కుమార్ రెడ్డి భవిష్యత్‌లో భారత్‌కు పేస్ ఆల్‌రౌండర్‌గా ఆడేందుకు అడుగులు వేస్తున్నాడు.

నవతెలంగాణ క్రీడావిభాగం

సంప్రదాయ బ్యాటర్ నుంచి

20 ఏండ్ల నితీశ్ కుమార్ రెడ్డి సంప్రదాయ బ్యాటర్. 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ శిబిరంలో చేరిన నితీశ్ నిరుడే ఐపీఎల్ అరంగ్రేటం చేశాడు. కానీ అంచనాలను అందుకోలేదు. గత ఏడాది సన్‌రైజర్స్ జట్టులో నితీశ్ పాత్ర సైతం సంప్రదాయ బ్యాటింగే. కానీ ఈ ఏడాది నితీశ్ సామర్థ్యం సన్‌రైజర్స్ కోచింగ్ సిబ్బంది గుర్తించారు. దీంతో నితీశ్ సైతం తన బ్యాటింగ్ స్టయిల్‌ను మార్చుకున్నాడు. సంప్రదాయ బ్యాటర్ నుంచి ధనాధన్ బ్యాటర్‌గా రూపాంతరం చెందాడు. ఫలితమే ఐపీఎల్ 17లో ఆడిన రెండు మ్యాచుల్లో పరుగుల ప్రవాహం. చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఛేదనలో ఓ సిక్సర్, ఫోర్‌తో అజేయంగా 14 పరుగులు చేసిన నితీశ్ కుమార్ రెడ్డి.. ఆ ఆత్మవిశ్వాసం పంజాబ్ కింగ్స్‌పై కొనసాగించాడు. 37 బంతుల్లో 64 పరుగులు జోడించి సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఊహించిన స్కోరు కట్టబెట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై హర్‌ప్రీత్ బరార్‌తో పాటు ప్రపంచ శ్రేణి నాణ్యమైన పేసర్లు కగిసో రబాడ, శామ్ కరన్‌లపై అలవోకగా సిక్సర్లు సంధించిన తీరు అమోఘం. సన్‌రైజర్స్ నుంచి ఇప్పటికే అభిషేక్ శర్మ ధనాధన్ దంచికొడుతుండగా.. ఇప్పుడు నితీశ్ కుమార్ రెడ్డి సైతం విధ్వంసక బ్యాటర్ల జాబితాలో చేరాడు.

అరుదైన ఆల్‌రౌండర్!

'స్పెషలిస్ట్ బ్యాటర్‌గా రాణిస్తూ.. పేస్ బౌలింగ్ చేయగల ఆటగాడు. అరుదైన క్రికెటర్' అంటూ భారత క్రికెటర్, ఆంధ్ర మాజీ కెప్టెన్ హనుమ విహారి గతంలో నితీశ్ గురించి ఓ పోస్ట్ పెట్టాడు. గత మూడు సీజన్లుగా రంజీ ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కీలకంగా మారిన నితీశ్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. గత రెండు సీజన్లలో 25కి పైగా వికెట్లతో ఆంధ్ర తరఫున అత్యధిక వికెట్లు కూల్చిన పేసర్‌గా నిలిచాడు. ఈ ఏడాది రంజీ సీజన్‌లో సైతం 350కి పైగా పరుగులు రాబట్టాడు. అదే జోరు ఇప్పుడు ఐపీఎల్‌లోనూ చూపిస్తున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో బంతి అందుకోని నితీశ్ కుమార్ రెడ్డి.. ముల్లాపూర్‌లో పంజాబ్ కింగ్స్‌పై తన పేస్ పవర్ చూపించాడు. మూడు ఓవర్లలో ఓ వికెట్ పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రదర్శన చేశాడు.



అండర్-16 ఉత్తమ క్రికెటర్ అవార్డుతో నితీశ్

హార్దిక్ మాటలతో స్ఫూర్తి

నితీశ్ కుమార్ రెడ్డి కెరీర్ తొలినాళ్లలో స్పెషలిస్ట్ బ్యాటర్. విరాట్ కోహ్లి అభిమాన క్రికెటర్. 2018లో అండర్-16 విభాగంలో అత్యుత్తమ క్రికెటర్ అవార్డును దక్కించుకున్నాడు. అప్పుడు కోహ్లిని కలుసుకునే ప్రయత్నం చేయగా సెక్యూరిటీ సిబ్బంది కారణంగా సాధ్యపడలేదని నితీశ్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశాడు. అండర్-19 క్రికెటర్‌గా బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న సమయంలో నితీశ్ కుమార్ కెరీర్ గమనం మారిపోయింది. హార్దిక్ పాండ్య మాటలతో స్ఫూర్తి పొందిన నితీశ్ కుమార్ అప్పట్నుంచి పేస్ ఆల్‌రౌండర్‌గా ఎదిగేందుకు చెమటోడ్చాడు. ఆంధ్ర జట్టుకు స్టార్ ఆల్‌రౌండర్ మారిన నితీశ్ ఇప్పుడు సన్‌రైజర్స్‌కూ ఆ పాత్ర పోషిస్తున్నాడు. రానున్న కాలంలో భారత జట్టు తరఫున హార్దిక్ పాండ్యతో కలిసి ప్రాతినిథ్యం వహించాలనేది నితీశ్ కుమార్ రెడ్డి స్వప్నం. జూనియర్ క్రికెట్‌లో 2017-18లోనే రికార్డులు బద్దలు కొట్టిన నితీశ్.. సీనియర్ క్రికెట్‌లో ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నాడు. విజయ్ మర్చంట్ ట్రోఫీలో నితీశ్ కుమార్ 76.41 సగటుతో 1237 పరుగులతో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పాడు.

తనయుడి కోసం ఉద్యోగం వదిలేసి..

నితీశ్ కుమార్ రెడ్డి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం. నితీశ్ తండ్రి ముత్యాల రెడ్డి. హిందూస్థాన్ జింక్ సంస్థలో ఉద్యోగి. నితీశ్‌కు 12-13 ఏండ్ల వయసులో ముత్యాలకు ఉదయ్‌పూర్‌కు బదిలీ కాగా.. హిందీ బాష రాకపోవటంతో అక్కడికి వెళ్లాలా? వద్దా? అనే మీమాంసలో పడ్డారు. ఈ సమయంలో నితీశ్ కోచ్‌లు చెప్పిన మాటలతో ముత్యాల కఠిన నిర్ణయమే తీసుకు న్నాడు. క్రికెటర్ మంచి భవిష్యత్ ఉన్న కుమా రుడి కోసం, అతడి క్రికెట్ కెరీర్ కోసం విశాఖ లోనే ఉండిపోవాలని అనుకున్నాడు. ఉద్యోగం వదిలేసి నితీశ్ కుమార్ క్రికెట్ కెరీర్‌పై దృష్టి నిలిపాడు. జిల్లా క్రికెట్‌లో ప్రతిభ చాటిన నితీశ్ త్వరగానే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. 2023 ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో రూ.20 లక్షల ధరకు సన్‌రైజర్స్ గూటికి చేరాడు. నాణ్యమైన ఆల్‌రౌండర్‌గా ఎదుగుతు న్న నితీశ్ .. వచ్చే ఏడాది ఐపీఎల్ వేలంలో రికార్డు ధర దక్కించుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



తల్లిదండ్రులతో నితీశ్ కుమార్

సింధు శుభారంభం

- ఆసియా చాంపియన్‌షిప్స్

నింగ్‌బో (చైనా) : ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో పి.వి సింధు శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో మలేషియా షట్లర్ జిన్ వీపై మూడు గేముల్లో గెలుపొందిం. 18-21, 21-14, 21-19తో సింధు చెమటోడ్చి ప్రీ క్వార్టర్స్‌కు చేరుకుంది. ఆకర్షి కశ్యప్ 10-21, 11-21తో బుసానన్ (థాయ్‌లాండ్) చేతిలో, మాళవిక బాన్సోద్ 18-2, 19-21తో యు జిన్ (దక్షిణ కొరియా) చేతిలో ఓడారు. మెన్స్ సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్ 17-21, 23-21, 23-21తో గెలుపొందగా.. లక్ష్యసేన్ 19-21, 15-21తో, కిదాంబి శ్రీకాంత్ 14-21, 13-21తో, రజవత్ 9-2, 13-21తో నిరాశపరిచారు.



మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, గాయత్రి జోడీ 2-21, 11-21తో చేతులెత్తేసింది. మెన్స్ డబుల్స్‌లో కృష్ణప్రసాద్, సాయిప్రతీక్ జోడీ.. అర్జున్, కపిల జోడీ, హరిహరణ్, రూబెన్ జోడీ వరుస గేముల్లో ఓటమి చెందారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్, ఆద్య జోడీ సైతం 12-21, 13-21తో నిరాశపరిచింది.

రాయల్స్‌కు టైటాన్స్ పంచ్

ఛేదనలో మెరిసిన గిల్, రషీద్ ఖాన్
రాజస్థాన్ 196/3, గుజరాత్ 199/7

నవతెలంగాణ-జైపూర్ : ఐపీఎల్ 17లో రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి. 197 పరుగుల భారీ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ ఛేదించింది. శుభ్‌మన్ గిల్ (72, 44 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (35) సహా రాహుల్ తెవాటియ (22), రషీద్ ఖాన్ (24 నాటౌట్) రాణించటంతో టైటాన్స్ 20 ఓవర్లలో 199 పరుగులు చేసింది. 3 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆఖరు 12 బంతుల్లో 35 పరుగులు చేయాల్సిన తరుణంలో రషీద్ ఖాన్, రాహుల్ తెవాటియ చెలరేగారు. రషీద్ ఖాన్ దూకుడుకు కుల్దీప్ సేన్, అవేశ్ ఖాన్‌లు తేలిపోయారు. ఆఖరు బంతికి బౌండరీ బాదిన రషీద్ ఖాన్ తనదైన శైలిలో గుజరాత్ టైటాన్స్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు.



తొలుత సంజు శాంసన్ (68 నాటౌట్, 38 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), రియాన్ పరాగ్ (76, 48 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో మెరవటంతో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 196 పరుగులు చేసింది. ఐదు మ్యాచుల్లో రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి కాగా.. గుజరాత్ టైటాన్స్‌కు ఆరు మ్యాచుల్లో మూడో విజయం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రాజ్యసభ సభ్యురాలిగా రేణుకా చౌదరి ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి మూడోసారి రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం పార్లమెంట్‌లోని ప్రత్యేక ఛాంబర్‌లో రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ నూతన, తిరిగి ఎన్నికైన సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయన్, రాజ్యసభ సెక్రెటరీ జనరల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి కాంగ్రెస్ సభ్యురాలిగా రేణకా చౌదరి ప్రమాణం చేశారు. ఆమెతో పాటు గుజరాత్ నుంచి మయాంక్ భాయ్ జవదేవ్ భాయి(బీజేపీ), కర్ణాటక నుంచి నారాయణ కష్టాసా భాండగే(బీజేపీ), మహారాష్ట్ర నుంచి మిలిన్ద్ మురళీ దేవ్ రా (శివసేన), అజిత్ మాధవ్ రావు గోప్ చడే (బీజేపీ), ఉత్తరప్రదేశ్ నుంచి అమర్ పాల్ మౌర్య(బీజేపీ), సంజయ్ సేట్(బీజేపీ), రాం జీ లాల్ సుమన్ (ఎస్పీ), పశ్చిమ బెంగాల్ నుంచి సాగరిక ఘోజ్(టీఎంసీ), మమతా ఠాకూర్(టీఎంసీ) ప్రమాణం చేశారు.

ఇటీవల తెలంగాణలోని పలు స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగగా... రాష్ట్ర అసెంబ్లీలో సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్రల అభ్యర్థిత్వాలు ఏకగ్రీవమయ్యాయి. ఇప్పటికే వద్ది రాజు రవిచంద్ర, అనిల్ యాదవ్ రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

కాల్పుల విరమణ అమలు చేయాలి

- గాజా పరిస్థితులపై 800మందికి పైగా ఆరోగ్య నిపుణుల బహిరంగ లేఖ

గాజా : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 800మందికి పైగా ప్రజారోగ్య రంగ నిపుణులు బహిరంగంగా ఒక లేఖ రాశారు. ఇజ్రాయిల్ నిరంతర దాడులతో గాజాలో సృష్టించిన ప్రజారోగ్య విపత్తు పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవమైన ఏప్రిల్ 7న గాజాలో యుద్ధానికి ఆరు మాసాలు పూర్తయిన సందర్భంగా ఈ లేఖను ప్రచురించారు. పీపుల్స్ హెల్త్ మూవ్‌మెంట్ (పిహెచ్‌ఎం), గ్రాస్‌రూట్స్ నెట్‌వర్క్ ఆఫ్ హెల్త్ వర్కర్స్, కార్యకర్తలు, సంస్థలు, అంతర్జాతీయ విద్యావేత్తలతో సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు ఈ లేఖను ధృవీకరించాయి. గాజాలో మనిషి సృష్టించిన కరువు కాటకాల పట్ల వారు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. గాజాలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. ఈ సంక్షోభాలన్నింటి ప్రభావంతో గాజాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని లేఖ పేర్కొంది. ఈ పరిస్థితులకు ఇజ్రాయిల్ బాధ్యత వహించాలని ఆ లేఖలో నిపుణులు స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ నిరంతర దాడుల నుండి బతికి బట్ట కట్టినవారు ప్రజారోగ్యానికి సంబంధించిన పెను విపత్తును ఎదుర్కొంటున్నారని లేఖ ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే గాజాలో బేషరతుగా, సుస్థిరంగా కాల్పుల విరమణ అమలు చేయాలని, ఆరోగ్య కార్యకర్తలకకు రక్షణ కల్పించాలని, ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో వుండాలని, పరిశుభ్రమైన తాగునీరును పునరుద్ధరించాలని, పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా మానవతా సాయం అందేలా చూడాలని ఆ లేఖలో కోరారు.

ఆప్ మంత్రి రాజీనామా


న్యూఢిల్లీ : ఢిల్లీ సంక్షేమశాఖ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ బుధవారం తన పదవికీ రాజీనామా చేశారు. క్యాబినెట్, పార్టీ పదవులను వదులుకున్నారు. రాజీనామా సందర్భంగా ఆప్‌పై అవినీతి ఆరోపణలు చేశారు. 'ప్రజలకు సేవ చేసేందుకు, అవినీతిపై పోరాడాలన్న బలమైన సంకల్పాన్ని చూసి ఆప్‌లో చేరాను. కానీ ఈరోజు ఆ పార్టీనే అవినీతికి అడ్డాగా మారిపోయింది. అందుకే దీనిని వీడాలని నిర్ణయించుకున్నాను" అని రాజ్‌కుమార్ తెలిపారు. అలాగే ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉందని ఆరోపించారు. రాజ్‌కుమార్ పటేల్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ఒక మంత్రి రాజీనామా చేయడం ఇదే తొలిసారి.

భయంతోనే : ఆప్ నాయకులు

మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడంపై ఆప్ నాయకులు స్పందించారు. బిజెపి బెదిరింపులు, ఒత్తిడి కారణంగానే రాజ్‌కుమార్ రాజీనామా చేసి ఉండొచ్చనని ఆప్ నాయకులు, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. అలాగే, 'రాజీనామ చేసినందుకు రాజ్‌కుమార్‌పై నిందలు వేస్తామని, ద్రోహి అని పిలుస్తామని చాలా మంది అనుకుంటారు. కానీ మేం అలాచేయం. ఎందుకంటే అతను భయపడి ఉండాడని మేం భావిస్తున్నాం. అతనికి కుటుంబం, పిల్లలు, బంధువులు ఉన్నారు' అని భరద్వాజ్ అన్నారు. 'ఒక దళిత ఎమ్మెల్యేనే ఈ విధంగా బెదిరిస్తే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి' అని తెలిపారు.

పుడమిపై పెరుగుతున్న తాపం

- అత్యంత ఉష్ణమయ మార్చి



న్యూఢిల్లీ: పుడమిపై తాపం నానాటికీ పెరుగుతోంది. గత నెల.. అత్యంత 'ఉష్ణమయ మార్చి'గా నిలిచిపోయింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి వరుసగా పదో నెలలో ఉష్ణోగ్రతలకు సంబంధించిన కొత్త రికార్డు నమోదైంది. ఎల్‌నినో వాతావరణ పోకడ, మానవచర్యలతో ఉత్పన్నమవుతున్న గ్రీన్‌హౌస్ వాయువులే ఇందుకు కారణం. ఐరోపా సంఘానికి చెందిన కోపర్‌నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ (సీ3ఎస్) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సంస్థ వెల్లడించిన అంశాల ప్రకారం.. గడచిన మార్చిలో పుడమి సరాసరి ఉష్ణోగ్రత 14.4 డిగ్రీల సెల్సియస్ ఉంది. పారిశ్రామికీకరణకు ముందునాటి కాలం (1850-1900)తో పోలిస్తే ఇది 1.68 డిగ్రీల సెల్సియస్ అధికం. 1991- 2020 కాలంలో మార్చి నెలలో నమోదైన వేడితో పోలిస్తే ఇది 0.73 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ. ఇప్పటివరకూ మార్చికి సంబంధించి అధిక ఉష్ణోగ్రతలు 2016లో నమోదయ్యాయి. నాటితో పోలిస్తే ఈ ఏడాది మార్చిలో 0.10 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదైంది.

గడచిన 12 నెలల్లో (2023 ఏప్రిల్ నుంచి గత నెల వరకూ) పుడమి సరాసరి ఉష్ణోగ్రతలో రికార్డు చోటుచేసుకుంది. ఇది.. 1991-2020 కాలంలో నమోదైన సరాసరి ఉష్ణోగ్రత కన్నా 0.70 డిగ్రీల సెల్సియస్ అధికం. పారిశ్రామికీకరణకు ముందునాటితో పోలిస్తే ఇది 1.58 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువ. భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు మించకుండా చేయాలని 'పారిస్ ఒప్పందం' నిర్దేశిస్తోంది. జనవరితో ముగిసిన ఏడాది కాలం మొత్తం ఈ పరిమితి దాటిపోయింది. ఇది దీర్ఘకాలం పాటు అనేక సంవత్సరాలు కొనసాగితే.. దాన్ని శాశ్వత పోకడగా పరిగణిస్తారు. పారిశ్రామికీకరణకు ముందునాటితో పోలిస్తే ఇప్పటికే పుడమి సరాసరి ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగింది. గడచిన 1.25 లక్షల ఏళ్లలో ఎన్నడూ ఈ స్థాయి వేడి లేదు. ప్రపంచవ్యాప్తంగా కరవులు, కార్చిచ్చు, వరదలకు ఇదే కారణమని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా గత 174 ఏళ్లలో 2023 సంవత్సరమే అత్యంత ఉష్ణమయ ఏడాదిగా నిలిచింది. 2024లోనూ రికార్డు ఉష్ణోగ్రతలు కొనసాగవచ్చు.

ప్రాణాంతకంగా హెపటైటిస్

- బీ, సీ వైరస్‌లతో సంభవిస్తున్న మరణాలు
- అతి తక్కువ మందికే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స
- రక్షణ కవచంగా పనిచేస్తున్న వ్యాక్సిన్



న్యూఢిల్లీ : మన దేశంలో హెపటైటిస్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2022లో ఈ వైరల్ కేసుల సంఖ్య మూడున్నర కోట్లకు చేరింది. ఆ సంవత్సరం ప్రపంచంలో హెపటైటిస్ బారిన పడిన వారిలో 11.6% మంది భారత్‌కు చెందిన వారేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు చెందిన అంతర్జాతీయ హెపటైటిస్ నివేదిక తెలిపింది. దీనిని మంగళవారం విడుదల చేశారు.

కాలేయంలో వాపు కారణంగా హెపటైటిస్ వ్యాధి సంక్రమిస్తుంది. ఇది ఓ అంటువ్యాధి. వివిధ రకాల వైరస్‌ల కారణంగా హెపటైటిస్ సోకుతుంది. దీనిని సకాలంలో కనిపెట్టి చికిత్స అందించకపోతే కాలేయ వ్యాధి, సిర్రోసిస్ వ్యాధి, కాలేయ క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాదం ఉంది. మరణానికి దారితీసే వ్యాధులలో ఇది కూడా ఒకటి. ఏటా ప్రపంచంలో 13 లక్షల మంది దీని బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. టీబీ వ్యాధి ఎంత ప్రాణాంతకమో ఇది కూడా అంతే.

ఆ రెండు వైరస్‌లే ప్రమాదం

హెపటైటిస్ వ్యాధి ఐదు రకాల వైరస్‌ల (ఏ, బీ, సీ, డీ, ఈ) కారణంగా వస్తుంది. వీటిలో బీ, సీ వైరస్‌ల బారిన పడి చనిపోతున్న వారి సంఖ్య అధికంగా ఉంటోంది. మొత్తం మరణాలలో 96% ఈ రెండు వైరస్‌ల కారణంగానే సంభవిస్తున్నాయి. చైనా తర్వాత హెపటైటిస్ రోగుల సంఖ్య మన దేశంలోనే అధికంగా ఉంది. 2022లో మన దేశంలో 2.98 కోట్ల హెపటైటిస్-బీ కేసులు, 55 లక్షల హెపటైటిస్-సీ కేసులు నమోదయ్యాయి.

187 దేశాల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం వైరల్ హెపటైటిస్ కారణంగా 2019లో 11 లక్షల మంది చనిపోగా 2022లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 83 శాతం మరణాలకు హెపటైటిస్-బీ కారణం కాగా 17 శాతం మరణాలకు హెపటైటిస్-సీ కారణమైంది. ప్రపంచంలో ప్రతి రోజూ 3,500 మంది హెపటైటిస్ బీ, సీ ఇన్‌ఫెక్షన్ల కారణంగా చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఆ సంస్థ అందించిన తాజా అంచనాల ప్రకారం 2022లో ప్రపంచంలో 25.4 కోట్ల మంది హెపటైటిస్-బీ, ఐదు కోట్ల మంది హెపటైటిస్-సీ బారిన పడ్డారు. ప్రాణాంతక హెపటైటిస్ బీ, సీ వైరస్‌లు సోకిన వారిలో సగం మంది 30-54 సంవత్సరాల మధ్య వయస్కులే. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న చిన్నారుల్లో 12 శాతం మందికి ఈ వైరస్‌లు సోకుతున్నాయి. మొత్తం కేసుల్లో పురుషుల వాటాయే (58 శాతం) అధికంగా ఉంటోంది. డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక ప్రకారం 2022లో మన దేశంలో హెపటైటిస్-బీ కారణంగా 98,305 మంది, హెపటైటిస్-సీ కారణంగా 26.206 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆందోళన కలిగించే విషయమేమంటే ఇన్‌ఫెక్షన్ సోకిన వారిలో కేవలం 2.4% మందికి మాత్రమే వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిగాయి.



ఆ దేశాలలోనే అధికం

హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లను నిరోధించడంలో పురోగతి సాధిస్తున్నప్పటికీ చాలా కొద్ది మందిలో మాత్రమే వ్యాధి నిర్ధారణ, చికిత్స జరుగుతోందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రాస్ అధ్నమ్ గేబ్రియేసస్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా హెపటైటిస్ బీ, సీ బారినపడిన వారిలో బంగ్లాదేశ్, చైనా, ఇథియోపియా, భారత్, నైజీరియా, పాకిస్తాన్, ది ఫిలిప్పీన్స్, ది రష్యన్ ఫెడరేషన్, వియత్నాం దేశాలలో కలిపి మూడింట రెండు వంతుల మంది ఉన్నారని డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక చెబుతోంది.

వ్యాప్తికి కారణాలివే

ఇంజక్షన్లు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, కలుషితమైన సిరంజీలు, నీడిల్స్ వాడడం వల్ల హెపటైటిస్ బీ, సీ వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. ఇన్‌ఫెక్షన్‌తో నిండిన రక్తాన్ని, దానికి సంబంధించిన ఉత్పత్తులను వినియోగించడం, లైంగిక సంబంధాలు పెట్టుకోవడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన తల్లి నుంచి బిడ్డకు కూడా వ్యాధి వ్యాపిస్తుంది.

వ్యాక్సిన్‌తో చెక్

మన దేశంలో హెపటైటిస్-బీ సోకిన వారిలో 40-50 శాతం మంది ఓ రకమైన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. మరో 20-30 శాతం మంది సిర్రోసిస్ వ్యాధికి గురవుతున్నారు. హెపటైటిస్-బీని అడ్డుకునేందుకు 2002-03లో వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టారు. 2010 నాటికి దేశవ్యాప్తంగా ఇది వినియోగంలోకి వచ్చింది. వ్యాధి నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపకరిస్తోంది. హెపటైటిస్-బీ వ్యాక్సిన్‌ను శిశువు పుట్టగానే వేస్తారు. ఆ తర్వాత 6, 10, 14 వారాల వయసప్పుడు డోసులు ఇస్తారు. 2015లో దేశంలోని చిన్నారుల్లో 86 శాతం మందికి మూడో డోసు వ్యాక్సిన్ అందింది. అయితే పుట్టిన వెంటనే వేసే డోసు మాత్రం 45 శాతం మంది శిశువులకు మాత్రమే లభించింది.

రిలయన్స్‌తో టెస్లా జట్టు..!



న్యూఢిల్లీ : భారత మార్కెట్‌పై కన్నేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఇక్కడ వ్యాపార విస్తరణ కోసం ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో జట్టు కట్టనున్నారని తెలుస్తోంది. ఇందుకోసం ఇరు సంస్థల మధ్య కీలక చర్చలు జరుగుతున్నాయి. రిలయన్స్ భాగస్వామ్యంలో దేశంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని రిపోర్టులు వస్తోన్నాయి. ఇందుకోసం ఇరు సంస్థలు కలిసి ఒక్క సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మందుకు వచ్చాయని హిందూ బిజినెస్ లైన్ ఓ కథనం ప్రచురించింది. ఆ వివరాల ప్రకారం.. దాదాపు నెల రోజులుగా రిలయన్స్‌తో టెస్లా ప్రతినిధులు చర్చలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అయితే ఇవి ప్రాథమిక దశలోనే ఉన్నాయి. విద్యుత్ వాహనాల తయారీ, అమ్మకాలు సహా ఇతర అనుబంధ సేవలను రిలయన్స్ సమకూర్చనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అత్యధిక జనాభా గల దేశాల్లో ఇవి కార్ల వినియోగం అవసరమని ఎలాన్ మస్క్ ట్వీట్ చేసిన మరుసటి రోజే ఈ వార్తలు రావడం విశేషం.

భారత్‌లో టెస్లా కార్ల తయారీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం సమకూర్చడానికి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు పలు ప్రతిపాదనలను టెస్లా ప్రతినిధుల ముందు ఉంచారని సమాచారం. తెలంగాణ ప్రభుత్వంతోనూ చర్చలు కొనసాగుతున్నటు తెలుస్తోంది. దాదాపు 2-3 బిలియన్ డాలర్ల (రూ.8-16వేల కోట్లు) వరకు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. కాగా.. కుడివైపు స్టీరింగ్ ఉండే కార్ల తయారీని జర్మనీలో ఉన్న టెస్లా ప్లాంట్‌లో ప్రారంభించినట్లు ఇటీవల రాయిటర్స్ తెలిపింది. వాటినే భారత మార్కెట్‌లోకి ఎగుమతి చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

భారత మార్కెట్‌పై ఎలన్ మస్క్ గురి

త్వరలోనే మోడీతో మస్క్ భేటీ..

భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఏప్రిల్ 22న ప్రధాని మోడీతో భేటీ కానున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత టెస్లా కార్ల తయారీ ప్లాంట్, పెట్టుబడులపై ప్రకటన ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమెరికన్ కార్ల కంపెనీ టెస్లా అధినేత ఎలన్ మస్క్ డిమాండ్ చేసినట్లుగా ఇటీవల మోడీ సర్కార్ విద్యుత్ వాహనాల (ఇవి) పాలసీని ప్రకటించింది. ఇవిలపై అమాంతం దిగుమతి సుంకాన్ని తగ్గించింది. దేశంలో ఏదైనా కంపెనీ కనీసం రూ.4,150 కోట్లు పెట్టుబడిగా పెడితే చాలు పలు రాయితీలు పొందవచ్చు. ఈ రెండు ప్రధానాంశాలు కూడా టెస్లాను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లు స్పష్టమవుతోంది. కొత్త పాలసీ ప్రకారం.. ఇవి కంపెనీలు 35 వేల డాలర్ల (రూ.29లక్షలు) కంటే అధిక ధర కలిగిన కార్లను 15 శాతం సుంకంతో ఏటా 8,000 ఇవి కార్ల వరకు దిగుమతి చేసుకోవడానికి ఇవి పాలసీ అనుమతిస్తుంది. ప్రస్తుతం కార్ల ధరను బట్టి 70-100 శాతం వరకు దిగుమతి సుంకాలు అమల్లో ఉన్నాయి. భారత్‌లో ఎన్నికల వేళ టెస్లాకు అనుకూల విధానాలు చేపట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

మారుతి సుజుకి కార్లు ప్రియం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన ఉత్పత్తుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటిం చింది. స్విఫ్ట్, గ్రాండ్ విటారా ఎంపిక చేసిన వేరియంట్ల ధరల పెంపు తక్షణమే అమల్లోకి వచ్చిందని బుధవారం వెల్లడించింది. స్విఫ్ట్ ధరను ఏకంగా రూ.25వేలు పెంచేసింది. గ్రాండ్ విటారా సిగ్మా వేరియంట్ ధరను రూ.19వేలు పెంచింది.

ఇన్వెస్కోతో ఐఐహెచ్‌ఎల్ భాగస్వామ్యం

ముంబయి : ఇరు సంస్థలు కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్‌ఎల్), ఇన్వెస్కో ప్రకటించాయి. అలాగే ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా లిమిటెడ్ (ఐఎఎంఐ)లో ఐఐహెచ్‌ఎల్ 60 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించాయి. కొత్తగా ఏర్పాటు చేసిన సంస్థలో ఇన్వెస్కోకు 40 శాతం వాటా ఉంటుంది. ఐఐహెచ్‌ఎల్, ఇన్వెస్కో సంస్థలకు స్పాన్సర్ హోదా ఉంటుంది. మారిషస్ ఆధారిత ఐఐహెచ్‌ఎల్‌కు పలు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సంస్థల్లో పెట్టుబడులు ఉన్నాయి.

దేవ్ ఐటికి రూ.4.41 కోట్ల ఆర్డర్

న్యూఢిల్లీ : అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఐటి, ఎఐ సేవల సంస్థ లిలికోయ్ హోల్డింగ్స్ నుంచి 5.51 లక్షల డాలర్లు (దాదాపు రూ.4.41 కోట్లు) విలువైన ఆర్డర్‌ను పొందినట్లు దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ తెలిపింది. ఈ ఆర్డర్‌లో కస్టమ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయాల్సి వుంటుందని పేర్కొంది. ఇందుకోసం తమ 40 మంది పైగా అత్యంత నిష్ణాతులు పని చేయనున్నారని వెల్లడించింది. లిలికోయ్ ఆర్డర్ తమ సంస్థకు ఓ మైలురాయి అని దేవ్ ఐటి తెలిపింది. ఇది ప్రపంచ స్థాయిలో మరింత వృద్ధి, సహకారానికి వేదికను ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

ఇవి రుణాల కోసం ఇవిఫిన్ : గ్రీవ్స్ ఫైనాన్స్

హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ గ్రీవ్స్ ఫైనాన్స్ లిమిటెడ్ కేవలం ఇవి రుణాల జారీ కోసమే ఇవిఫిన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఈ నూతన వేదికను హైదరాబాద్‌లో ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఇతర సుస్థిర పరిష్కారాలను అందించనుందని వెల్లడించింది. తక్కువ వడ్డీ రేట్లను కోరుకునే వారికి ఇందులో అనేక అప్షన్లు ఉన్నాయని తెలిపింది.


భారత యూనికర్న్‌లలో స్తబ్దత

- గతేడాది పోల్చితే తగ్గుదల
- ప్రపంచంలో కొత్తగా 171 ఆవిర్భావం
- అమెరికా, చైనా నుంచి భారీగా చేరిక
- హురున్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ రిపోర్ట్

న్యూఢిల్లీ : భారత స్టార్టప్‌లు వెనుకబడి పోతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని బిజెపి వర్గాలు చేస్తోన్న ప్రచారానికి స్టార్టప్‌ల పెరుగుదల భిన్నంగా ఉంది. 2023లో భారత్‌లో యూనికార్న్‌లు పెరగాల్సింది పోయి.. పైగా ఒక్కటి తగ్గింది. భారత్‌లో 2022లో మొత్తం 68 యూనికార్న్‌లుండేవని.. గతేడాది ఈ సంఖ్యలో ఒక్కటి తగ్గి 67గా నమోదయ్యిందని హురున్ గ్లోబల్ యూనికార్న్ ఇండెక్స్ 2024 నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక విలువ కోల్పోయిన వాటిలో భారత్‌కు చెందిన బైజూస్ టాప్‌లో ఉంది. అయితే.. ప్రపంచ దేశాల్లో మాత్రం భారత్ ర్యాంక్ యథాతథంగా మూడో స్థానంలోనే ఉందని పేర్కొంది. బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8300 కోట్లు) పైగా విలువ చేసే స్టార్టప్‌లను యూనికర్న్‌లుగా గుర్తిస్తారు.

హురున్ రిపోర్ట్ ప్రకారం.. 2023లో ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 171 స్టార్టప్‌లు యూనికార్న్ హోదాను పొందాయి. ఏడాదిలో రెండు రోజులకు ఒక కొత్త యూనికార్న్‌లుగా మారాయి. ఈ ఏడాది జనవరి 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తంగా 1,453 యూనికార్న్‌లున్నాయి. 2022తో పోలిస్తే 7 శాతం పెరిగాయి. కొత్తగా అమెరికాలో 70, చైనాలో 56 సంస్థలు యూనికార్న్ స్థాయికి చేరాయి. దాంతో పాటు యుఎస్‌లో 21, చైనాలో 11 కంపెనీలు ఈ హోదా నుంచి తప్పుకున్నాయి. ఇతర దేశాల నుంచి 45 కొత్త అంకురాలు యూనికార్న్‌లుగా నమోదయ్యాయి.

కంపెనీల విలువ ఆధారంగా హురున్ గ్లోబల్ ఇండెక్స్ విడుదల చేసిన జాబితాలో బైట్ డ్యాన్స్ (180 బిలియన్ డాలర్లు), స్పేస్ ఎక్స్ (100 బిలియన్లు), ఓపెన్ఎఐ, యాంట్ గ్రూప్, షీన్ తదితర అగ్రస్థానంలో ఉన్నాయి. టాప్ 10లో ఒక్క భారత కంపెనీ కూడా లేకపోవడం గమనార్హం. అమెరికా ప్రపంచంలోనే మొత్తం 703 యూనికార్న్‌లతో అగ్రస్థానంలో ఉంది. చైనా 340 యూనికార్న్‌లతో రెండో స్థానంలో, 53 యూనికార్న్‌లతో బ్రిటన్ నాలుగో స్థానంలో నిలిచాయి. బైజూస్ 2022లో దాదాపు రూ.1.80 లక్షల కోట్ల విలువను కలిగి ఉండగా.. గతేడాది జాబితాలోనే లేకుండా పోవడం గమనార్హం.



ప్రోత్సాహం తగ్గింది..

భారత్‌లో స్టార్టప్ రంగానికి ప్రోత్సాహం తగ్గిందని హురున్ ఇండియా వ్యవస్థాపకులు అనాస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. వెంచర్ క్యాపిటల్ట్‌లు భారీ పెట్టుబడులు పెట్టడం లేదని వెల్లడించారు.

ఐరాస కీలక సంస్థలకు భారత్ ఎన్నిక !

- నార్కొటిక్స్ కంట్రోల్ బోర్డుకు జగ్‌జిత్ పవాడియా కీలక విజయం



న్యూయార్క్ : ఐక్యరాజ్య సమితికి చెందిన అనేక కీలకమైన సంస్థలకు భారత్ ఎన్నికైంది. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణా బోర్డు (ఐఎన్‌సిబి) కు మూడో పదవీ కాలానికి భారత్ నామినీ జగ్‌జిత్ పవాడియా అధిక ఓట్లతో తిరిగి ఎన్నికవడం ఇందులో ముఖ్య విజయం. 2025-2030 వరకు ఐదేళ్ళ పదవీకాలానికి రహస్య బ్యాలెట్ ద్వారా పవాడియా ఎన్నికయ్యారు. పోటీ ఎక్కువగా వున్న ఈ ఎన్నికలో పవాడియాకు అధిక సంఖ్యలో 41 ఓట్లు లభించడం విశేషం. రెండో స్థానంలో వచ్చిన అభ్యర్థికి 30ఓట్లు లభించాయి. ఐదు సీట్లకు గానూ 24మంది అభ్యర్థులు బరిలో వున్నారు. భారత్ అభ్యర్థిపై వుంచిన విశ్వాసానికి, విలువైన మద్దతును అందించినందుకు సభ్య దేశాలకు భారత్ కృతజ్ఞతలు తెలియచేసింది. ఈ మేరకు భారత్ శాశ్వత రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. 1954లో జన్మించిన జగ్‌జిత్ పవాడియా భారత ప్రభుత్వంలో 35ఏళ్ళ పాటు వివిధ కీలక పదవులు నిర్వహించారు. 1968లో ఏర్పాటు చేసిన ఐఎన్‌సిబి, ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మాదకద్ర్వ్యాల ఒప్పందాల అమలుకు స్వతంత్ర, క్వాసీ జ్యుడీషియల్ పర్యవేక్షణా సంస్థగా పనిచేస్తుంది.

యుఎన్ మహిళా కమిషన్‌కు భారత్ ఎన్నిక

ఇదే సమయంలో 2025-2029 కాలానికి మహిళల స్థితిగతులపై కమిషన్‌కు కూడా భారత్ ఎన్నికైంది. దీనితో పాటు ఐక్యరాజ్య సమితికి చెందిన పలు కార్యక్రమాల కార్యనిర్వాహక బోర్డులకు కూడా ఎన్నికైంది. 2025-2027 పదవీ కాలానికి యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డుకు, జనాభా నిధి, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ బోర్డులకు కూడా ఎన్నికైంది. ఐక్యరాజ్య సమితి సంస్థల పరిధిలో చేపట్టే కార్యాచరణలో భారత్ చురుకుగా పాల్గొనడానికి నిబద్ధతతో వుందని ఐక్యరాజ్య సమితిలో భారత్ శాశ్వత రాయబారి రుచిరా కాంభోజ్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే చర్చలు, కార్యాచరణలో భారత్ నిర్మాణాత్మకంగా, సహకార స్ఫూర్తితో పనిచేయడానికి కట్టుబడి వుందని చెప్పారు. వసుధైక కుటుంబం అన్న తమ సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజల అభ్యున్నతి కోసం సమైక్యతా స్ఫూర్తితో, బాధ్యతలను పంచుకోవడాన్ని ఇది పెంచుతుందని చెప్పారు. ఐక్యరాజ్య సమితిలో ఈనాడు భారత్‌కు గణనీయమైన విజయం లభించిందని రుచిరా కాంభోజ్ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి లింగ సమానత్వం, మహిళా సాధికారతా ఎగ్జిక్యూటివ్ బోర్డుకు కూడా భారత్ ఎన్నికైంది. ప్రపంచ ఆహార కార్యక్రమ బోర్డుకు ఎన్నికైంది.

ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థల్లో గల 17ఖాళీలను భర్తీ చేయడానికి ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సామాజిక మండలి (ఇసిఓఎస్ఓసి) మంగళవారం ఎన్నికలు నిర్వహించింది. ప్రశంసల ద్వారా, రహస్య బ్యాలెట్, నామినేషన్ ద్వారా ఈ ఖాళీలు భర్తీ చేయబడ్డాయి. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా ఇదే విషయాన్ని ఎక్స్‌లో పోస్టు ద్వారా తెలియచేశారు. ఇతర సభ్య దేశాల కన్నా భారత్‌కు అధిక సంఖ్యలో ఓటు రావడాన్ని ఆయన ప్రశంసించారు. ఇసిఓఎస్ఓసిలో 53 మంది ఓటింగ్ సభ్యులు వుండగా, భారత్‌కు 41 ఓట్లు లభించాయి. ఐక్యరాజ్య సమితిలోని ఆరు ప్రధానమైన సంస్థల్లో ఇది ఒకటి.



ఆ పార్టీకే మా మద్దతు

- దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంటోన్మెంట్ ఉప ఎన్నికతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చేలా బిల్లు పెట్టించి చట్టబద్ధత కల్పించే పార్టీకే తమ మద్ధతు ఉంటుందని దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య ఇశ్రాయేల్ తెలిపారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ బేగంపేట, రసూల్ పురాలో సాధన సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా మత స్వేచ్ఛ కల్పించకుండా పార్టీలు మభ్య పెడుతున్నాయనీ, అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాధన సమితి దక్షిణ తెలంగాణ ఇన్‌ఛార్జి ఎం.వీ.జాన్సన్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పల్లె జోసఫ్, నాయకులు శంకర్ థామస్, షమన్న, రాజన్న, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.